




ESTD: 1999 www.voodayam.com

# వుదయం

హైదరాబాద్ 23-04-2026 గురువారం సంపుటి : 27 | సంచిక : 51 SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY రూ. 3.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily

Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal Follow us on







## ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా

# చర్యలు తీసుకోవద్దు


**సెక్షన్ 8 కింద నోటీసు ఇవ్వకుండా ఆరోపణలు చేయడం సరికాదు : హైకోర్టు తీర్పు**

**కెసిఆర్, హరీశ్ రావు, స్మిత సబర్వాల్, ఎస్కే జోషిలకు ఊరట**









**హైదరాబాద్, ఏప్రిల్22 (వుదయం ప్రతినిధి) :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట దక్కింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్‌లపై రాష్ట్ర ధర్మాసనం బుధవారం కీలక తీర్పును వెల్లడించింది. జస్టిస్ ఘోష్ కమిషన్ ఏర్పాటును సమర్థించడంతో పాటు.. ఆ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఘోష్ కమిషన్ ఎలాంటి నిబంధనలు పాటించలేదని వ్యాఖ్యానించింది. సెక్షన్ 8 కింద నోటీసు ఇవ్వకుండా ఆరోపణలు చేయడం సరికాదని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. హైకోర్టు తీర్పుతో కేసీఆర్‌తో పాటుగా మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు ఐఏఎస్ అధికారులు స్మిత సబర్వాల్, ఎస్కే జోషికి ఊరట దక్కింది. తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగిందని 2024 మార్చిలో పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అయితే ఈ కమిషన్‌ను ఏర్పాటు చేయడాన్ని మాజీ సీఎం కేసీఆర్

మిగతా 2లో

# రైట్ రైట్

## మండుటెండల్లో ఆగిన ఆర్టీసీ బస్సులు

## చక్రాల సమ్మె తొలిరోజు సక్సెస్





- డిపోలు దాటని ఆర్టీసీ బస్సులు
- పలు ప్రాంతాల్లో ప్రైవేట్ డ్రైవర్లతో బస్సులు నడిపిన ప్రభుత్వం
- పోలీసుల బందోబస్తు మధ్య ప్రజారవాణా
- కండక్టర్లు అందుబాటులో లేకపోవడంతో టిక్కెట్లు తీసుకొని పురుషులు
- ఉచితంగా ప్రయాణం చేసిన మహిళలు
- గన్ పార్క్ వద్ద ఆర్టీసీ జేఏసీ నిరసన
- ప్రభుత్వం స్పందించకపోతే మరో సకల జనుల సమ్మెకు దిగుతామని హెచ్చరిక
- విధుల్లో చేరాలి: మంత్రి పొన్నం, సంస్థ ఎండి

**హైదరాబాద్, ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) :** రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల తొలిరోజు సమ్మె సక్సెస్ అయింది. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ జేఏసీ

**తెలంగాణలో మూడో సమ్మె**

ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెతో.. బుధవారం ఉదయం బస్ డిపోల నుంచి బస్సులు బయటికి రాలేదు.

మిగతా 2లో

## పెన్షన్ ప్రయోజనాల చెల్లింపులో జాప్యం ఎందుకు?

- రాష్ట్ర ప్రభుత్వం తీరుపై హైకోర్టు ఆగ్రహం
- విజయ్ కుమార్ అనే రిటైర్డ్ ఉద్యోగికి నాలుగు వారాల్లో రూ. 90 లక్షలు చెల్లించాలి
- వృద్ధాప్యంలో ఉద్యోగులు తమ కష్టార్జితం కోసం కోర్టుల చుట్టూ తిరగడం సరికాదు
- తక్షణమే బకాయిలు చెల్లించాలి



2

## చేనేత వస్త్రాలు టెస్కో ద్వారానే సేకరించాలి

**ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**

ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా కొనుగోలు చేయాలన్న

ప్రభుత్వ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించిన సొసైటీలు

## ఓటుకు నోటు కేసులో విచారణ రెండు వారాల తరువాతకు వాయిదా

వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేసిన సిఎం రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే సండ్ర వీరయ్య

2



## ఐపాక్ విచారణలో జోక్యం

5 మమతపై సుప్రీం తీవ్ర ఆగ్రహం

# క్లీన్‌చిట్ ఇవ్వలేదు

- ఘోష్ కమిషన్ నియామకాన్ని హైకోర్టు సమర్థించింది
- కేవలం విధి విధానాలు విషయంలోనే వేలెత్తి చూపింది
- సిబిఐ విచారణకు ఎటువంటి అడ్డంకి లేదు
- పూర్తి తీర్పును పరిశీలించిన తరువాత తదుపరి చర్యలు
- హైకోర్టు తీర్పుకి రాష్ట్ర ప్రభుత్వం స్పందన

**అవినీతి జరుగలేదని హైకోర్టు చెప్పలేదు: మహేశ్ కుమార్ గౌడ్**



2

**హైదరాబాద్, ఏప్రిల్22 (వుదయం ప్రతినిధి) :** కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక విషయంలో హైకోర్టు వెలువరించిన తీర్పు కేవలం సాంకేతిక అంశాలకు సంబంధించిందే తప్ప, ఎవరికీ క్లీన్‌చిట్ ఇవ్వలేదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నియామకాన్ని హైకోర్టు పూర్తిగా సమర్థించిందని తెలిపింది. ఈ

ఆ కమిషన్ ఏర్పాటును ఎక్కడా తప్పుబట్టలేదని పేర్కొంది. ఈ మేరకు బుధవారం కాళేశ్వరంపై హైకోర్టు ఇచ్చిన తీర్పు పై రాష్ట్ర ఇరిగేషన్ శాఖ స్పందించింది. విచారణ నివేదికలో పేర్కొన్న కొందరు బాధ్యులపై చేసిన కామెంట్లకు సంబంధించి, వారికి నోటీసులు ఇవ్వలేదనే సాంకేతిక, విధానపరమైన అంశాలను మాత్రమే కోర్టు ప్రస్తావించిందని వివరించింది. నోటీసులు ఇవ్వని కారణంగా వారిపై చేసిన రిమార్క్స్ 'ఇన్ ఆపరేటివ్'గా ఉంటాయని కోర్టు సూచించినట్లు వెల్లడించింది.. ఇది పూర్తిగా ప్రొసిజరల్ అంశమని ప్రభుత్వం పేర్కొంది. హైకోర్టు తీర్పు ఈ కేసులోని బాధ్యులెవరికీ క్లీన్‌చిట్ ఇవ్వలేదని, సీబీఐ విచారణకు ఎలాంటి అడ్డంకి లేదని ఇరిగేషన్ శాఖ స్పష్టం చేసింది.

**ప్రాజెక్టు వైఫల్యంపై ప్రభుత్వం ఆందోళన**

రూ.లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు కేవలం మూడేళ్లకే కుంగిపోవడంపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. 2023 అక్టోబర్ 21న మేడిగడ్డ బ్యారేజీలో ఏడో బ్లాక్ కుంగిపోయిందని, అక్కడ తప్పు జరిగిందన్నది అక్షర సత్యమని పేర్కొంది. ప్రాజెక్టు సైట్ ఎంపిక, డిజైన్లు, నిర్మాణంలో లోపాలున్నాయని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ కమిషన్ ఇప్పటికే నివేదికలు సమర్పించాయి. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కూడా సుదీర్ఘ విచారణ తర్వాత ప్రాజెక్టులోని లోపాలు, అవకతవకలు, బాధ్యుల వివరాలను వెల్లడించింది.

**సీబీఐ దర్యాప్తు కొనసాగింపు**

బాధ్యులెవరో తేల్చాల్సిన బాధ్యత తమపై ఉందని పేర్కొంటూ ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టింది. విజిలెన్స్, ఎన్డీఎస్ఏ, ఘోష్ కమిషన్ నివేదికల ఆధారంగా దర్యాప్తు జరపాలని ప్రభుత్వం ఇప్పటికే సీబీఐకి లేఖ రాసింది. ఈ మేరకు గతేడాది సెప్టెంబర్ 1న ఈ దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తూ ప్రభుత్వం జీవోతో పాటు నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. హైకోర్టు వెలువరించిన పూర్తి తీర్పును పరిశీలించిన తర్వాత ప్రభుత్వం తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకోనుంది.

# హోర్ముజ్ ఉద్రిక్తం

**జలసంధి సమీపంలో కాల్పులు, రాకెట్ దాడులు** **మూడు నౌకలపై దాడి**



**వుదయం డెస్క్, ఏప్రిల్ 22 :** ఇరాన్ జలాల సమీపంలో కనీసం మూడు వాణిజ్య నౌకలపై కాల్పుల ఘటనలు వెలువడటంతో, బుధవారం హోర్ముజ్ జలసంధిలో ఉద్రిక్తతలు తీవ్రంగా పెరిగాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఏకపక్ష కాల్పుల విరమణను తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు పొడిగిస్తూనే, ఆ ప్రాంతంలో అమెరికా నౌకాదళం దిగ్బంధనాన్ని కొనసాగిస్తున్నప్పటికీ ఈ పరిణామం చోటుచేసుకుంది. ప్రాథమిక నివేదికల ప్రకారం, నౌకలకు స్వల్ప నష్టం వాటిల్లింది కానీ సిబ్బందిలో ఎవరికీ గాయాలు కాలేదు. ప్రపంచంలోని అత్యంత కీలకమైన సముద్ర మార్గాలలో ఒకటైన ఈ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్త, అనిశ్చిత పరిస్థితుల మధ్య ఇది కొంత ఉపశమనాన్ని కలిగించింది.

**హోర్ముజ్ సమీపంలో 3 నౌకలు లక్ష్యంగా కాల్పులు**

యునైటెడ్ కింగ్‌డమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ (యుకెఎంటిఒ) వర్గాలను ఉటంకిస్తూ రాయిటర్స్ వెలువరించిన ఒక నివేదిక ప్రకారం, హోర్ముజ్ జలసంధి సమీపంలో పలు కాల్పుల ఘటనలు, రాకెట్ దాడులు జరిగినట్లు సమాచారం. ఒమన్‌కు ఈశాన్యంగా లైబీరియా జెండాతో ప్రయాణిస్తున్న ఒక కంటైనర్ నౌకను లక్ష్యంగా చేసుకున్నారని, దాని బ్రిడ్జ్ భాగానికి నష్టం వాటిల్లిందని తెలిసింది. కాగా, నౌకలోని సిబ్బంది అందరూ సురక్షితంగా ఉన్నారు.

మిగతా 2లో

**హోర్ముజ్ దౌత్యంలో భారత్ తన పాత్ర పోషిస్తుంది**

**రాజ్‌నాథ్ సింగ్** 5



ఎప్పుడూ శాంతి కోసమే మన కృషి, ఆరాటం

దౌత్యంలో మన ప్రధాని దిట్ట

## కొత్త బ్రిడ్జిలకు అప్రోచ్ రోడ్లు

- 1:4 నిష్పత్తిలో ప్రతిపాదనలు పంపండి
- ఇన్ఫ్రా స్ట్రక్చర్, క్యాపిటల్ వర్క్స్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్, ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) :** రాష్ట్రంలో మూడేళ్ల క్రితం బ్రిడ్జిలు నిర్మించినప్పటికీ వాటికి అప్రోచ్ రోడ్లు నిర్మించకపోవడంతో అవి నిరుపయోగంగా ఉన్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న అప్రోచ్ రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఇన్ఫ్రా స్ట్రక్చర్, క్యాపిటల్ వర్క్స్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబుతో కలిసి అధికారులకు దిశానిర్దేశం చేశారు. అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి అవసరమైన రూ.148 కోట్ల నిధుల విడుదలకు క్యాబినెట్ సబ్ కమిటీ ఆమోదం తెలిపిందని డిప్యూటీ సీఎం ప్రకటించారు. సరైన పద్ధతిలో ప్రతిపాదనలు పంపితే ఆమోదం తెలపడం, అమలు చేయడం సులభం అవుతుందని పనులు వేగవంతం అవుతాయని డిప్యూటీ సీఎం తెలిపారు.

మిగతా 2లో

# అవినీతి: సర్కార్ డ్రామా

## హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు : హరీశ్ రావు



**హైదరాబాద్, ఏప్రిల్ 22 (ఎఎంఎస్) :** ప్రజా సమస్యలను పక్కనపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి పేరిట డ్రామాలు ఆడిందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. బుధవారం హైకోర్టు ఇచ్చిన తీర్పుతో ఆ కుట్రలు బట్టబయలయ్యాయని విమర్శించారు. ఇప్పటికైనా రాజకీయ దుష్ప్రచారం మానేసి, వెంటనే రెండు పిల్లర్ల మరమ్మతులు పూర్తి చేసి తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక అంశంలో బుధవారం హైకోర్టు ఇచ్చిన తీర్పును హరీశ్ రావు స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు. అంతిమంగా ధర్మమే జయించిందని ఆయన పేర్కొన్నారు. 'సత్యమేవ జయతే.. ఎవరెన్ని కుట్రలు చేసినా న్యాయస్థానాల్లో అంతిమంగా ధర్మమే జయిస్తుందని మరోసారి నిరూపితమైందని వ్యాఖ్యానించారు. ప్రాథమిక హక్కులను, సహజ న్యాయ సూత్రాలను విస్మరిస్తూ కమిషన్ విచారణ జరిపిందని, దీనిని ఉన్నత న్యాయస్థానం తప్పుబట్టడం శుభపరిణామమని ఆయన అన్నారు. వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించేలా కమిషన్ చేసిన వ్యాఖ్యలు చెల్లవని కోర్టు స్పష్టం చేసిందని గుర్తు చేశారు. ఎవరు అవునన్నా కాదన్నా... ముమ్మాటికీ కాళేశ్వరం తెలంగాణకు ప్రాణేశ్వరం అన్నారు.

## సిఎం రేవంత్ క్షమాపణ చెప్పాలి

**రాజ్యాంగానికి, చట్టాలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా న్యాయస్థానాలు ఊరుకోవని స్పష్టమైంది**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**హైదరాబాద్, ఏప్రిల్22 (వుదయం ప్రతినిధి) :** కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి ఆరోపణలపై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కక్షసాధింపు చర్యలకు గట్టి చెంపపెట్టు అని

మిగతా 2లో

## నాదెండ్ల ఇకలేరు



**హైదరాబాద్, ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి)** :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు(90) హైదరాబాద్ లో బుధవారం నాడు మరణించాడు. వృద్ధాప్య సంబంధమైన శారీరక రుగ్మతలతో చనిపోయినట్లు తెలిసింది. తెలుగుదేశం పార్టీ సంస్థాపకుల్లో ఒకరనైన భాస్కర్ రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారు. తెలుగుదేశం పార్టీ తొలి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఆ పార్టీలో ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు తరువాత వ్యక్తిగా ప్రాధాన్యమైన పాత్ర పోషిస్తూనే అప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ సహాయంతో తిరుగుబాటు చేసి 1984 ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 16 వరకు ముఖ్యమంత్రిగా పనిచేశారు. 1998 లో 12 వ లోక్ సభకు ఖమ్మం నుంచి ఎన్నికయ్యారు. చాలాకాలం పాటు రాజకీయ మౌనం పాటించిన తరువాత 2019 జులైలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమక్షంలో ఆయన బిజెపిలో చేరాడు. నాదెండ్ల భాస్కర్‌రావుకు మారుడు ప్రస్తుతం జనసేన పార్టీ తరఫునా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేస్తున్నారు.

## ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా
# చర్యలు తీసుకోవద్దు

మొదటి పేజీ తరువాయి

మాజీ మంత్రి హరీష్ రావుతో పాటుగా ఐఏఎస్ అధికారులు స్మిత సబర్వాల్, ఎస్‌కే జోషిలు హైకోర్టును ఆశ్రయించారు. అప్పటి నుంచి ఈ పిటిషన్లపై హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణలో భాగంగా కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ జరిపేందుకు ఏర్పాటు చేసిన ఘోష్ కమిటీ.. విచారణ సమయంలో తమ వాదనల్ని పరిగణలోకి తీసుకోలేదని పిటిషనర్లు కోర్టుకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ప్రజాప్రయోజనాల దృష్ట్యా ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేశామని మరొకరి పరువు ప్రతిష్ఠలు దెబ్బతీయడం సరికాదన్నారు. ఈ కమిషన్ విచారణ ప్రక్రియలో ఉల్లంఘనలు జరిగాయన్నారు.. అటు ప్రభుత్వం కూడా తమ వాదనలు వినిపించింది.. ఘోష్ కమిషన్‌ను ప్రజాప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని ఏర్పాటు చేశామని.. రికార్డుల ఆధారంగానే నివేదికను ఇచ్చిందని వాదించారు. పిటిషనర్లు సహా పలువురికి నోటీసులు ఇచ్చి విచారణ చేసిన విషయాన్ని కోర్టుకు తెలిపారు. ఈ పిటిషన్లపై సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి.. ధర్మాసనం మార్చి 12న తీర్పు రిజర్వ్ చేయగా.. ఈ నెల 8న తీర్పు వెలువరిస్తామని ప్రకటించారు.. ఆ తర్వాత నేటికి వాయిదా వేయగా.. ఎట్టకేలకు తీర్పు వెల్లడించారు.

## చేనేత వస్త్రాలు టెస్కో ద్వారానే
# సేకరించాలి

**హైదరాబాద్, ఏప్రిల్ 22 (ఎఎంస్) :** రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురైంది. ప్రభుత్వ సంస్థలకు అవసరమైన దుస్తులు, బెడ్ షీట్లను ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా సేకరించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని న్యాయస్థానం తప్పుబట్టింది. అన్ని ప్రభుత్వ అవసరాలకు ఖచ్చితంగా టెస్కో ద్వారానే చేనేత వస్త్రాలను సేకరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలు, ఇతర ప్రభుత్వ సంస్థలకు అవసరమైన దుస్తులు, బెడ్ షీట్లను ప్రైవేట్ సంస్థల ద్వారా సేకరించేందుకు ఈ నెల 2న ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ ఓ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రభుత్వ నిర్ణయంతో చేనేత కార్మికుల పొట్ట కొట్టినట్లవుతుందని వరంగల్ జిల్లాకు చెందిన వీరాంజనేయ హ్యాండ్లూమ్ వీవర్స్ సహా పలు సొసైటీలు హైకోర్టును ఆశ్రయించాయి.ఆ పిటిషన్‌పై బుధవారం విచారణ చేపట్టిన హైకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. చేనేత పరిశ్రమపై రాష్ట్రంలో దాదాపు 40 వేల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని కోర్టు పేర్కొంది. చేనేత పరిశ్రమను ఆదుకునేందుకే గతంలో అన్ని ప్రభుత్వ కాంట్రాక్టులు వారికే దక్కేలా జీవోలు తెచ్చారని, వాటిని అతిక్రమించడం సరికాదని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. ఈ మేరకు పీఎంయూ విడుదల చేసిన నోటిఫికేషన్ చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది.

## పెన్షన్ ప్రయోజనాల చెల్లింపులో
# జాప్యం ఎందుకు?

**హైదరాబాద్, ఏప్రిల్ 22 (ఎఎంస్) :** రిటైర్డ్ ఉద్యోగులకు అందవలసిన పదవీ విరమణ ప్రయోజనాల చెల్లింపులో జరుగుతున్న జాప్యంపై తెలంగాణ హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. పదవీ విరమణ తర్వాత పెన్షనర్లకు ఇవ్వాల్సిన ఆర్థిక ప్రయోజనాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోన్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. రంగారెడ్డి జిల్లా కోర్టులో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించి ఆరు నెలల క్రితం రిటైర్ అయిన విజయ్ కుమార్ అనే ఉద్యోగికి రావాల్సిన రూ. 90 లక్షల బెనిఫిట్స్ ఇంకా అందలేదు. దీనిపై ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం విచారించిన న్యాయస్థానం, తెలంగాణ ప్రభుత్వ తీరును తప్పుబడుతూ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శికి కఠిన ఆదేశాలు జారీ చేసింది. విజయకుమార్‌కు రావాల్సిన పెన్షన్ ప్రయోజనాలను రాబోయే 4 వారాల్లోగా పూర్తిస్థాయిలో చెల్లించాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ నిర్ణీత గడువులోగా ఈ చెల్లింపులు జరగకపోతే, టోకెన్ జారీ చేసిన తేదీ నుంచి 18 శాతం వార్షిక వడ్డీతో కలిపి ఆ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించింది. వృద్ధాప్యంలో తమ కష్టార్జితం కోసం ఉద్యోగులు కోర్టుల చుట్టూ తిరగడం సరికాదని, తక్షణమే ఈ బకాయిలను విడుదల చేయాలని న్యాయస్థానం ప్రభుత్వానికి ఆదేశించింది.

## సిఎం రేవంత్
# క్షమాపణ చెప్పాలి

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రాజ్యాంగానికి, చట్టాలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా న్యాయస్థానాలు ఊరుకోవని ఈ తీర్పుతో మరోసారి రుజువైందని ఆయన తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక అంశంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును కేటీఆర్ స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. తాము ముందు నుంచి చెబుతున్నట్లే.. అది పీసీ ఘోష్ కమిషన్ నివేదిక కాదు, ముమ్మాటికీ పీసీసీ నివేదిక అని అక్షరాల నిజమని తేలిపోయిందని ఎద్దేవా చేశారు. రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్న రేవంత్ తీరును హైకోర్టు తీర్పు ఎండగట్టిందని ఆయన అభిప్రాయపడ్డారు. సహజ న్యాయ సూత్రాలను విస్మరించి, నిబంధనలకు పాతరేశారని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయ కారణాలతో రెండున్నరేళ్లుగా పడావు పెట్టారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ముక్కు నేలకు రాసి, రాష్ట్రంలోని అన్నదాతలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు స్పష్టం చేయడంతో, రాష్ట్ర ప్రభుత్వం పన్నిన రాజకీయ కుట్రలకు బ్రేక్ పడిందని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా కక్షసాధింపు రాజకీయాలు పక్కన పెట్టి, ప్రాజెక్టు మరమ్మతులు పూర్తి చేసి రైతన్నలకు సాగునీరు అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించాలని ప్రభుత్వానికి కేటీఆర్ హితవు పలికారు.

# ప్రతిపక్షాల విమర్శల్లో వాస్తవం లేదు

**ఖమ్మం క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి,**

**షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం, ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శల్లో అర్థం లేదని, ఈ ప్రభుత్వం ఏ ఒక్క పథకాన్ని నిలిపివేసిందో వారు సమాధానం చెప్పాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో నగరం 1, 59, 60 డివిజన్లకు చెందిన 27 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి , షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ, గత ప్రభుత్వంలో ప్రారంభించిన మంచి పథకాలను కొనసాగిస్తూనే.. కొత్తగా ఆరు గ్యారంటీల హామీలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు.

**గడప వద్దకే సంక్షేమం..** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ ఫలాలను నేరుగా పేదల గడప వద్దకే చేరుస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.2 లక్షల రుణమాఫీ వంటి కీలక నిర్ణయాలతో ప్రజలకు అండగా ఉంటున్నామన్నారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదలను మోసం చేసిందని, తమ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందిస్తోందని చెప్పారు.

**రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు**

ఇళ్ల నిర్మాణ విషయంలో గత ప్రభుత్వం పేదలకు కేవలం అబద్ధపు హామీలే ఇచ్చిందని మంత్రి విమర్శించారు. తమ ప్రభుత్వం తొలి దశలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, త్వరలోనే రెండో విడత ప్రక్రియ ప్రారంభిస్తామని వెల్లడించారు. రాజకీయాలు, పార్టీలతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.

**విద్య, వైద్యానికి అత్యున్నత ప్రాధాన్యం**

ప్రభుత్వం విద్య, ఆరోగ్య రంగాలకు పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే అంతర్జాతీయ ప్రమాణాలతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్' నిర్మిస్తున్నామని మంత్రి వివరించారు. విద్యార్థుల సంక్షేమం కోసం డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు గుర్తుచేశారు. ఇటీవల ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్షాలకు తగిన సమాధానం చెప్పారని, ఇప్పటికైనా నిరాధార ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ , ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ జయచందర్ , ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైట్.. రైట్

మొదటి పేజీ తరువాయి

కార్మికుల సమ్మె క్రమంలో ప్రభుత్వం ప్రైవేట్ డ్రైవర్లతో ఆర్టీసీ బస్సులు నడుపుతోంది. కొన్నిచోట్ల అద్దె బస్సులను కూడా తిప్పుతున్నారు. పోలీసుల బందోబస్తు మధ్య బస్సులను అధికారులు నడుపుతున్నారు. అయితే కండక్టర్లు అందుబాటులో లేకపోవడంతో డ్రైవర్లే టికెట్లు జారీ చేశారు. ప్రయాణికులు డ్రైవర్ దగ్గరికి వెళ్లి టికెట్ తీసుకోవాల్సి వచ్చింది. అయితే బస్సులో కండక్టర్లు లేకపోవడంతో పురుషులు టికెట్లు తీసుకోవడం లేదు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉండగా.. పురుషులు టికెట్లు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ కండక్టర్లు లేకపోవడం వల్ల పురుషులు డ్రైవర్ల దగ్గరికి వెళ్లి టికెట్లు తీసుకోవడం లేదు. దీంతో పురుషులు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించారు. మరోవైపు ఆర్టీసీ సమ్మె చేస్తున్న జేఏసీ నేతలు.. ఉదయం హైదరాబాద్ లోని గన్ పార్క్ వద్ద నివాళులు అర్పించారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే.. మరో సకల జనుల సమ్మెకు రెడీ అవుతామని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ ఈదురు వెంకన్న తీవ్ర హెచ్చరికలు చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ మినహా రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలతోపాటు.. ఉద్యోగ, ప్రజా సంఘాలు కూడా ఈ ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపినట్లు చెప్పారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చి తమను చర్చలకు ఆహ్వానించాలని డిమాండ్ చేశారు. తాము లేవనెత్తిన సమస్యలు, చేస్తున్న డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఇప్పుడు చేస్తున్న సమ్మెను మరింత తీవ్ర స్థాయికి తీసుకెళ్తామని హెచ్చరించారు. తాము సమ్మె నోటీసు ఇచ్చినా.. డిమాండ్లను నెరవేర్చకుండా కేవలం కాలయాపన కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఐఏఎస్ అధికారుల కమిటీ వేసిందని విమర్శలు చేశారు. తమకు కమిటీ అవసరం లేదని.. వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని జేఏసీ ఛైర్మన్ డిమాండ్ చేశారు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా

స్వచ్ఛందంగా ఆర్టీసీ కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారని స్పష్టం చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగులను విలీనం చేసే ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించే వరకూ సమ్మె ఆపేది లేదని స్పష్టం చేశారు. మందకృష్ణ మాదిగ, బీసీ సంఘం నేత ఆర్.కృష్ణయ్య తమ సమ్మెకు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. మరోవైపు.. ఆర్టీసీ సమ్మె కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రైవేటు వాహనాలను ఆశ్రయించడంతో వారు భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు.

రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె ఉధృత రూపం దాల్చుతోంది. ప్రభుత్వం, యాజమాన్యం తమ డిమాండ్ల పట్ల మొండిగా వ్యవహరిస్తున్నాయని ఆరోపిస్తూ ఆర్టీసీ జేఏసీ తదుపరి ఉద్యమ కార్యాచరణను ప్రకటించింది. సమ్మెలో భాగంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలు, యూనిట్లు, వర్క్‌షాపుల వద్ద 'మహాధర్నా'లు నిర్వహించాలని కార్మికులకు పిలుపునిచ్చింది. ఏప్రిల్ 21న ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీతో జేఏసీ నాయకత్వం సుదీర్ఘంగా చర్చలు జరిపారు. 32 డిమాండ్లపై చర్చ జరిగినప్పటికీ, ప్రధాన సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం, యాజమాన్యం నుంచి స్పష్టమైన హామీ లభించలేదు. ఇప్పటికిప్పుడు సమస్యలు పరిష్కరించలేం అని అధికారులు చేతులెత్తేయడంతోనే విధిలేని పరిస్థితుల్లో సమ్మెకు దిగాల్సి వచ్చిందని జేఏసీ స్పష్టం చేసింది.

**ప్రధాన డిమాండ్లు**

ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగులను పూర్తిస్థాయిలో విలీనం చేయాలి.

2021 వేతన సవరణను 30 శాతానికి తగ్గకుండా అమలు చేయాలి.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ బస్సులను రద్దు చేయాలి

ఇతర జోన్లకు ఉద్యోగులను బదిలీ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలి.

కార్మిక సంఘాలను అనుమతించి, తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి.

**ఉద్యమ పులిబిడ్డలకు జేజేలు..** సమ్మెను విజయవంతం చేస్తున్న ఆర్టీసీ కార్మికులను "ఉద్యమ పులిబిడ్డలు"గా సంబోధిస్తూ జేఏసీ నాయకత్వం వారికి అభినందనలు తెలిపింది. ప్రభుత్వం ప్రజలను, కార్మికులను తప్పుదారి పట్టిస్తోందని, న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం ఆపేది లేదని వారు హెచ్చరించారు. నేడు ఉదయం 5 గంటల నుంచే అన్ని డిపోల వద్ద మహాధర్నాలలో పాల్గొని నిరసన తెలపాలని కార్మికులను కోరారు.

## ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని సమ్మె విరమించండి

**రవాణా శాఖ మంత్రి పొన్నం**



తెలంగాణ గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలకు లైఫ్ లైన్ ఆర్టీసీ అని రాష్ట్ర రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభివర్ణించారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ,ప్రజా శ్రేయస్సు కారణంగా ఆర్టీసీ కార్మికులు సమ్మె విరమించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెపై ఆయన స్పందించారు. ఆర్టీసీలో రోజుకు 65 లక్షల మంది ప్రయాణిస్తుండగా.. అందులో 40 లక్షల మంది మహిళా ప్రయాణికులు ఉన్నారని వివరించారు. ఆర్టీసీ కార్మికులు లేవనెత్తిన 32 అంశాల్లో 29 అంశాలకు ప్రభుత్వం పరిష్కరించడానికి సిద్ధంగా ఉందన్న మంత్రి.. మిగిలిన మూడు అంశాలపై చర్చిస్తున్నట్లు చెప్పారు. తాము అధికారంలో రాగానే కార్మికుల సమస్యల పరిష్కారం దిశగా సీనియర్ ఐఏఎస్ లతో మొట్ట మొదటి కమిటీ వేశామని చెప్పారు. అధికారుల కమిటీతో ఐదు గంటలపైగా చర్చిస్తుండగానే సమ్మెకు పోతున్నామని మధ్యలో వెళ్లిపోవడం ఇది కుట్రలో భాగమేనని పొన్నం అన్నారు. ఇటీవల జగిత్యాల సభలో మహాలక్ష్మీ ప్రయాణం గురించి కేసీఆర్ అవహేళనగా మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. ఆర్టీసీపై కుట్రలో భాగంగానే గతంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడుగా ఉన్న హరీష్ రావు సమ్మెపై కార్మికులను ప్రోత్సహించారని ఆరోపించారు. మహాలక్ష్మీ పథకాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉప ముఖ్యమంత్రి రాష్ట్రంలో లేరన్న పొన్నం... ఆర్టీసీ డిమాండ్స్‌పై చర్చిస్తున్నామని చెప్పారు.. అయిన వినకూడనే ఎవరితో ఫోన్‌లో మాట్లాడి సమ్మెకి వెళ్ళారని జేఏసీ నేతలపై మండిపడ్డారు.. ఆర్టీసీ కార్మికులకు 2013 బాండ్స్ 280 కోట్లు ఇచ్చామని చెప్పారు.1134 మందికి కారుణ్య నియామకాలు ఇచ్చామనీ. రాష్ట్ర రవాణా శాఖ పక్షాన పని భారం లేకుండా కార్మిక చట్టాలు లోపలే చేశామన్నారు. గతంలో 12 గంటలు వాహనం నడపడంతో మరునాడు హాఫ్ ఉండేదన్నారు. వాళ్ళు ఎలా అంటే అలా చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి తెలిపారు. తామే పని భారం లేకుండా చేయాలని చూస్తున్నామన్న ఆయన శ్రమ దోపిడి చేయదలచుకోలేదన్నారు. విలీనం ,యూనియన్ ల అంశాలపై ప్రభుత్వం పరిగణనలో ఉందని వివరణ ఇచ్చారు. ప్రభుత్వం నెలకి ఆర్టీసీకి రూ.300 కోట్లు, అవసరమైనప్పుడు రూ. 400 కోట్లు ఎంత అవసరం ఉంటే అంత ఇస్తోంచన్నారు. ఆర్టీసీలో సర్వీసు నుండి రిమూవ్ అయిన వారికి 250 మందికిపైగా ఉద్యోగాలు ఇస్తున్నట్లు పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు

### మొండిపట్టు వీడండి

**ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి**



ఆర్టీసీ కార్మికులు మొండిపట్టు వీడి, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి సూచించారు. బుధవారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ప్రస్తుత పరిస్థితిని వివరించారు. ఆర్టీసీ అనేది సామాన్య ప్రజల రవాణా వ్యవస్థ అన్న నాగిరెడ్డి..., సమ్మె ద్వారా సంస్థను ప్రజల నుంచి దూరం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. కార్మిక సంఘాల తీరుతో సామాన్య ఉద్యోగులు ఇబ్బందుల్లో పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె కొన సాగుతున్నప్పటికీ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 25 శాతం బస్సులను నడుపుతున్నట్లు ఎండీ వెల్లడించారు. కార్మికులు పెట్టిన 32 డిమాండ్ల విలువ సుమారు రూ.35 వేల కోట్లుగా ఉందని, ఇది సంస్థపై భారీ భారాన్ని చూపుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు కార్మికులు లేవనెత్తుతున్న సమస్యలు కొత్తవి కావన్నారు. ఇవి ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నవని గుర్తుచేశారు. యూనియన్లు మొండి పట్టుదలతో వ్యవహరిస్తూ ఆర్టీసీ ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఉద్యోగులంతా సమ్మెను తక్షణమే విరమించి, ప్రభుత్వంతో చర్చల్లో పాల్గొనాలని నాగిరెడ్డి కోరారు. మొండివైఖరితో సంస్థ మనుగడనే ప్రశ్నార్థకం చేయవద్దని, విధి నిర్వహణలోకి రావాలని ఆయన స్పష్టం చేశారు.



## కొత్త బ్రిడ్జిలకు అప్రోచ్ రోడ్లు

మొదటి పేజీ తరువాయి

1:4 నిష్పత్తిలో వివిధ శాఖల నుంచి ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపితే సబ్ కమిటీలు చర్చించి ఆమోదం తెలుపుతామని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని జూన్ 8 లోపల అప్రోచ్ రోడ్ల నిర్మాణం పూర్తి కావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రగతిని తాను ప్రత్యేకంగా ప్రతి వారం సమీక్షిస్తానని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. టెండర్లు పిలవడం, పనులు చేపట్టడం , నాణ్యతతో పనులు పూర్తి చేయడం వంటి అన్ని అంశాలను తాను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ పాల్గొన్నారు

## పర్యాటక రంగంలో సరికొత్త ప్రయోగం: 'రివర్స్ టూరిజం'

**ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్' కు**

**జెండా ఊపి ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు**

**ఆదివాసీలతో కలిసి బస్సులో ప్రయాణించిన మంత్రి జూపల్లి**

**హైదరాబాద్ పయనమైన 250 మంది అడవి బిడ్డలు**

**తారామతి బారదరి లో స్వాగతం పలికిన పర్యాటక శాఖ అధికారులు**



**ఉట్నూరు, ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) :** రాష్ట్ర పర్యాటక రంగ చరిత్రలో సరికొత్త ఒరవడికి నాంది పడింది. కేవలం నగరవాసులు ప్రకృతిని చూడటానికి పల్లెలకు వెళ్లడమే కాకుండా, అడవి బిడ్డలు సైతం ఆధునిక అభివృద్ధిని, చారిత్రక వైభవాన్ని కళ్లారా చూడాలన్న సంకల్పంతో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు 'రివర్స్ టూరిజం'కు శ్రీకారం చుట్టారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం గోండు గూడెంలో బుధవారం నిర్వహించిన 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్'ను మంత్రి జూపల్లి కృష్ణారావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఆదివాసీలకు కొత్త అనుభవాలు ఇవ్వడం, నగర జీవన విధానం పరిచయం చేయడం, ఆత్మవిశ్వాసం పెంచడం, రెండు సంస్కృతుల మధ్య అవగాహన పెంచడం, సాంస్కృతిక మార్పిడి, అంతిమంగా ఆదివాసీల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే లక్ష్యంతో ఈ వినూత్న కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు వివరించారు.

**ఆదివాసీలతో మమేకమైన మంత్రి**

కార్యక్రమాన్ని ప్రారంభించడమే కాకుండా, మంత్రి జూపల్లి స్వయంగా ఆదివాసీలతో కలిసి బస్సులో ప్రయాణించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రయాణ పొడవునా వారితో ముచ్చటిస్తూ పర్యటన లక్ష్యాన్ని వివరించారు. బయటి ప్రపంచంతో అనుసంధానం కావడంతో పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని చెప్పారు. నగరాల్లోని అభివృద్ధిని చూసి చదువుల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.

**నగర నాగరికతకు - సంస్కృతికి వారధి**

ఆదివాసీల విశిష్ట సంస్కృతికి, నగర నాగరికతకు మధ్య ఈ కార్యక్రమం ఒక వారధిలా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఐదు ప్రత్యేక బస్సుల్లో బయలుదేరిన 250 మంది ఆదివాసీలు మధ్యాహ్నం హైదరాబాద్‌లోని తారామతి బారాదరికి చేరుకున్నారు. రెండు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో విమానాశ్రయం, చార్మినార్, గోల్కొండ కోట, లుంబినీ పార్క్, శిల్పారామం వంటి ప్రాంతాలను వీరు సందర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మట్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ కామ్డే పాల్గొన్నారు. వీరితో పాటు డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, ఆత్రం సుగుణ, ఆత్రం సక్కు, సోయం బాపురావు, గజేందర్ పాల్గొన్నారు.

# హొర్ముజ్ ఉద్రిక్తం

మొదటి పేజీ తరువాయి



పనామా జెండా కింద ప్రయాణిస్తున్న మరో నౌకపై ఇరాన్ తీరానికి సుమారు 8 నాటికల్ మైళ్ల (దాదాపు 14.8 కి.మీ.) దూరంలో దాడి జరిగినట్లు సమాచారం. జలసంధి నుండి బయటకు వస్తున్న మూడవ కంటైనర్ నౌక కూడా కాల్పులకు గురైంది. ఇతర ఘటనల మాదిరిగానే, ఈ ఘటనల్లో కూడా సిబ్బం దికి ఎటువంటి గాయాలు కాలేదు. అయినప్పటికీ, ఈ దాడులు ఆ ప్రాంతంలో సముద్ర భద్రతపై తీవ్ర ఆందోళనలను రేకెత్తించాయి. భద్రతా సంస్థలు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నాయి, ఇందులో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) ప్రమేయం ఉండవచ్చని ప్రాథమిక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెండు నౌకలను ఇరాన్ తీరం వైపు బలవంతంగా మళ్లించి ఉండవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి, అయితే ఈ ఆరోపణలపై తెహ్రాన్ నుండి ఎటువంటి అధికారిక ధృవీకరణ రాలేదు.అమెరికా, ఇజ్రాయెల్ సైనిక చర్యలకు, అలాగే కొనసాగుతున్న అమెరికా నావికా దిగ్బంధనానికి ప్రతిస్పందనగా ఇరాన్ గతంలోనే హొర్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకలపై ఆంక్షలు విధించింది. దిగ్బంధనాన్ని ఎత్తివేయడంలో విఫలమైతే, బలప్రయోగంతో సహా పరిస్థితి మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఇరాన్ అధికారులు హెచ్చరించారు.

**హొర్ముజ్ జలసంధి ఎందుకు కీలకం?**

హొర్ముజ్ జలసంధి అనేది పర్షియన్ గల్ఫ్‌ను, గల్ఫ్ ఆఫ్ ఒమన్‌ను, అరేబియా సముద్రాన్ని కలిపే వ్యూహాత్మకంగా కీలకమైన జలమార్గం. సుమారు 167 కిలోమీటర్ల పొడవున విస్తరించి ఉన్న ఇది, ప్రపంచ చమురు రవాణాకు ఒక ముఖ్యమైన మార్గంగా పనిచేస్తుంది. కొన్ని చోట్ల కేవలం 3 కిలోమీటర్ల వెడల్పు మాత్రమే ఉండే ఈ ఇరుకైన నౌకా మార్గాల వల్ల, సంఘర్షణ సమయాల్లో నౌకలు ప్రమాదానికి గురవుతాయి. ఈ ప్రాంతం చుట్టూ అనేక చమురు ఉత్పత్తి చేసే దేశాలు ఉండటంతో, ఈ జలసంధిలో ఏ చిన్న అంతరాయం కలిగినా అది తక్షణ ప్రపంచ ఆర్థిక పరిణామాలకు దారితీస్తాయి. ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో, అంతర్జాతీయ సముద్రయాన సంస్థలు ఇప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. ఈ తాజా సంఘటనలు పరిస్థితి ఎంత సున్నితంగా ఉందో మరోసారి స్పష్టం చేశాయి.

## ఓటుకు నోటు కేసులో విచారణ
# రెండు వారాల తరువాతకు వాయిదా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 (వుదయం బ్యూరో) :** తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. 2015లో తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో నమోదైన ఈ కేసుపై సుప్రీంకోర్టు బుధవారం విచారణ జరిపింది. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం మరో రెండు వారాల పాటు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. జస్టిస్ జేకే మహేశ్వరి నేతృత్వంలోని స్పెషల్ బెంచ్ ఈ కేసుపై విచారణ జరిపింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేయగా.. దానిపై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. జస్టిస్ జేకే మహేశ్వరి ఆధ్వర్యంలోని ప్రత్యేక ధర్మాసనం ఈ ఓటుకు నోటు కేసును విచారణ చేపట్టింది. ఈ ప్రత్యేక బెంచ్‌లో జస్టిస్ విజయ్ బిష్ణోయ్ కూడా సభ్యులుగా ఉన్నారు. మంగళవారం మధ్యాహ్నం 3:30 గంటలకు ఈ కేసులో రెండు కీలక పిటిషన్లను సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఇందులో ఒకటి సీఎం రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ కాగా.. మరొకటి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దాఖలు చేశారు.

**రేవంత్ రెడ్డి విజ్ఞప్తి :**

ఇక ఓటుకు నోటు కేసులో పిటిషన్ దాఖలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. దీన్ని అవినీతి నిరోధక చట్టం కింద కాకుండా ఎన్నికల చట్టాల ప్రకారమే విచారణ చేయాలని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ కేసును అవినీతి క్రిమినల్ కేసుగా కాకుండా.. ఎన్నికల ఉల్లంఘన కేసుగా పరిగణించాలని రేవంత్ రెడ్డి వాదించారు.

**సండ్ర వెంకట వీరయ్య పిటిషన్**

ఇక.. ఈ కేసులో మరో నిందితుడిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య.. ఈ కేసు నుంచి తన పేరును పూర్తిగా తొలగించాలని సుప్రీంకోర్టును కోరారు. తనపై వచ్చిన ఆరోపణలకు సరైన ఆధారాలు లేవని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే రేవంత్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్యలు వేర్వేరుగా దాఖలు చేసిన రెండు పిటిషన్లను కలిపి విచారణ చేయాలని సుప్రీంకోర్టు తాజాగా నిర్ణయించింది. దీంతో ఈ కేసు ఇప్పుడు మరింత రసవత్తరంగా మారింది.

## అవినీతి జరుగలేదని హైకోర్టు చెప్పలేదు: మహేశ్ కుమార్ గౌడ్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 (వుదయం బ్యూరో) :** కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందనడంలో ఎలాంటి అనుమానం లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఈ కుంభకోణానికి బాధ్యులైన దోషులు ఎప్పటికైనా జైలుకు వెళ్లడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హైకోర్టు తీర్పును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన బుధవారం అక్కడ మీడియాతో మాట్లాడారు. ఘోష్ కమిషన్ దర్యాప్తు జరిపిన విధానంలో తప్పులను మాత్రమే హైకోర్టు ఎత్తి చూపిందన్నారు. ఆ ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగింది వాస్తవమనీ అది ప్రజలకు తెలుసన్నారు. రూ. లక్ష కోట్లతో బిఆర్ ఎస్ కట్టిన ప్రాజెక్టు వారి హాయంలోనే కూలిపోయింది కుంగిపోయిందన్నారు. ప్రోసీజర్ లాప్స్ ఉన్నాయమని మాత్రమే చెప్పిందన్నారు. దోషులను జైలుకు పంపించే ప్రక్రియ ఆగలేదని చెప్పారు. కొద్ది రోజులు ఆగవచ్చు కానీ జైలుకు పోవడం ఖాయమన్నారు. హైకోర్టు తీర్పు సిబిఐ దర్యాప్తునకు, మరో దర్యాప్తు కు కానీ అడ్డంకి కాదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి తదుపరి చర్యలకు పూనుకుంటుందన్నారు. కాళేశ్వరం విషయంలో బీజేపీ ద్వంద్వ నీతి అవలంబిస్తోందని విమర్శించారు. గతంలో ప్రధాని మోడీ, అమిత్ షా స్వయంగా కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్‌కు ఏటీఎంలా మారిందని అన్నారని గుర్తు చేశారు. దోషులను జైలుకు పంపుతామన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఇప్పుడు కేంద్రం చేత సీబీఐ దర్యాప్తు ఎందుకు చేయించడం లేదని ప్రశ్నించారు. బీజేపీ – బీఆర్ఎస్ మధ్య ఉన్న రహస్య ఒప్పందంతోనే సీబీఐ విచారణ ముందుకు సాగడం లేదని ఆయన ఆరోపించారు. కోర్టు తీర్పును తాము గౌరవిస్తామని చెబుతూనే, విచారణ తీరుపై కీలక వివరణ ఇచ్చారు. హైకోర్టు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను, దాని విచారణను, నివేదికను తప్పుబట్టలేదని ఆయన స్పష్టం చేశారు. కేవలం విధానపరమైన నిర్ణయాన్ని కోర్టు తప్పుబట్టిందని గుర్తు చేశారు.

# కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ జరపాలి

**భువనగిరి ఎంపీ చామల కిరణ్**

**హైదరాబాద్, ఏప్రిల్22 (వుదయం ప్రతినిధి) :** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి, గత ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికార దుర్వినియోగంపై సీబీఐ విచారణ జరిపించాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదిక కంటే ముందే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ ప్రాజెక్టులో అనేక అవకతవకలు జరిగినట్లు స్పష్టం చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. బుధవారం గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. సరైన భద్రతా ప్రమాణాలు పాటించకుండా ప్రాజెక్టును నిర్మించిన అధికారులపై ఇప్పటికే చర్యలు తీసుకున్నారని చెప్పారు. కాళేశ్వరం విషయంలో తెలంగాణ ప్రజలకు పూర్తి నిజానిజాలు తెలియాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో బీజేపీ నాయకులపై బాధ్యత మరింత పెరిగిందని ఎంపీ వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు చొరవ తీసుకుని ఈ కుంభకోణంపై సీబీఐ విచారణను వేగవంతం చేయాలని ఆయన కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన తుది తీర్పు వెలువడినప్పుడు అన్ని అక్రమాలు వెలుగులోకి వస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన దోపిడీ పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించి బాధ్యులను శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. పీసీ ఘోష్ కమిషన్ పై హైకోర్టు తీర్పు పూర్తి డాక్యుమెంట్ ఇంకా రాలేదన్నారు. ఘోష్ కమిషన్ రిపోర్ట్ ను కోర్టు ఎక్కడ తప్పుబట్టలేదని వ్యాఖ్యానించారు. రిపోర్ట్ లో ఉన్న చిన్న చిన్న ల్యాప్స్ ను సరిచేసుకోవాలని హైకోర్టు చెప్పిందన్నారు.దీనికి బి ఆర్ ఎస్ నేతలు సంబరాలు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఘోష్ కమిషన్ ఆధారంగా ప్రభుత్వం సీబీఐ ఎంక్వైరీ అడగలేదన్న చామల.. అందుకే ఈ స్టే ఆర్డర్ సీబీఐ కి వర్తించదని వివరించారు. బిఆర్ఎస్ వాళ్లకు క్లీన్ చాట్ ఇవ్వడంపై బీజేపీ నేతలకు ఆనందం ఉందా అని నిలదీశారు. లేదంటే వెంటనే సీబీఐ ను దింపాలని డిమాండ్ చేశారు.



# గ్రేటర్ హైదరాబాద్



## సాయిరాం ఎన్క్లేవ్ ఫేజ్–1 నూతన కమిటీ ఎన్నిక

**అమీన్‌పూర్, ఏప్రిల్ 22 (ఉదయం):**




సాయిరాం ఎన్క్లేవ్ ఫేజ్-1 మెంబర్స్ అసోసియేషన్ ఎన్నికలు నేడు అమీన్‌పూర్ కాలనీలో నిర్వహించబడగా, నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా/వోటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గడియారం వంశీ, ఉపాధ్యక్షుడు:సూర్యనారాయణ దాసరి, ప్రధాన కార్యదర్శి నరేష్ చంద్రగిరి, కోశాధికారి మహేష్ మిర్యాల, సంయుక్త కార్యదర్శి చింతల విజయేందర్ రెడ్డి గా నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు కాలనీ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, నివాసితుల సంక్షేమం కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. కాలనీవాసులు కొత్త కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో కాలనీ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## సిఎంసి కమిషనర్‌కు వినతి

**అమీనాపూర్, ఏప్రిల్ 22 (ఉదయం) :**



పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ గారు ఈ రోజు సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారిని కలిసి, 271అమీన్‌పూర్ మరియు 270 బీరంగూడ డివిజన్ల పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న ప్రధాన సమస్యలను వివరించారు. వాటిని త్వరగా పరిష్కరించాలని కోరారు. కాలనీలలో ముఖ్యంగా స్ట్రీట్ లైట్లు సక్రమంగా లేక పోవడం, డ్రైనేజ్ వ్యవస్థ దెబ్బతినడం, రహదారులు గుంతలతో అధ్వానంగా మారడం ట్రాఫిక్ మరియు కాలుష్యం వంటి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఈ ప్రధాన సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాల్సిందిగా కోరుతూ కమిషనర్ గారికి వినతిపత్రం అందజేశారు.

## పర్వేద పాఠశాలలకు సాయం

**వాటర్ ఫిల్టర్, క్రికెట్ కిట్, స్పోర్ట్స్ డ్రెస్‌ల పంపిణీ వారానికి ఒకసారి కంప్యూటర్ క్లాసులు నిర్వహిస్తాం: ఇవొన్సీస్ సంస్థ**






**శంకర్‌పల్లి, ఏప్రిల్ 22 (ఉదయం) :**

శంకర్‌పల్లి మండలం పర్వేద గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇవొన్సీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సాఫ్ట్‌వేర్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల మౌలిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఉన్నత పాఠశాలకు వాటర్ ఫిల్టర్, క్రికెట్ కిట్‌ను బహుకరించారు. అలాగే ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు, ఆట వస్తువులను అందజేసి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమం గ్రామ విద్యా రంగానికి ఒక గొప్ప ప్రోత్సాహంగా నిలిచిందని గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా ఇవొన్సీస్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభ సమయానికి, జూన్ నెలలో ల్యాప్‌టాప్‌లు అందజేస్తామని తెలిపారు. అదేవిధంగా వారానికి ఒకసారి పాఠశాలకు వచ్చి కంప్యూటర్ తరగతులు నిర్వహించి విద్యార్థులకు టెక్నాలజీపై అవగాహన పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు నర్సింగ్ రావు మాట్లాడుతూ.. పాఠశాలలో దీర్ఘకాలంగా ఉన్న తాగునీటి సమస్యను గుర్తించి వాటర్ ఫిల్టర్ అందించడం ఎంతో ఉపయుక్తమని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఇది పెద్ద సహాయంగా మారుతుందని అన్నారు. అలాగే క్రీడా సామాగ్రి, స్పోర్ట్స్ డ్రెస్‌లు అందించడం వల్ల విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెరిగి, శారీరకంగామానసికంగా బలపడతారని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో కొనసాగించాలని ఇవొన్సీస్ సంస్థను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.
ఇవొన్సీస్ సంస్థ ఆర్గనైజర్ మల్లికార్జున్ మాట్లాడుతూ.. పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, విద్యా అభివృద్ధికి కావాల్సిన పరికరాలను అందించడంలో సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ సేవా ధ్యేయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, ఏపీసీ చైర్మన్ మంజుల, ఇవొన్సీస్ ప్రతినిధులు రోజా, విజయ్, శంకర్ కృష్ణమూర్తి, ఈశ్వర్, భాను, రంజిత్, శ్రీయ, ప్రశాంతి, శ్రవణ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదయ్య, ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ చారి, నందు, విశ్వనాధ్, రాజేందర్, కవిత, బసవా రాజ్, స్వేత, జె.మంజుల, మంజులా తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భారతినగర్‌లో జలమండలి పర్యటన

**డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు**



**రామచంద్రపురం,ఏప్రిల్ 22 (ఉదయం) :**

పటాన్‌చెరు నియోజకవర్గంలోని భారతినగర్ డివిజన్‌లో జలమండలి సైబరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై ప్రత్యక్షంగా స్పందించారు. అధికారులతో కలిసి పలు కాలనీల్లో పర్యటించి, డ్రైనేజీ వ్యవస్థలో ఉన్న లోపాలను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫెన్సింగ్ ఏరియాలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రధాన పైప్‌లైన్ స్లోప్స్‌కు అనుగుణంగా లేకపోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయని గుర్తించిన సంతోష్, దానిలో తక్షణ మార్పులు చేయాలని సూచించారు. అవసరమున్న చోట్ల కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేసి అమలు చేయాలని స్పష్టం చేశారు.
బీడీఎల్ కాలనీలో పైప్‌లైన్ కొరత కారణంగా నిలిచిపోయిన పనులను వెంటనే పునఃప్రారంభించాలని ఆదేశించారు. హెచ్ఐజీ కాలనీలో బల్క్ కనెక్షన్‌ను వ్యక్తిగత కనెక్షన్‌లుగా మార్చే ప్రక్రియను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. రామచంద్ర రెడ్డి నగర్ కాలనీని సందర్శించిన సంతోష్, నేషనల్ హైవే వద్ద జరుగుతున్న ప్రధాన పైప్‌లైన్ పనులను పరిశీలించారు. కాలనీ లైన్లను హైవే మెయిన్ హోల్స్‌కు అనుసంధానం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం జోనల్ కమిషనర్ కార్యాలయంలో హేమంత్‌ను కలిసి, పాతగా ఉన్న రూ.40 లక్షల నిధులను జలమండలి శాఖకు బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, జలమండలి డీజీఎం శివ, ఏఈ శ్రీకాంత్, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొన్న వాహనం

**వేగం, నిర్లక్ష్యమే కారణమా?.. మరోసారి ప్రమాద హెచ్చరిక**

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 22 (ఉదయం) :**



శంకర్‌పల్లి పరిసర ప్రాంతంలో మరో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డు మధ్యలో ఉన్న చెట్టును ఓ వాహనం వేగంగా వచ్చి ఢీకొనడంతో స్థానికంగా కలకలం రేగింది. ప్రమాదం జరిగిన సమయంలో వాహనం అదుపు తప్పడంతో నేరుగా చెట్టును గుద్దుకుందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనతో వాహనం ముందుభాగం పూర్తిగా దెబ్బతిని తీవ్ర నష్టం వాటిల్లినట్లు సమాచారం.
ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. వాహనంలో ఉన్న వారికి గాయాలయ్యాయా లేదా అన్న వివరాలు ఇంకా పూర్తిగా తెలియరాలేదు. అయితే ప్రమాద తీవ్రతను బట్టి ప్రయాణికులు తీవ్రంగా గాయపడే అవకాశం ఉందని స్థానికులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న వెంటనే కొందరు గ్రామస్తులు అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి చికిత్స కోసం తరలించేందుకు ప్రయత్నించారు. ఈ ప్రమాదానికి ప్రధాన కారణం అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, అలాగే డ్రైవింగ్ చేస్తూ ఫోన్ వినియోగం వంటి అంశాలే కావచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## ఖర్గే దిష్టిబొమ్మ దహనం

**ఇంద్రారెడ్డి విగ్రహం వద్ద ఉద్రిక్త వాతావరణం.. భారీగా నినాదాలు**



**శంకర్‌పల్లి, ఏప్రిల్ 22 (ఉదయం) :**

శంకర్‌పల్లి పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం సాయంత్రం 06:28 గంటల సమయంలో శంకర్‌పల్లిలోని ఇంద్రారెడ్డి విగ్రహం సమీపంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు. ఈ కార్యక్రమం బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి నేతృత్వంలో జరగగా, సుమారు 15 మంది కార్యకర్తలు పాల్గొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ దేశాభివృద్ధికి అడ్డంకిగా మారిందని విమర్శించారు. దేశంలో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపిస్తూ, కాంగ్రెస్ నాయకత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసన సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ప్రజలకు స్పష్టత కల్పించేలా పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమం సందర్భంగా ఇంద్రారెడ్డి విగ్రహం వద్ద కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అయితే పోలీసులు అప్రమత్తంగా ఉండటంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం కార్యక్రమం శాంతియుతంగా ముగిసిందని స్థానికులు తెలిపారు. బీజేపీ కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

## ఘనంగా మాజీ హోం మంత్రి వర్ధంతి

**కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నివాళులు**



**చేవెళ్ల,ఏప్రిల్22(ఉదయం) :**

చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హోం మంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి 26 వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని మౌనం పాటిస్తూ ఆయన సేవలను స్మరించుకున్నారు .ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఇంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో,నాయకులుమాట్లాడుతూ...ఇంద్రారెడ్డి ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన మహానేత అని కొనియాడారు. ఆయన రాజకీయ జీవితం ప్రజాసేవకు అంకితమైనదని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, ప్రజల హృదయాల్లో ఆయన స్థానం చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు.

## ఎన్ఎస్‌యూఐ ఆందోళన

**అడ్మిషన్లు ఆపివేతపై చైతన్య టెక్నో పాఠశాలపై తీవ్ర ఆరోపణలు**



**చేవెళ్ల,ఏప్రిల్ 22 (ఉదయం) :**

చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని చైతన్య టెక్నో పాఠశాలలో ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఎన్ఎస్‌యూఐ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ కార్యదర్శి కర్ణాకర్ గౌడ్ ఆదేశాల మేరకు స్థానిక ఎన్ఎస్‌యూఐ నాయకులు పాఠశాలలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో ముందస్తు అడ్మిషన్లు జరుగుతున్నట్లు గుర్తించిన ఎన్ఎస్‌యూఐ మండల కమిటీ సభ్యులు వెంటనే జోక్యం చేసుకుని వాటిని నిలిపివేశారు. ఎన్ఎస్‌యూఐ చేవెళ్ల నియోజకవర్గం జనరల్ సెక్రటరీ బి. శాంసన్, మండల కమిటీ సభ్యులు ఎండి సమీరుద్దీన్, ఇర్ఫాన్ తదితరులు ఈ తనిఖీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎండి సమీరుద్దీన్ మాట్లాడుతూ...ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోకుండా ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న పాఠశాల యాజమాన్యంపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలలు జూన్ నెల నుండి మాత్రమే అడ్మిషన్లు ప్రారంభించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఇకపై చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో ఎవరైనా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తే ఎన్ఎస్‌యూఐ తరపున కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే 2026-27 విద్యాసంవత్సరంలో ప్రతి పాఠశాలలో 25 శాతం ఉచిత విద్యను అమలు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ సభ్యులు శ్యామ్, సాయి, రాహుల్, ఎండీ జావీద్, అజర్, కైఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పెహెల్గాం దాడి అమానుషం

**డాక్టర్ దాసి నాగరాజు**

**మేడ్చల్, ఏప్రిల్ 22,(ఉదయం ప్రతినిధి ) :**

అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పెహెల్గాం దాడి అత్యంత అమానుషమైందని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు తీవ్రంగా ఖండించారు.
గత సంవత్సరం మే 22న జరిగిన ఆ దారుణ ఘటనను స్మరించుకుంటూ అమరులైన వారికి కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంత్‌నాగ్ జిల్లాలోని బైసారన్ పచ్చిక మైదానంలో అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపి 28 మంది ప్రాణాలను బలి తీసుకున్నారని 20 మందికి పైగా తీవ్ర గాయాల పాలు అయ్యారని మతాన్ని నిర్ధారించేందుకు బాధితులపై అమానుషంగా ప్రవర్తించడం మరింత దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులకు ప్రతిగా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్‌లో ఉన్న ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసి తగిన ప్రతీకారం తీర్చుకుందని తెలిపారు. గతంలో ఉరి సంఘటన కోసం సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ సంఘటన కోసం వైమానిక దాడులు నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మహనీయుల జాతర పోస్టర్ విడుదల




**చేవెళ్ల, ఏప్రిల్ 22 (ఉదయం) :**

చేవెళ్ల కోర్టు ప్రాంగణంలో మహనీయుల జయంతి ఉత్సాహాలు సందర్భంగా నిర్వహించనున్న మహనీయుల జాతర పోస్టర్‌ను న్యాయవాదులు ఘనంగా విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ నెల 30వ తేదీన నిర్వహించబడనున్న మహనీయుల జాతరను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మహనీయుల ఆశయాలను స్మరించుకుంటూ సమాజంలో చైతన్యం కలిగించే కార్యక్రమంగా ఈ జాతరను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహనీయుల జాతర కమిటీ వైస్ చైర్మన్ మాచనపల్లి రామస్వామి, ముక్రం రాజు, మల్లెపల్లి శ్రీనివాస్ , కోశాధికారి ఏర్పుల మల్లేష్, పోతురాజు మల్లేష్, ఆలూరు మాజీ సర్పంచ్ నర్సింలు, బోడ శ్రీహరి, అనంత రెడ్డి, చేవెళ్ళ న్యాయవాదులు గీత వనజాక్షి, బార్ వైస్ ప్రెసిడెంట్ ఎన్. చంద్రశేఖర్,ఎగ్జిక్యూటివ్ మెంబెర్ బి. ఆనంద్,సిహెచ్. రవీందర్, గౌతమ్ రెడ్డి,చంద్ర శేఖర్ పాల్గొన్నారు పలువురు న్యాయవాదులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారికి ఘనంగా వీడ్కోలు

**స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యే కాలే యాదయ్య సన్మానం**






**శంకర్‌పల్లి, ఏప్రిల్ 22 (ఉదయం) :**

శంకర్‌పల్లి మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ గారి ఉద్యోగ విరమణ కార్యక్రమం బుధవారం బద్దం సురేందర్ రెడ్డి గార్డెన్‌లో అత్యంత ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ చరిత్రలోనే ఇది ఒక అపూర్వమైన కార్యక్రమంగా నిలిచింది. ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి అక్బర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గౌరవనీయులు గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని మరింత వైభవంగా మలిచారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా విద్యాధికారి సుశీంద్ర రావు పాల్గొని అక్బర్ గారికి శుభాకాంక్షలు తెలిపారు.
స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ.. అక్బర్ గారి సేవలు శంకర్‌పల్లి మండలానికి మాత్రమే కాకుండా జిల్లా విద్యా రంగానికి గర్వకారణమని అన్నారు. 2015 జూలై 10న జన్వాడలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి, ఆ తరువాత మండల విద్యాధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ సుదీర్ఘ కాలం అత్యంత నిబద్ధతతో విధులు నిర్వర్తించారని ప్రశంసించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అక్బర్ గారు చేసిన కృషి అనన్యసామాన్యమని స్పీకర్ తెలిపారు.
ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. అక్బర్ గారు 1989లో ఎస్‌జీటీగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, 41 సంవత్సరాల పాటు విద్యాశాఖలో అంకితభావంతో పనిచేశారని గుర్తుచేశారు. ఉపాధ్యాయుల పట్ల స్నేహపూర్వక దృక్పథంతో ఉండటం, విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయడం ఆయన ప్రత్యేకతగా పేర్కొన్నారు. జిల్లా విద్యాధికారి సుశీంద్ర రావు మాట్లాడుతూ.. అక్బర్ గారి పదవీ విరమణ తర్వాత కూడా విద్యా రంగానికి ఆయన అందించే సలహాలు, సూచనలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ చిన్న నర్సింలు, మాజీ సర్పంచ్ పొడుగు శ్రీను, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే బాలానగర్ ఎంఈఓ హరిశ్చందర్ నాయక్, కొత్తూరు ఎంఈఓ వెంకట్ రెడ్డి, మాజీ మండల విద్యాధికారులు వెంకటయ్య, విజయ్ కుమార్, రావులపల్లి కళాన్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జయసింహ రెడ్డి, అంకాపూర్ హెచ్ఎం రేణుక, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం అరుణ్ సార్ తదితరులు హాజరయ్యారు. ఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పోచన్న, టీపీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య, సీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఎం.డి. తాహేర్ అలి, చేవెళ్ల పీఆర్‌టీయూ అధ్యక్షులు దయానంద్, రాజశేఖర్, శేరిలింగంపల్లి పీఆర్‌టీయూ అధ్యక్షులు హన్మంత్, ఆపస్ మండల అధ్యక్షులు ఎం. శ్రీనివాస్‌తో పాటు విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీశైలం, అశ్రాఫ్, వెంకటయ్య, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ సంగయ్య గౌడ్‌కు ఘన వీడ్కోలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్**



**పటాన్చెరు, ఏప్రిల్ 22 (ఉదయం) :**

పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శంకరంపేట విజయ సంగయ్య గౌడ్ పదవి విరమణ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకంగా నిలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ గారి సేవలను కొనియాడారు. పదవీ విరమణ వేళ భావోద్వేగ వాతావరణంలో కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్ గారు విజయ సంగయ్య గౌడ్ గారిని శాలువాతో ఘనంగా సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య సాధ్యం కాదన్న అపోహను తొలగిస్తూ, ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచినవారు విజయ గారని కొనియాడారు. ప్రైవేటు విద్యే గొప్పదనే భావనకు చెక్ పెట్టి ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యార్థులు అత్యున్నత స్థాయికి చేరుకోవచ్చని నిరూపించిన గొప్ప ఉపాధ్యాయురాలు విజయ గారన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆమె చేసిన సేవలు మరువలేనివని తెలిపారు.
ఇంకా మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. "నేటి బాలలే రేపటి పౌరులు.. వారి భవిష్యత్తు పునాది ప్రాథమిక విద్యలోనే నిర్మితమవుతుంది" అని పేర్కొన్నారు. బాలబాలికలకు ఉత్తమ విద్య అందించేందుకు విజయ గారు అహర్నిశలు శ్రమించి, తమ జీవితాన్ని విద్యార్థుల సేవకే అంకితం చేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ, కార్ రాజు, అజ్మత్ అజ్జు, అఫ్జల్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, పలువురు నాయకులు పాల్గొని విజయ గారికి ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు విజయ గారి సేవలను స్మరించుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.

## రహదారి ప్రమాదాలపై సమీక్ష



**రంగారెడ్డి, ఏప్రిల్ 22 (ఉదయం) :**

బుధవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి గారు కలెక్టరేట్ మినీ హాల్‌లో జిల్లా రహదారి భద్రతా కమిటీ (డిఆర్ ఎస్ సి) సమావేశాన్ని నిర్వహించి, కమిటీ సభ్యులందరితో కలిసి రహదారి ప్రమాదాలు సంభవించిన సందర్భాల్లో సంబంధిత శాఖలు చేపడుతున్న రహదారి భద్రతా చర్యలు మరియు యంత్రాంగంపై సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో శాఖాధికారులు లేవనెత్తిన వివిధ అంశాలు మరియు సూచనలపై చర్చ జరిగింది; ఈ వివరాలన్నింటినీ ఆర్ &బి శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్లు (ఈఈఎస్) నమోదు చేసుకున్నారు.




"అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కాల్పుల విరమణ పొడిగింపు అర్థం లేనిది. నష్టపోతున్న పక్షం యుద్ధం ముగింపును నిర్ణయించజాలదు. ఇరాన్ నౌకల దిగ్బంధం బాంబు దాడుల కంటే భిన్నమైనది కాదు. దీనిని సైనిక ప్రతీకారంతోనే ఎదుర్కోవాలి. మళ్లీ మెరుపు దాడి చేయడానికే ట్రంప్ కాల్పుల విరమణను పొడిగించాడు. తగుచర్య తీసుకోవాల్సిన సమయం ఇరాన్ కు వచ్చింది. (శాంతికి మరింత సమయం ఇవ్వడానికి ఇంతకుముందే మధ్యవర్తి పాకిస్తాన్ సూచన మేరకు ట్రంప్ కాల్పుల విరమణను నిర్వధికంగా పొడిగించాడు. అయితే హొర్ముజ్ జలసంధిలో ఇరాన్ రేవుల దిగ్బంధం కొనసాగుతుందని ప్రకటించాడు. పాకిస్తాన్ సైన్యాధ్యక్షుడు అసిం మునీర్ ను ప్రశంసించారు.)"

– మహిది మొహమ్మది, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ సీనియర్ సలహాదారు

## వే'మన'పద్యం

**మృదమదంబుజూడ మీద నల్లగనుండు**
**బరిఢవిల్లు దాని పరిమళంబు**
**గురువులైనవారి గుణములీలాగురా!**
**విశ్వదాభిరామ వినురవేమ.**



## సంపాదకీయం

# బాణా సంచా పరిశ్రమలో మృత్యు విహారం

*కోట్ల మంది వినోదం కోసం కొంతమంది ప్రాణాలు కోల్పోవలసిందేనా? ఏటా బాణా సంచా పరిశ్రమల్లో, టపాకాయల దుకాణాల్లో అగ్ని ప్రమాదాలు మామూలు అయిపోయాయి. ఇది అనేక దశాబ్దాలుగా జరిగిపోతున్న మహా మానవ మారణ హోమం. ప్రభుత్వాలు ఏమి చేస్తున్నాయి, ప్రమాదాల నివారణ యంత్రాంగాలు ఏమి నిర్వాకం సాగిస్తున్నాయి అనే ప్రశ్నలు సహజం. మనకు అవి చేస్తున్న మేలు ఏమిటి? మతాబాలు మనకు చాలా ఆనందాన్ని ఇస్తాయి, ఆ బాంబుల పేలుళ్ళు ఆకాశాన్ని తాకడం ఆ తారాజువ్వలు నింగి మధ్యలో నిగనిగలాడుతూ నాట్యం చేయడం చాలా బాగుంటుంది. వాటిని తయారు చేసేవారి చేతుల్లో, ఆ పరిసరాల్లో కాటేయడానికి సిద్ధంగా ఉన్న పాములా మృత్యువు కూర్చొని ఉంటుంది. అది ఎప్పుడు ఎంతమంది ప్రాణాలను బలి తీసుకుంటుందో చెప్పలేము. కేరళ త్రిసూర్ లోని ఫైర్ వర్క్స్ లో మంగళవారం నాడు జరిగిన ప్రమాదంలో 14 మంది దుర్మరణం పాలయ్యారు. మరి అనేక మంది గాయపడ్డారు.దీనిపై దర్యాప్తు కోసం ప్రత్యేక బృందా (సిట్ )న్ని నియమించారు.మితిమించిన వేడి వల్ల అప్పటికప్పుడు రసాయనిక చర్య ఏర్పడి విస్ఫోటనానికి దారి తీయవచ్చని అంటున్నారు.జన సమ్మర్ధం గల చోట్ల మందుగుండును నిల్వ ఉంచడం కూడా ప్రమాదాలకు ఒక కారణమే అంటున్నారు . నిబంధనలు పాటించడం క్లిష్టతరం అనో అధిక ఖర్చుతో కూడుకున్నదనో భావించి ఈ పరిశ్రమల యాజమాన్యాలు అడ్డ దోవలు తొక్కుతుంటాయి.ఈ మధ్యనే ఆంధ్ర ప్రదేశ్ కాకినాడ జిల్లాలోని వెట్లపాలెం లో జరిగిన భారీ బాణాసంచా ప్రేలుడులో 28 కార్మికులు దుర్మణం పాలయ్యారు.తమిళనాడు లోని విరుధ్ నగర్ లో మొన్న ఆదివారం మధ్యాహ్నం సంభవించిన భారీ బాణా సంచా పేలుడులో 23 మంది కార్మికులు చనిపోయారు. బాణా సంచా పేలుళ్లకు ప్రపంచ ప్రసిద్ధి చెందిన శివకాశి ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది.శివకాశి లో ఏటా కనీసం 25 మంది ఈ ప్రమాదాల్లో చనిపోతుంటారు. నిరుపేదలు దిన కూలీలు గా ఈ మృత్యు పరిశ్రమలో చేరి ప్రాణాలు కోల్పోతున్నారు. దీపావళి టపాకాయల పరిశ్రమ మాత్రమే కాదు కొండలు బండలు పేల్చదానికి కూడా మందుగుండును భారీ ఎత్తున వినియోగిస్తున్నారు. అవసరం కోసం తప్పని పరిస్థితుల్లోనయినా భద్రతను మరచిపోకూడదు.దీపావళి టపాకా యల తయారీలోని చిన్న పెద్ద, కుటీర పరిశ్రమలను తనిఖీ చేసే అధికారులు అవినీతి గడ్డి కరవకుండా ఉంటే ఈ ప్రమాదాలు చాలా వరకు తగ్గే రోజులు వస్తాయి.*

## రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# భద్రత లేని సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు



*కొత్త సాంకేతిక ఆవిష్కారాల వల్ల తక్కువ ఉద్యోగులతో పాటు ఖర్చు, సమయం ఆదా అవుతుంటే ఏ కంపెనీ అయినా అటువైపే అడుగులు వేస్తుంది. ఏడాదికేడాది కంప్యూటర్ డెవలపర్ల అవసరాలు తీరిపోతాయని నిపుణులు అంటున్నారు. మనిషి చేసే పనులను యంత్రాలు వేగంగా చేసి పెడుతుంటే వ్యవసాయంతో పాటు నిర్మాణ, ఉత్పత్తి, సేవా రంగాల్లో సమూల మార్పులు వచ్చాయి. కొత్తగా వస్తున్న కృత్రిమ మేధ కంపెనీలు పెద్ద సాఫ్ట్ వేర్ కంపెనీల ప్రాజెక్టులపై ప్రభావం చూపి వాటి ఉనికినే ప్రశ్నార్థకం చేస్తాయని అంటున్నారు. అంటే రేపటి కాలమంతా ఏ ఐ కంపెనీలదే అన్నమాట. డాక్టర్లు, యాక్టర్లు, టీచర్లు, ఆర్టిస్టులు, డ్రైవర్లు, వెయిటర్లు ఇలా అన్ని వృత్తులు, పనులు కృత్రిమ మేధ తక్కువ ఖర్చుతో చేసి పెడుతుంది.*

*కంప్యూటర్ కోర్సులు చదువుతున్నవారు, వాటిలో చేరబోయేందుకు సిద్దపడ్డవారు నేటి పరిస్థితులను గమనించి అయోమయంలో పడుతున్నారు. మంచి ఇంజనీరింగ్ కాలేజీలో కంప్యూటర్ కోర్సులో సీటు వస్తే చాలు, జీవితంలో సెటిల్ అయినట్లే అని నమ్మినవారు సైతం ఉద్యోగం వస్తుందో లేదో అనే డైలమాలో పడిపోయారు. ప్లేస్ మెంట్ అయినవారికి జాబ్ ఆర్డర్ చేతికి రావడం లేదు. సాఫ్ట్ వేర్ ను నమ్ముకుంటే లాభం లేదనే ఆలోచన కూడా ఇప్పుడిప్పుడే మొదలైంది.*

సాఫ్ట్ వేర్ రంగం తన ఉద్యోగులను మరోసారి కాటేయడం మొదలు పెట్టింది. పగలనక, రాత్రనక పని మీదే ధ్యాస పెట్టే సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు ఇప్పుడు ఉద్యోగం ఉంటుందా ఊడుతుందా అనే బెంగతో బతుకుతున్నారు. ఉద్యోగం పోయినవాళ్లు నడి సంద్రంలో చిక్కుకున్నట్టు విలవిలలాడుతుంటే, పనిచేస్తున్నవారేమో ఎప్పుడు పిడుగులాంటి వార్త వినవస్తుందోనని వణికిపోతున్నారు. చిన్న, పెద్ద కంపెనీలనే భేదం లేదు, సీనియర్, జూనియర్ ఉద్యోగి అన్న పట్టింపు లేదు. వరుస పెట్టినట్లు వేల మందిని కంపెనీలు నిర్దాక్షిణ్యంగా ఇంటికి పంపుతున్నాయి. లాభాపేక్షతో పని చేసే ఈ కంపెనీలను తప్పును పట్టేలా లేదు. సాంకేతిక పరిశోధన, నూతన ఆవిష్కారాలను కాదనలేరు. నిన్నటి చదువు నేటి ఉద్యోగానికి పనికి రాదు. నేటి చదువు తలకెక్కేదాకా ఉద్యోగం ఆగదు. ఇదే అదునుగా కంపెనీలు ఉన్న ఉద్యోగులపై పనిభారం పెంచి పీల్చి పిప్పి చేస్తున్నాయి. ఇంత పని చేయలేను అని చెబితే రేపటి నుంచి రానవసరం లేదని అంటారని నోరు మెదపకుండా వారు ఉండక తప్పడం లేదు. పని చేసి, చేసి ఇంటి దాకా పోయే ఓపికలేక ఆఫీసు బయట ఫుట్ పాత్ పై పడుకున్న సాఫ్ట్ వేర్ ఉద్యోగి చిత్రం వార్తల్లో వచ్చింది. ప్రభుత్వ రంగం తన ఉద్యోగికి పదవి విరమణ దాకా భరోసా ఇస్తుంది. ప్రైవేటు వ్యవస్థలు మాత్రం రక్త మాంసాలను, మేధస్సును తూకం వేసి ఉద్యోగాల్లో కొనసాగనిస్తాయి.

సాఫ్ట్ వేర్ రంగంలో కొత్తగా వచ్చిన ఆటోమేషన్ మరియు కృత్రిమ మేధ ఇలా వేల ఉద్యోగాలను ఊడ్చేస్తున్నాయి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్ డెవలపర్స్ చేసే పనులను ఈ రెండు కొత్త పనిముట్లు వేగంగా, తక్కువ ఖర్చుకు చేసి పెట్టే రోజులు రెండేళ్ల క్రితమే మొదలయ్యాయి. 2023 నుండే వాటి ధాటికి సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు రెప రెపలాడుతున్నాయి. నైపుణ్య లేమి అని మన గ్రాడ్యుయేట్లను ఆడిపోసుకొనే రోజులు పోతున్నాయి. ఐ ఐ టి లో చదివిన వారికి కూడా ఉద్యోగం గ్యారంటీ లేదు. పది, ఇరవై ఏళ్ల అనుభవం, అద్భుత వృత్తి పరిజ్ఞానం ఉన్నా ఉద్యోగాన్ని కాపాడలేకపోతున్నాయి.

కొత్త సాంకేతిక ఆవిష్కారాల వల్ల తక్కువ ఉద్యోగులతో పాటు ఖర్చు, సమయం ఆదా అవుతుంటే ఏ కంపెనీ అయినా అటువైపే అడుగులు వేస్తుంది. ఏడాదికేడాది కంప్యూటర్ డెవలపర్ల అవసరాలు తీరిపోతాయని నిపుణులు అంటున్నారు. మనిషి చేసే పనులను యంత్రాలు వేగంగా చేసి పెడుతుంటే వ్యవసాయంతో పాటు నిర్మాణ, ఉత్పత్తి, సేవా రంగాల్లో సమూల మార్పులు వచ్చాయి. కొత్తగా వస్తున్న కృత్రిమ మేధ కంపెనీలు పెద్ద సాఫ్ట్ వేర్ కంపెనీల ప్రాజెక్టులపై ప్రభావం చూపి వాటి ఉనికినే ప్రశ్నార్థకం చేస్తాయని అంటున్నారు. అంటే రేపటి కాలమంతా ఏ ఐ కంపెనీలదే అన్నమాట. డాక్టర్లు, యాక్టర్లు, టీచర్లు, ఆర్టిస్టులు, డ్రైవర్లు, వెయిటర్లు ఇలా అన్ని వృత్తులు, పనులు కృత్రిమ మేధ తక్కువ ఖర్చుతో చేసి పెడుతుంది.

కంప్యూటర్ కోర్సులు చదువుతున్నవారు, వాటిలో చేరబోయేందుకు సిద్దపడ్డవారు నేటి పరిస్థితులను గమనించి అయోమయంలో పడుతున్నారు. మంచి ఇంజనీరింగ్ కాలేజీలో కంప్యూటర్ కోర్సులో సీటు వస్తే చాలు, జీవితంలో సెటిల్ అయినట్లే అని నమ్మిన వారు సైతం ఉద్యోగం వస్తుందో లేదో అనే డైలమాలో పడిపోయారు. ప్లేస్ మెంట్ అయినవారికి జాబ్ ఆర్డర్ చేతికి రావడం లేదు. సాఫ్ట్ వేర్ ను నమ్ముకుంటే లాభం లేదనే ఆలోచన కూడా ఇప్పుడిప్పుడే మొదలైంది. ఈ సంవత్సరం ఇంజనీరింగ్ సీట్ల ఎంపిక ఈ విషయానికి బలాన్నిస్తోంది. సివిల్, మెకానికల్ సీట్ల వైపు ఆసక్తి పెరిగింది. జె ఎన్ టి యు, క్యాంపస్ లో కంప్యూటర్ అనుబంధ కోర్సుల్లో 30 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఎప్పుడైనా తొలి కౌన్సిలింగ్ లోనే చకచకా భర్తీ అయ్యే ఈ సీట్లు ఇలా మిగిలిపోవడం, సివిల్, మెకానికల్ సీట్లు నిండిపోవడం చూస్తుంటే ఓ కొత్త మార్పు రాబోతుందనిపిస్తోంది.

ఇప్పటి వరకు దేశంలోని వివిధ కంపెనీలు 80 వేల మంది ఉద్యోగులను తొలగించాయి. వాటిలో మైక్రోసాఫ్ట్, టిసిఎస్, గూగుల్ లాంటి కంపెనీలు పెద్ద సంఖ్యలో సిబ్బందిని తగ్గిస్తున్నాయి. సాఫ్ట్ వేర్ రంగంలో ఉద్యోగాలు పోవడం కొత్తేమి కాదు. అయితే గతంలో తగినన్ని ప్రాజెక్టులు రాకపోవడంతో కంపెనీలు పనిలేని ఉద్యోగులను ఇంటికి పంపేవి. కొత్తవారి రాకతో ఖర్చులు తగ్గించుకునేందుకు తగిన సామర్థ్యం లేని సీనియర్లను తీసేసేవారు. ఇలాంటి సందర్భాల్లో ఉద్యోగం కోల్పోయినవారికి జీతం తక్కువో, ఎక్కువో అయినా మరో కంపెనీలో పని దొరికేది. ఇప్పటి పరిస్థితులు వేరు. కృత్రిమ మేధ ఉధృతికి నిరుద్యోగులైనవారికి మళ్ళీ కొలువు దక్కాలంటే వారు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలపై పట్టు సాధించాలి. నలభై, యాభై ఏళ్ల వారు కుర్ర విద్యార్థులతో పోటీ పడాలి. ఇది ఎందరికి సాధ్యం?

ఉద్యోగం కోల్పోయినవారి ఆర్థిక పరిస్థితి కుదేలు అవుతుంది. ఉద్యోగాన్ని నమ్ముకొని బ్యాంకుల నుంచి అప్పులు తీసుకుని ఇల్లు, కారు కొన్నవారు నెల కిస్తీలు చెల్లించడం ఆగిపోతుంది. బ్యాంకు నిరర్థక ఆస్తుల నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటారు. పరిస్థితి చేయిదాటితే కారు, ఇల్లు వేలం దాకా వెళుతుంది. ఎంత మానసిక క్షోభ కలుగుతుందో అనుభవించేవారికే తెలుసు. ఇంత జరుగుతున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇదంతా మాకు సంబంధం లేని విషయమన్నట్లు వ్యవహరిస్తున్నాయి. వేల మంది ఉద్యోగులు రోడ్డు మీద పడితే దేశ ఆర్థిక పరిస్థితిపై దాని ప్రభావం ఉంటుంది. వందల కోట్ల విలువైన బ్యాంకు అప్పులు నిరర్థక ఆస్తులు అవుతాయి. పరిశ్రమల ఉత్పత్తులు, వ్యాపార, విద్య వైద్య రంగాలు కుదేలు తప్పదు. విదేశీ మారకం దెబ్బ తింటుంది.

దేశవ్యాప్తంగా లక్షల్లో ఉన్న ఈ ఉద్యోగులకు ప్రభుత్వం తరపున ఎలాంటి రక్షణ లేకపోవడం బాధాకరం. పైగా మరిన్ని ఇలాంటి ప్రైవేట్ ఉద్యోగాలను కల్పించే వ్యవస్థల కోసం సర్కారు అర్రులు చాచడం విచిత్రంగా ఉంది. దేశంలో ఆరంభించే విదేశీ, ప్రైవేట్ కంపెనీలకు కోరినన్ని రాయితీలు ఈయడమే కాదు, అందులో పనిచేసే వారికి ఉద్యోగ భద్రత, పని గంటలు, జీతభత్యాలు తదితర విషయాలపై కూడా కంపెనీలతో చర్చించి రాతపూర్వక ఒప్పందాలు చేసుకోవాలి. తెలంగాణకు వేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, వాటి ద్వారా వేల మందికి ఉపాధి కలుగుతుందని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగుల బాగోగుల గురించి కూడా ఇప్పుడే ఆలోచించాలి. ఆకాశ హర్మ్యాలు, అద్దం లాంటి రోడ్లు ఉండే ఫోర్త్ సిటీలో ఎప్పుడు ఊడుతాయో తెలియని ఉద్యోగాలతో రాష్ట్ర ప్రజలకు దక్కేదేమిటి? భారీ పెట్టుబడులతో సంబరపడే ప్రభుత్వ పెద్దలు తెలంగాణ బిడ్డలకు ఇచ్చే హామీలేమిటో స్పష్టం చేయాలి.



బి.నర్సన్
9440128169

# భారాసలో అనుభవజ్ఞుడి చేరిక


జగిత్యాల రాజకీయాల్లో తాజాగా చోటుచేసుకున్న కీలక పరిణామం మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి భారత రాష్ట్ర సమితి (భారాస)లో చేరిక. ఇది కేవలం వ్యక్తిగత రాజకీయ మార్పు మాత్రమే కాకుండా, తెలంగాణ రాజకీయ సమీకరణాల్లో ఒక కొత్త దిశను సూచించే పరిణామంగా విశ్లేషకులు భావిస్తున్నారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి బలమైన స్థంభంగా నిలిచిన జీవన్ రెడ్డి వంటి అనుభవజ్ఞుడు తన రాజకీయ ప్రస్థానంలో కొత్త మలుపు తీసుకోవడం, ప్రస్తుత రాజకీయ సమీకరణాల్లో వ్యూహాత్మక పునర్ వ్యవస్థీకరణకు సంకేతంగా పరిగణించవచ్చు. ఈ పరిణామం వల్ల భారాసకు కలిగే ప్రయోజనాలు, కాంగ్రెస్‌పై పడే ప్రభావం, అలాగే జీవన్ రెడ్డి భవిష్యత్తు రాజకీయ దిశపై సమగ్ర విశ్లేషణ అవసరం.

జీవన్ రెడ్డి రాజకీయ ప్రస్థానం గ్రామస్థాయి కార్యకర్తగా ప్రారంభమై, రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగిన ప్రయాణం. జగిత్యాల, ధర్మపురి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆయనకు ఉన్న వ్యక్తిగత ఆధారం, కేడర్‌తో ఉన్న అనుబంధం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. రైతు సమస్యలు, సాగునీటి ప్రాజెక్టులు, ప్రాంతీయ అసమానతలపై ఆయన చేసిన పోరాటం వల్ల గ్రామీణ వర్గాల్లో ఆయనకు విశ్వసనీయత పెరిగింది. ఈ నేపథ్యం ఆయనను కేవలం ఒక రాజకీయ నాయకుడిగానే కాకుండా, స్థానిక సమస్యలను అర్థం చేసుకునే నాయకుడిగా నిలబెట్టింది. అలాంటి నాయకుడు భారాసలో చేరడం ఆ పార్టీకి స్థానిక స్థాయిలో బలం చేకూర్చే అంశంగా మారుతుంది. భారాస ప్రస్తుతం అధికారాన్ని కోల్పోయిన తర్వాత పునర్వ్యవస్థీకరణ దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో అనుభవజ్ఞులైన నాయకులను పార్టీలో చేర్చుకోవడం ద్వారా సామాజిక, రాజకీయ ఆధారాన్ని విస్తరించుకోవాలని వ్యూహం అవలంబిస్తోంది. ఉత్తర తెలంగాణలో, ముఖ్యంగా జగిత్యాల, కరీంనగర్ ప్రాంతాల్లో తిరిగి పట్టు సాధించాలంటే స్థానికంగా ప్రభావవంతమైన నాయకత్వం అవసరం. ఈ కోణంలో జీవన్ రెడ్డి చేరిక భారాసకు వ్యూహాత్మక బలం. గత అన్నివిధాల ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే, కొన్ని నియోజకవర్గాల్లో ఓటు శాతం తేడాలు చాలా స్వల్పంగా ఉండటం గమనార్హం. అలాంటి పరిస్థితుల్లో వ్యక్తిగత ఓటు బ్యాంక్ ఉన్న నాయకుడి చేరిక పార్టీకి అదనపు లాభాన్ని అందించగలదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన బలమైన సీనియర్ నాయకత్వం భారాసలో పరిమితంగానే ఉందన్న అభిప్రాయం ఉంది. ఈ ఖాళీని భర్తీ చేసే అవకాశంగా జీవన్ రెడ్డి చేరికను చూడవచ్చు. తెలంగాణ రాజకీయాల్లో సామాజిక వర్గాల ప్రాతినిధ్యం కీలక పాత్ర పోషిస్తుంది. ప్రతి ప్రధాన వర్గానికి ప్రతినిధ్యం కల్పించడం ద్వారా పార్టీలు తమ ఓటు బ్యాంకును స్థిరపరచు కుంటాయి. ఈ నేపథ్యంలో జీవన్ రెడ్డి చేరిక ద్వారా ఆ వర్గానికి చెందిన ఓటర్లను ఆకర్షించే అవకాశాలు పెరుగుతాయి. ఇది వర్గ రాజకీయాల్లో సమతౌల్యం సాధించేందుకు భారాసకు సహాయ పడుతుంది. ఇక కాంగ్రెస్ పార్టీపై ఈ పరిణామం ప్రభావం కూడా గణనీయమే. ఒక సీనియర్ నాయకుడు పార్టీని వీడటం కేవలం ఓ వ్యక్తి నష్టం మాత్రమే కాదు, కేడర్‌లో విశ్వాస సంక్షోభానికి దారితీసే అవకాశం ఉంది. ముఖ్యంగా జగిత్యాల, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో కాంగ్రెస్‌కు ఇది ఒక వెనుకడుగు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ బలంగా నిలిచిన ప్రాంతాల్లో ఈ మార్పు ప్రభావం చూపే అవకాశముంది. కేడర్‌లో నిరుత్సాహం, నాయకత్వంపై సందేహాలు పెరిగే అవకాశం ఉండటంతో పార్టీకి సవాళ్లు ఎదురవుతాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ తన సంస్థాగత బలాన్ని తిరిగి సమీకరించు కోవాల్సిన అవసరం మరింత పెరుగుతుంది. జీవన్ రెడ్డి వ్యక్తిగత రాజకీయ భవిష్యత్తు విషయానికి వస్తే, ఈ నిర్ణయం ఒక వ్యూహాత్మక మార్పు అని చెప్పవచ్చు. కాంగ్రెస్‌లో తగిన ప్రాధాన్యం లభించలేదన్న భావన, భవిష్యత్ అవకాశాలపై అనిశ్చితి ఆయనను ఈ మార్పుకు ప్రేరేపించి ఉండవచ్చు. భారాసలో ఆయనకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్థాయి బాధ్యతలు కేసీఆర్ కట్టబెట్టారు. పార్టీ పునర్నిర్మాణ దశలో ఉన్నందున అనుభవజ్ఞులైన నాయకులకు కీలక బాధ్యతలు అప్పగించడం సహజం. ఈ క్రమంలో జీవన్ రెడ్డి పాత్ర ప్రాధాన్యం పొందే అవకాశం ఉంది. అయితే ఈ మార్పు సవాళ్లను కూడా తీసుకువస్తుంది. భారాసలో ఇప్పటికే ఆ ప్రాంతంలో బలమైన నాయకత్వం ఉంది. కొప్పుల ఈశ్వర్, రాజేశం గౌడ్, ఎలగందుల రమణ, విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే సంజయ్, మాజీ జెడ్పీ చైర్మన్ దావ వసంత వంటి నాయకులు స్థానికంగా పట్టు సాధించారు. ఈ నేపథ్యంలో కొత్తగా చేరిన జీవన్ రెడ్డి వారితో సమన్వయం సాధించడం అత్యంత కీలకం. స్థానిక స్థాయి నాయకత్వంలో సమతౌల్యం పాటిస్తూ, కేడర్‌ను కలుపుకొని ముందుకు సాగగలిగితేనే ఆయన తన స్థానాన్ని బలపరచు కోగలరు. ఒకవేళ అంతర్గత విభేదాలు పెరిగితే అది ఆయనకే కాకుండా పార్టీకి కూడా ప్రతికూలంగా మారే ప్రమాదం ఉంది.

**ఈ మార్పు సవాళ్లను కూడా తీసుకువస్తుంది. భారాసలో ఇప్పటికే ఆ ప్రాంతంలో బలమైన నాయకత్వం ఉంది. కొప్పుల ఈశ్వర్, రాజేశం గౌడ్, ఎలగందుల రమణ, విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే సంజయ్, మాజీ జెడ్పీ చైర్మన్ దావ వసంత వంటి నాయకులు స్థానికంగా పట్టు సాధించారు. ఈ నేపథ్యంలో కొత్తగా చేరిన జీవన్ రెడ్డి వారితో సమన్వయం సాధించడం అత్యంత కీలకం. స్థానిక స్థాయి నాయకత్వంలో సమతౌల్యం పాటిస్తూ, కేడర్‌ను కలుపుకొని ముందుకు సాగగలిగితేనే ఆయన తన స్థానాన్ని బలపరచు కోగలరు. ఒకవేళ అంతర్గత విభేదాలు పెరిగితే అది ఆయనకే కాకుండా పార్టీకి కూడా ప్రతికూలంగా మారే ప్రమాదం ఉంది.**

**రాజకీయాల్లో పార్టీ మార్పులు సాధారణమే అయినప్పటికీ, ప్రజలు నాయకుల నిర్ణయాలను విమర్శాత్మకంగా పరిశీలిస్తారు. సిద్ధాంత పరమైన స్థిరత్వం, ప్రజా ప్రయోజనాల పట్ల కట్టుబాటు వంటి అంశాలపై ప్రశ్నలు తలెత్తుతాయి. జీవన్ రెడ్డి తన నిర్ణయాన్ని ప్రజలకు సమర్థించు కోవాల్సిన అవసరం ఉంది. ఆయన గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవలు ఈ విషయంలో కొంత వరకు మద్దతు ఇవ్వగలవు. అయితే దీర్ఘకాలంలో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే తన పనితీరుతోనే నమ్మకం కల్పించాలి.**





సంగనబట్ల
9440595494


ప్రజల దృష్టిలో ఈ మార్పు ఎలా స్వీకరించబడుతుందన్నది కూడా ముఖ్యమైన అంశం. రాజకీయాల్లో పార్టీ మార్పులు సాధారణమే అయినప్పటికీ, ప్రజలు నాయకుల నిర్ణయాలను విమర్శాత్మకంగా పరిశీలిస్తారు. సిద్ధాంత పరమైన స్థిరత్వం, ప్రజా ప్రయోజనాల పట్ల కట్టుబాటు వంటి అంశాలపై ప్రశ్నలు తలెత్తుతాయి. జీవన్ రెడ్డి తన నిర్ణయాన్ని ప్రజలకు సమర్థించు కోవాల్సిన అవసరం ఉంది. ఆయన గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవలు ఈ విషయంలో కొంతవరకు మద్దతు ఇవ్వగలవు. అయితే దీర్ఘకాలంలో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే తన పనితీరుతోనే నమ్మకం కల్పించాలి. భారాస దృష్టిలో ఈ చేరికను ఒక వ్యూహాత్మక అవకాశంగా మలచు కోవడం అత్యంత ముఖ్యం. కేవలం ఒక నాయకుడిని పార్టీలో చేర్చుకోవడం సరిపోదు; ఆయన ద్వారా కొత్త సామాజిక వర్గాలను ఆకర్షించడం, స్థానిక స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడం, కేడర్‌ను చైతన్య పరచడం వంటి అంశాల్లో స్పష్టమైన కార్యాచరణ అవసరం. ముఖ్యంగా రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, ప్రాంతాలవారీగా వ్యూహాలు రూపొందించుకోవాలి. జీవన్ రెడ్డి వంటి అనుభవజ్ఞుల పాత్ర ఈ క్రమంలో కీలకమవుతుంది. జీవన్ రెడ్డి భారాసలో చేరిక తెలంగాణ రాజకీయాల్లో ఒక ప్రాముఖ్యమైన మలుపు. ఇది తక్షణ రాజకీయ లాభాలకు మాత్రమే కాకుం డా, దీర్ఘకాలిక రాజకీయ సమీకరణాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. భారాసకు ఇది పునరుత్థాన దిశలో ఒక అడుగు కాగా, కాంగ్రెస్‌కు ఇది ఒక హెచ్చరిక. జీవన్ రెడ్డి వ్యక్తిగతంగా ఈ మార్పును ఎంత సమర్థంగా వినియోగించు కుంటారన్నదే ఆయన భవిష్యత్తును నిర్ణయిస్తుంది. సమన్వయం, వ్యూహాత్మక ఆలోచన, ప్రజా అనుసంధానం—ఈ మూడు అంశాలు ఆయన రాజకీయ ప్రస్థానాన్ని నిర్దేశించే కీలక కారకాలుగా నిలుస్తాయి. తెలంగాణ రాజకీయాల్లో మారుతున్న సమీకరణాల మధ్య, ఈ చేరిక ఒక పరీక్షగా కూడా భావించవచ్చు; ఫలితాలు రాబోయే కాలంలో స్పష్టమవుతాయి.

# భూమికి ఊపిరాడటం లేదు

మానవ చరిత్రలో మనం అత్యంత సంపన్నమైన కాలంలో ఉన్నామని సంబరపడుతున్నాం. కానీ, అదే సమయంలో మనం అత్యంత ప్రమాదకరమైన శిథిలాల మీద నిలబడి ఉన్నామన్న నిజాన్ని విస్మరిస్తున్నాం. ఏప్రిల్ 22 – ధరిత్రి దినోత్సవం. ఇది కేవలం పచ్చని చెట్ల ఫోటోలు షేర్ చేయడానికో, ఉపన్యాసాలు దంచడానికో పరిమితం కాకూడదు. పకృతిపై మనం సాగిస్తున్న 'నిశ్శబ్ద యుద్ధం' గురించి ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన సమయమిది. నిన్నటి వరకు మనం ప్రకృతిని 'వనరు'గా మాత్రమే చూశాం. కానీ నేడు అది 'బాధితురాలు'గా మారిపోయింది. అడవుల నరికివేత, అపరిమితమైన మైనింగ్, పారిశ్రామిక వ్యర్థాల విషకౌగిలిలో భూమి ఊపిరి సలపక విలవిలలాడుతోంది. సిమెంట్ అడవుల కోసం పచ్చని ప్రాణ వాయువుని ఇచ్చే అడవులను బలిపీఠం ఎక్కిస్తున్నాం. కొండలను పిండి చేసి, భూమి గర్భాన్ని తోడేసి మనం నిర్మిస్తున్న భవంతులు.. ప్రకృతి ప్రళయాల ముందు పేకమేడలని ఉత్తరాఖండ్ నుండి నేటి అకాల వర్షాల వరకు నిరూపిస్తూనే ఉన్నాయి.

ప్రస్తుత సమాజం 'వాడి పారేసే' సంస్కృతికి బానిస అయింది. మనం వాడి పారేస్తున్న ప్లాస్టిక్ భూమి పొరల్లోకి చొచ్చుకుపోయి, నేలతల్లి సారాన్ని హరిస్తోంది. సముద్ర గర్భంలో తిమింగలాల కడుపులో ప్లాస్టిక్ వ్యర్థాలు దొరుకుతున్నాయంటే, మన విధ్వంసం ఎంత లోతుగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్లాస్టిక్ రహిత భూమి వైపు అడుగులు వేయడం ఇప్పుడు మనకు ఇష్టం కాదు, అది మన మనుగడకు సంబంధించిన 'అవసరం' అనేది గుర్తించాలి. గ్లోబల్ వార్మింగ్ అనేది ఇప్పుడు కేవలం పుస్తకాల్లోని పదం కాదు. అడవుల్లో కార్చిచ్చు, ఎడారిలా మారుతున్న సాగు భూములు, కరిగిపోతున్న హిమానీనదాలు మన కళ్ల ముందే ఉన్నాయి. ఉష్ణోగ్రతలు ఒక్క డిగ్రీ పెరిగినా, కోట్లాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యే ప్రమాదం ఉంది. ప్రకృతి సమతుల్యతను దెబ్బతీస్తే, ఆ ప్రకృతి తిరగబడితే ఏ మానవ సాంకేతికత కూడా మనల్ని కాపాడలేదు అనేది సత్యం. అందుకే మనం భూమిని కాపాడటం అంటే భూమికి ఉపకారం చేయడం కాదు, మనల్ని మనం కాపాడుకోవడం. ప్రతి ఇంటిలో వాన నీటి సంరక్షణ, రసాయన ఎరువుల వాడకం తగ్గించడం, శిలాజ ఇంధనాల (పెట్రోల్, డీజిల్) పై ఆధారపడటం తగ్గించి సౌర శక్తి వైపు మళ్లడం వంటివి తక్షణమే జరగాలి. పర్యావరణ స్పృహ అనేది పాఠశాల సిలబస్‌లో మాత్రమే కాదు, ప్రతి వ్యక్తి జీవనశైలిలో భాగం కావాలి.

భూమి మనకు సర్వస్వాన్ని ఇస్తోంది. ప్రతిగా మనం ఇస్తున్నది కాలుష్యాన్ని, విధ్వంసాన్ని మాత్రమే. మన ముందున్నది తక్కువ సమయం. ఈ ధరిత్రి దినోత్సవం రోజున ప్రకృతిని రక్షించుకుంటామని చేసే ప్రతిజ్ఞ, ఆచరణలోకి మారాలి. లేదంటే, రాబోయే తరాలకు మనం ఇచ్చే వారసత్వం.. ఎండిపోయిన నదులు, విషతుల్యమైన గాలి, నిస్సారమైన భూమి మాత్రమే అవుతుంది. ప్రకృతిని ప్రేమిద్దాం.. భూమిని రక్షించుకుందాం..!



కస్తూరి
సహజ వనరుల పరిరక్షణ వేదిక
తెలంగాణ రాష్ట్రం



# జాతీయం- అంతర్జాతీయం



## రెండు నౌకలను స్వాధీనం చేసుకున్న ఇరాన్

**అందులో ఒకటి భారత్‌కు వెడుతున్నది, మరొకటి ప్రపంచంలో అతిపెద్ద షిప్పింగ్ కంపెనీ ఎంఎస్‌సికి చెందినది**

**వుదయం డెస్క్, ఏప్రిల్ 22:**



యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే కాల్పుల విరమణను ప్రకటించినప్పటికీ, ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో హొర్ముజ్ జలసంధిలో ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) రెండు నౌకలను స్వాధీనం చేసుకుంది.

ఒక ప్రకటనలో, ఐఆర్‌జిసి నౌకాదళం రెండు నౌకలఎంఎస్‌సి ఫ్రాన్సిస్కా,ఎపామినొండస్ ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపింది. ఈ నౌకలు సముద్ర భద్రతకు ముప్పు కలిగించాయని, అవసరమైన అనుమతులు లేకుండా నడిచాయని, అలాగే నావిగేషన్ వ్యవస్థలను తారుమారు చేశాయని ఐఆర్‌జిసి ఆరోపించింది. ఆ నౌకలను ఇరాన్ తీరం వైపు మళ్లించినట్లు అది పేర్కొంది. హొర్ముజ్ జలసంధిలో శాంతిభద్రతలకు భంగం కలిగించడం అంటే మా రెడ్ లైన్ (సరిహద్దు పరిమితి) ను దాటడమే, అని ఐఆర్‌జిసిపేర్కొంది. ఫార్స్, తస్నిమ్ వంటి పాక్షికఅధికారిక ఇరాన్ వార్తా సంస్థలు, యుఫోరియా అనే గ్రీకు యాజమాన్యానికి చెందిన మూడవ నౌకను కూడా దళాలు లక్ష్యంగా చేసుకున్నాయని, ప్రస్తుతం అది ఇరాన్ తీరప్రాంతంలో చిక్కుకుపోయిందని పేర్కొన్నాయి.

ఈ ప్రాంతంలో కాల్పుల విరమణను పొడిగిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించిన కేవలం ఒక్క రోజు తర్వాతే ఈ పరిణామాలు చోటుచేసుకోవడం విశేషం.

వ్యూహాత్మక జలమార్గాన్ని దాటేందుకు ఆ నౌకలు యత్నించడాన్ని ఉల్లంఘనలుగా ఐఆర్‌జిసి అభివర్ణించింది.

ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ నేవీ (ఐఆర్‌జిసి ఎన్) ఆ రెండు నౌకల గురించి ప్రకటన చేయడానికి ముందే, ఒమన్‌కు పశ్చిమాన 8 నుండి 15 నాటికల్ మైళ్ల దూరంలో చోటు చేసుకున్న రెండు వేర్వేరు ఘటనలు, బహుశా ఎంఎస్‌సి ఫ్రాన్సెస్కా, ఎపమినోడ్స్ నౌకలకు సంబంధించినవై ఉండవచ్చని భావిస్తున్నట్లు యునైటెడ్ కింగ్‌డమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ (యుకెఎంటిఒ) కేంద్రం ఈ రోజు ఉదయం తెలిపింది.

మెరైన్ ట్రాఫిక్ సమాచారం ప్రకారం, పనామా జెండా కింద ప్రయాణిస్తున్న ఎంఎస్‌సి ఫ్రాన్సెస్కా అనే కంటైనర్ నౌక, చివరిసారిగా ఒమన్ గల్ఫ్‌లో కనిపించింది; అది అతి తక్కువ కదలికతో లంగరు వేసి ఉన్నట్లు నమోదైంది. లైబీరియా జెండా కలిగిన మరో నౌక ఎపమినోడస్ కూడా అదే ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు . అది కూడా"నిలిచిపోయినట్లు పేర్కొన్నారు.

అంతకుముందు, హొర్ముజ్ జలసంధిలో రెండు నౌకలపై కాల్పులు జరిగినట్లు యునైటెడ్ కింగ్‌డమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ (యుకెఎంటిఒ) కేంద్రం తెలిపింది; అయితే, ఆ నౌకల వివరాలను మాత్రం అది వెల్లడించలేదు.

జలసంధిలో ఇస్లామిక్ రిపబ్లిక్ విధించిన నిబంధనలకు వ్యతిరేకంగా ఎలాంటి చర్యలు చేపట్టవద్దని, అలాగే ఆ జలమార్గం గుండా సురక్షిత ప్రయాణానికి విరుద్ధమైన కార్యకలాపాలు చేపట్టవద్దని గార్డ్స్ హెచ్చరించింది.

శాంతికాలంలో ప్రపంచ చమురు, గ్యాస్ ఎగుమతుల్లో ఐదవ వంతుతో పాటు ఇతర కీలక వస్తువుల రవాణాకు మార్గమైన హొర్ముజ్ మార్గం ద్వారా గల్ఫ్‌లోకి ప్రవేశించడానికి లేదా బయటకు వెళ్లడానికి నౌకలు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని తెహ్రాన్ పేర్కొంది.

## హొర్ముజ్ దౌత్యంలో భారత్ పాత్ర పోషించవచ్చు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 (వుదయం) :**



పశ్చిమాసియా సంక్షోభం సహా ప్రపంచ ఘర్షణల పరిష్కారంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారత్ ఎప్పుడూ సమతులమై దౌత్య విధానాన్ని అనుసరించిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బుధవారం పేర్కొన్నారు.

బెర్లిన్‌లోని భారతీయ రాయబార కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ, భారత్ ఎప్పుడూ శాంతి కోసం కృషి చేసిందని, అయితే ఫలితాలు సమయం, ప్రపంచ పరిస్థితులపై ఆధారపడి ఉన్నాయని ఆయన అన్నారు.

భారత్ ప్రయత్నించింది. కానీ ప్రతి దానికీ దాని సమయం ఉంటుంది. రేపు, భారతదేశం ఇందులో తన పాత్ర పోషించి, విజయాన్ని కూడా సాధించే సమయం రావడం సాధ్యమే. ఈ అవకాశాన్ని మనం కొట్టిపారేయలేం అని ఆయన అన్నారు. యుద్ధాన్ని నిలిపివేయవలసిందిగా ప్రధాని ఇరు పక్షాలకూ అప్పీల్ చేశారు. దౌత్యపరమైన అంశాలకు సంబంధించి మన ప్రధానికి సమతులమైన వైఖరి ఉందని రక్షణ మంత్రి అన్నారు.

ప్రధాన సంఘర్షణలలో చిక్కుకున్న దేశాల నాయకులతో ప్రధానమంత్రి స్వయంగా సంప్రదింపులు జరిపారని పేర్కొంటూ, "ఆయన రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడిని కలిసినప్పుడు ఈ విషయంపై చర్చించారు. ఆయన ట్రంప్‌ను కలిసినప్పుడు కూడా, దీనిపై చర్చించి, ఒక పరిష్కారం కనుగొనాలని చెప్పారు, సింగ్ పేర్కొన్నారు.


ప్రపంచ భౌగోళిక రాజకీయాలలో భారత దేశ స్థానాన్ని మరింతగా పట్టి చూపుతూ, సింగ్ భారత దౌత్యనీతిని ప్రశంసించారు. ఆయన ప్రకారం, భారత నౌకలు హొర్ముజ్ జలసంధి గుండా వెళ్ళడానికి ఈ దౌత్యనీతి సహాయపడింది.

భారతదేశం ముందుకు సాగుతున్న తీరును మీరు చూసే ఉంటారు, హొర్ముజ్ జలసంధిలో ఏ దేశానికి చెందిన ఓడ కూడా ప్రయాణించలేకపోయింది. ఒకవేళ ఎవరైనా తమ 78 ఓడలతో వెళ్లగలిగారంటే, అది భారతదేశమే. అమెరికా భారతదేశాన్ని తన శత్రువుగా భావిస్తోందని గానీ, ఇరాన్ కూడా భారతదేశాన్ని తన శత్రువుగా భావిస్తోందనో కాదు. ఇది భారతదేశం అనుసరిస్తున్న చాలా సమతుల్య వైఖరి, అని ఆయన అన్నారు.

అంతకుముందు, సభను ఉద్దేశించి మాట్లాడుతూ, జర్మనీలో నా మొట్టమొదటి పర్యటన ఇది. జర్మనీ రక్షణ మంత్రి బోరిస్ పిస్టోరియస్ ఆహ్వానం మేరకు నేను ఇక్కడికి వచ్చాను. ఇది ఒక గొప్ప విజయమని నేను నమ్ముతున్నాను;. కాలక్రమేణా భారత్‌జర్మనీల మధ్య సంబంధాలు క్రమంగా బలపడ్డాయి, అని రక్షణ మంత్రి అన్నారు.

## భారత్ నౌక స్వాధీనాన్ని సమర్థించుకున్న ఐఆర్‌జిసి

**వుదయం డెస్క్, ఏప్రిల్ 22 :**



హొర్ముజ్ జలసంధిలో భారతదేశానికి వస్తున్న ఒక సరుకు రవాణా నౌకను స్వాధీనం చేసుకున్న తన నిర్ణయాన్ని ఇరాన్ సమర్థించుకుంది. ఆరోపిత సముద్ర నిబంధనల ఉల్లంఘనల కారణంగానే ఈ చర్య తీసుకున్నట్లు ప్రభుత్వ ప్రసార సంస్థ ప్రెస్ టీవీ తెలిపింది. గుజరాత్‌కు వెళ్తున్న ఈ నౌక, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) నౌకాదళం అడ్డగించిన రెండు నౌకలలో ఒకటి. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న తరుణంలో, వాణిజ్య నౌకలకు సంబంధించి ఇటీవల జరిగిన వరుస ఘటనల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఒక కీలకమైన ప్రపంచ వాణిజ్య మార్గంలో భద్రతపై ఇది కొత్త ఆందోళనలను రేకెత్తిస్తోంది.

**ఉల్లంఘనలను పేర్కొన్న ఇరాన్**

ప్రెస్ టీవీ కథనం ప్రకారం, సముద్ర నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకు, నావికా దళాలు జారీ చేసిన సూచనలను విస్మరించినందుకు ఆ నౌకలను అదుపులోకి తీసుకున్నట్లు ఇరాన్ అధికారులు తెలిపారు. వ్యూహాత్మకంగా సున్నితమైన ఈ జలసంధిలో భద్రత, శాంతిభద్రతలను నిర్ధారించడమే తమ చర్య లక్ష్యమని ఐఆర్‌జిసి స్పష్టం చేసింది.

సముద్ర స్థిరత్వానికి ముప్పుగా భావించే ఏ కార్యకలాపాన్నైనా కఠినంగా ఎదుర్కొంటామని అధికారులు పునరుద్ఘాటించారు. ఈ జలమార్గం ఒక కీలకమైన ప్రాంతమని, ఇక్కడ అమలు విషయంలో రాజీ పడలేమని వారు పేర్కొన్నారు. తదుపరి పరిశీలన కోసం ఆ నౌకలను ఇరాన్ జలాల వైపు తరలించారు.

**భారతదేశ సంబంధిత ఆందోళనలు**

స్వాధీనం చేసుకున్న నౌకలలో ఒకటి గుజరాత్‌కు వెళుతున్నట్లు సమాచారం. ఇది భారతదేశ సంబంధిత వాణిజ్యం, సరఫరా గొలుసులపై పడగల సంభావ్య ప్రభావాలను సూచిస్తోంది. హొర్ముజ్ జలసంధి ప్రపంచ చమురు రవాణా, వాణిజ్య రవాణాలో గణనీయమైన వాటాను నిర్వహిస్తుంది, కనుక, ఇక్కడ ఏ చిన్న అంతరాయం కలిగినా అది అంతర్జాతీయ ఆందోళనకు దారితీస్తుంది.

షిప్పింగ్ డేటా ప్రకారం, ఎపామినోండస్ దుబాయ్‌లోని జెబెల్ అలీ నుండి బయలుదేరి గుజరాత్ వైపు వెళ్తోంది. ఈ సంఘటన వల్ల భారతదేశంతో ముడిపడి ఉన్న వాణిజ్య మార్గాలకు ప్రత్యక్షంగా ముప్పు వాటిల్లుతుందని స్పష్టమవుతోంది.

అందువల్ల, ఈ పట్టుబడటం అనేది అమెరికాఇరాన్ మధ్య ఉన్న తక్షణ ఉద్రిక్తతలకు అతీతంగా, భారతదేశంతో ముడిపడి ఉన్న ప్రాంతీయ షిప్పింగ్ ప్రవాహాలు, సరుకు రవాణాపై విస్తృతమైన ప్రభావాలను సూచిస్తుంది.

ఇరాన్, ఒమన్ తీరాల సమీపంలో నౌకలను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిగినట్లు వచ్చిన నివేదికల నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇది షిప్పింగ్ ఆపరేటర్లకు అనిశ్చితిని మరింత పెంచుతోంది. అమెరికాతో దౌత్య సంబంధాలు స్తంభించిపోయిన తరుణంలో తెహ్రాన్ మరింత దృఢమైన వైఖరిని అవలంబిస్తోందని ఈ చర్య సూచిస్తోందని విశ్లేషకులు అంటున్నారు.

## ఐపాక్ విచారణలో జోక్యం : మమతపై సుప్రీం ఆగ్రహం

**ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేశారని వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 (వుదయం) :**



ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టొరేట్ ఐపాక్‌పై చేస్తున్న దర్యాప్తులో జోక్యం చేసుకున్నందుకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని సుప్రీం కోర్టు బుధవారం తీవ్రంగా మందలించింది. ఆమె చర్యలు ప్రజాస్వామ్యాన్నిప్రమాదంలో పడేశాయని వ్యాఖ్యానించింది.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, రాష్ట్ర పోలీసు అధికారులు ఐపాక్ కార్యాలయంలో సోదాలను ఆటంకపరిచారని ఆరోపిస్తూ ఈడీ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను జస్టిస్ పికె మిశ్రా, ఎన్‌వి అంజారియాలతో కూడిన ధర్మాసనం విచారించింది.తృణమూల్ కాంగ్రెస్ రాజకీయ కన్సల్టెన్సీ సంస్థగా ఐపాక్ పని చేస్తోంది.

ఇది రాష్ట్ర కేంద్ర వివాదం కాదు. ముఖ్యమంత్రి అయిన ఒక వ్యక్తి జరుగుతున్న విచారణ మధ్యలో జోక్యం చేసుకుని, ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేసిన కేసు ఇదని కోర్టు పేర్కొంది.

మీరు మమ్మల్ని సీర్వాయి, అంబేద్కర్ రచనలను అధ్యయనం చేసేలా చేశారు. కానీ, ఈ దేశంలో ఒక సిట్టింగ్ ముఖ్యమంత్రి, ఒక దర్యాప్తు జరుగుతుండగానే స్వయంగా కార్యాలయానికి వెళ్లే పరిస్థితి ఏదో ఒకనాడు వస్తుందని వారిలో ఎవరూ ఊహించి ఉండరు, అని న్యాయస్థానం వ్యాఖ్యానించింది.


మాల్దాలో న్యాయాధికారులను ముట్టడించిన విషయాన్ని కూడా న్యాయస్థానం ప్రస్తావించింది. ఇది ఒక అసాధారణ పరిస్థితి. ఎఫ్‌ఐఆర్ విచారణలో ఉన్న మరో ధర్మాసనం ఎదుట ఉండగా, పలువురు న్యాయాధికారులను బందీలుగా ఉంచిన పరిస్థితిని మేము గమనించాము అని కోర్టు పేర్కొంది.

**ఈ కేసు ఏమిటి?**

మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా, అనూప్ మాజీ నేతృత్వంలో నడుస్తోందని ఆరోపణలు ఎదుర్కొంటున్న బొగ్గు స్మగ్లింగ్ సిండికేట్‌పై జనవరిలో పశ్చిమ బెంగాల్, ఢిల్లీ వ్యాప్తంగా 10 ప్రాంగణాల్లో ఈడీ ఏకకాలంలో సోదాలు ప్రారంభించింది. ఈ సోదాలలో రాజకీయ కన్సల్టెన్సీ సంస్థ ఐప్యాక్ కార్యాలయం, టీఎంసీకి కీలక వ్యూహకర్త అయిన దాని అధిపతి ప్రతీక్ జైన్ నివాసం కూడా ఉన్నాయి. ఈడీ ప్రతీక్ నివాసంలో సోదాలు నిర్వహిస్తుండగా, మమతా బెనర్జీ భద్రతా సిబ్బందితో కలిసి అకస్మాత్తుగా అక్కడికి రావడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆమె భౌతిక పత్రాలు, ఎలక్ట్రానిక్ సాక్ష్యాలను తీసుకెళ్లి, న్యాయ ప్రక్రియకు ఆటంకం కలిగించారని దర్యాప్తు సంస్థ ఆరోపించింది.

ఆ పత్రాలు, డేటా తన రాజకీయ పార్టీకి సంబంధించినవని బెనర్జీ వాదించారు. తనను, తృణమూల్ కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకుని ఏజెన్సీ ఈ దాడులు చేస్తోందని ఆమె ఆరోపించారు. ఈ దాడులను రాజకీయ కక్ష సాధింపు చర్యగా ఆమె తీవ్రంగా ఖండించారు. అంతేకాకుండా, కోల్‌కతాలో ఒక భారీ రాజకీయ ర్యాలీకి నాయకత్వం వహించారు. ఈ సోదాలు పూర్తిగా సాక్ష్యాధారితమైనవి అని, ఏ రాజకీయ సంస్థను గానీ, పార్టీ కార్యాలయాన్ని గానీ లక్ష్యంగా చేసుకోలేదని ఏజెన్సీ స్పష్టం చేసింది. కోల్‌కతాలో తమ దాడులను అడ్డుకున్నారనే ఆరోపణలపై బెనర్జీ, సీనియర్ పోలీసు అధికారులు, ఇతరుల పాత్రపై సీబీఐ విచారణ కోరుతూ కలకత్తా హైకోర్టులో తక్షణ ఉపశమనం పొందడంలో విఫలమైన ఈడీ, సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

## ఆన్‌లైన్ గేమర్లకు అలర్ట్.. కేంద్రం కీలక ఉత్తర్వులు



**వుదయం డెస్క్:** ఆన్‌లైన్ గేమింగ్ రంగాన్ని క్రమబద్ధీకరించే లక్ష్యంతో రూపొందించిన 'ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్, 2025' నిబంధనలను కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసింది. ఈ నిబంధనలు మే 1 నుండి అమలులోకి రానున్నాయి. ఆన్‌లైన్ సోషల్ గేమ్స్ ఆడేవారు లేదా నిర్వహించేవారు రిజిస్ట్రేషన్ చేసుకోవడాన్ని ప్రభుత్వం స్వచ్ఛందంగా ఉంచింది. అంటే ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా' నుంచి ముందస్తు అనుమతి లేకుండానే ఈ గేమ్‌లు నడపవచ్చని పేర్కొంది. అయితే, ఏదైనా గేమ్‌ను సమీక్షించే అధికారం అథారిటీకి ఉంటుంది.

**ఆన్ లైన్ గేమింగ్ అథారిటీ ఏర్పాటు:**

ఈ పరిణామాల నేపథ్యంలో ఆన్ లైన్ గేమింగ్ అథారిటీ ఏర్పాటు చేస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. 'ఆన్ లైన్ గేమింగ్ అథా[illegible]' పేరుతో ఆరుగురు అధికారులతో [illegible] చేస్తూ ఇవాళ కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ గెజిట్ విడుదల చేసింది. ఈ అథారిటీకి చైర్మన్ గా కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ అదనపు కార్యదర్శి, ఎక్స్ అఫిషియో సభ్యులుగా హోంశాఖ సంయుక్త కార్యదర్శి, ఆర్థిక వ్యవహారాల సంయుక్త కార్యదర్శి, సమాచార, ప్రసార శాఖ సంయుక్త కార్యదర్శి, యువజన, క్రీడల మంత్రిత్వ సంయుక్త కార్యదర్శి, న్యాయ శాఖ సంయుక్త కార్యదర్శిలను నియమించింది.

## తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లలో రూ. 1,000 కోట్లకు పైగా స్వాధీనం

**వుదయం డెస్క్, ఏప్రిల్ 22 :**

తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు, ఉప ఎన్నికలకు సంబంధించి రూ. 1,000 కోట్ల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) బుధవారం తెలిపింది. ఇది ప్రలోభాలపై చేపట్టిన భారీ ఉక్కు చర్యలను స్పష్టం చేస్తోంది. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా చూసేందుకు అమలు ఏజెన్సీలు పర్యవేక్షణను ముమ్మరం చేశాయని, ఈ క్రమంలో భారీ మొత్తంలో నగదు, మద్యం, మత్తుపదార్థాలు, విలువైన లోహాలు, ఉచిత వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఎన్నికల సంఘం పేర్కొంది. పోలింగ్ సమయంలో కఠినమైన నిఘా, వేగవంతమైన ప్రతిస్పందన యంత్రాంగాల ద్వారా ఎన్నికల అవకతవకలను అరికట్టడానికి కమిషన్ ప్రయత్నిస్తున్న తీరును ఈ పరిణామం స్పష్టం చేస్తోంది.

**రూ. 1,000 కోట్లు దాటిన స్వాధీనాలు**

ఇసిఐ గణాంకాల ప్రకారం, ఏప్రిల్ 22, 2026 నాటికి మొత్తం స్వాధీనాల విలువ రూ. 1,072.13 కోట్లుగా నమోదైంది. ఇందులో తమిళనాడు వాటా రూ. 599.24 కోట్లు కాగా, పశ్చిమ బెంగాల్ వాటా రూ. 472.89 కోట్లుగా ఉంది. స్వాధీనం చేసుకున్న వస్తువులలో రూ. 127.67 కోట్ల నగదుతో పాటు, మద్యం, మాదక ద్రవ్యాలు, విలువైన లోహాలు. ఓటర్లను ప్రభావితం చేయడానికి తరచుగా వినియోగించే ఇతర ప్రలోభాలు భారీ పరిమాణంలో ఉన్నాయి. ఫిబ్రవరి చివరిలో తమ 'ఎన్నికల స్వాధీనాల నిర్వహణ వ్యవస్థ' అమల్లోకి వచ్చినప్పటి నుండి, నిఘా, అమలు చర్యలు ముమ్మరం కావడాన్ని ఈ గణాంకాలు ప్రతిబింబిస్తున్నాయని కమిషన్ పేర్కొంది.

**కట్టుదిట్టమైన అమలు**

పర్యవేక్షణను పటిష్టం చేయడానికి, రెండు రాష్ట్రాల్లో 5,000కు పైగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను, 5,300కు పైగా స్థిర నిఘా బృందాలను మోహరించారు. ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం, ఫిర్యాదులను 100 నిమిషాల్లోగా పరిష్కరించేలా చూడటం ఈ బృందాల బాధ్యత.

ఎన్నికలు హింసారహితంగా, బెదిరింపులు లేకుండా, ప్రలోభాలు లేకుండా జరగాలన్న తన ఆదేశాన్ని కమిషన్ పునరుద్ఘాటించింది. అదే సమయంలో, తనిఖీల సమయంలో సాధారణ పౌరులకు అసౌకర్యం లేదా వేధింపులు కలగకుండా అమలు అధికారులు తప్పనిసరిగా చూసుకోవాలని అది నొక్కి చెప్పింది.

**ప్రజా నివేదనకు వీలు**

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలను ఈసీఐనెట్ ప్లాట్‌ఫామ్‌లోని సివిజిల్ మాడ్యూల్ ద్వారా నివేదించాలని ఈసీఐ పౌరులను, రాజకీయ పార్టీలను కోరింది. ఫిర్యాదులను స్వీకరించడానికి జిల్లా స్థాయి ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేశారు. కీలక రాష్ట్రాల్లో హోరాహోరీ పోరు జరుగుతున్న నేపథ్యంలో, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, సమగ్రతను కాపాడే విస్తృత ప్రయత్నంలో భాగంగానే ఈ చర్యలు తీసుకున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది.

## మలేగావ్ కేసు: 4రు నిందితుల విడుదల

**ముంబై, ఏప్రిల్ 22 (వుదయం) :**

2006 మాలేగావ్ పేలుడు కేసులో నిందితులుగా అభియోగాలు ఎదుర్కొంటున్న నలుగురిని బాంబే హైకోర్టు బుధవారం నిర్దోషులుగా విడుదల చేయడంతో పాటు, వారికి వ్యతిరేకంగా ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వును కూడా కొట్టివేసింది.

ప్రత్యేక కోర్టు ఉత్తర్వుకు వ్యతిరేకంగా నిందితులుగా ఉన్న రాజేంద్ర చౌదరి, ధన్ సింగ్, మనోహర్ రామ్ సింగ్ నర్వారియా, లోకేష్ శర్మలు దాఖలు చేసిన అప్పీళ్లను ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖర్, జస్టిస్ శ్యామ్ చందక్‌లతో కూడిన ధర్మాసనం అనుమతించింది. ఈ వివరణాత్మక ఉత్తర్వుల ప్రతిని తర్వాత అందుబాటులోకి రానుంది. ఆ నలుగురిపై హత్య, నేరపూరిత కుట్రకు పాల్పడినందుకు భారత శిక్షాస్మృతిలోని వివిధ సెక్షన్ల కింద, అలాగే కఠినమైన చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ) కింద కూడా అభియోగాలు మోపారు. 2006 సెప్టెంబర్ 8న, నాసిక్ జిల్లాలోని మాలేగావ్ పట్టణంలో నాలుగు బాంబులు పేలాయి. శుక్రవారం ప్రార్థనల అనంతరం హమీదియా మసీదు, బడా కబ్రిస్తాన్ ప్రాంగణాల్లో మూడు, ముషావరాత్ చౌక్‌లో నాలుగోది పేలడంతో 31 మంది ప్రాణాలు కోల్పోగా, 312 మంది గాయపడ్డారు. ఈ కేసును మొదట దర్యాప్తు చేసిన రాష్ట్ర ఉగ్రవాద నిరోధక దళం (ఏటీఎస్), ఈ కేసుకు సంబంధించి తొమ్మిది మంది ముస్లిం పురుషులను అరెస్టు చేసింది. ఆ తర్వాత ఈ కేసును స్వీకరించిన జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ), ఈ పేలుళ్లు మితవాద తీవ్రవాదుల పనేనని పేర్కొంటూ ఈ నలుగురు నిందితులను అరెస్టు చేసింది. ఒక ప్రత్యేక న్యాయస్థానం తొమ్మిది మంది ముస్లిం పురుషులను నిర్దోషులుగా విడుదల చేసింది.

## ఖర్గే వ్యాఖ్యలపై ఇసి నోటీసు జారీ

**వుదయం డెస్క్, ఏప్రిల్ 22:**



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని ఉగ్రవాదిగా అభివర్ణిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలను భారత ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. విస్తరిస్తున్న రాజకీయ వివాదం నడుమ, ఆ సంఘం ఖర్గేకు ఒక కఠిన హెచ్చరిక నోటీసును జారీ చేసింది. సదరు వ్యాఖ్యను తాము తీవ్రంగా పరిగణించినట్లు ఎన్నికల సంఘం పేర్కొంది, ఆ వ్యాఖ్యకు సంబంధించి ఖర్గేకు అధికారికంగా నోటీసు జారీ చేసింది.

**వివాదాస్పద వ్యాఖ్యపై ఈసీ నోటీసు జారీ**

మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ అధినేత చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నుంచి తీవ్ర ప్రతిస్పందనలు రావడం, ఎన్నికల సంఘం పరిశీలన చేపట్టడం వంటి పరిణామాల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.

ఈ నోటీసుపై ఖర్గే రాబోయే 24 గంటల్లోగా స్పందించాల్సి ఉంటుంది.

**ఖర్గే వ్యాఖ్య, వివరణ**

పత్రికా సమావేశం సందర్భంగా, తమిళనాడు ఎన్నికల కోసం ఎఐఎడిఎంకె, బీజేపీతో పొత్తు పెట్టుకోవడాన్ని ప్రశ్నిస్తూ, ఖర్గే ప్రధానమంత్రిని ఉద్దేశించి ఉగ్రవాది అనే పదాన్ని ఉపయోగించారు.

అన్నాదురై చిత్రాన్ని తమ కార్యాలయాల్లోనే పెట్టుకునే ఈ ఎఐఎడిఎంకెవారు, మోడీతో ఎలా చేతులు కలపగలరు? ఆయన ఒక ఉగ్రవాది. ఆయన పార్టీ సమానత్వం, న్యాయాన్ని విశ్వసించదు. వీరు వారితో చేరడం అంటే, వారు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నారని, అన్నాదురై, కామరాజ్, పెరియార్, కళైంజ్ఞర్, బాబా సాహెబ్ అంబేద్కర్ వంటి మహనీయుల సిద్ధాంతాలను బలహీనపరుస్తున్నారని అర్థం, అని ఆయన అన్నారు.

ఈ వ్యాఖ్యపై వివరణ ఇవ్వమని కోరినప్పుడు, ఖర్గే తన వైఖరిని స్పష్టం చేశారు. ఆయన (ప్రధాని మోడీ) ప్రజలను, రాజకీయ పార్టీలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఆయన ఒక ఉగ్రవాది అని నేను ఎప్పుడూ అనలేదు... నేను చెప్పదలచుకున్న విషయాన్ని స్పష్టం చేయాలనుకుంటున్నాను. అదేమిటంటే, మోడీ ఎప్పుడూ బెదిరిస్తుంటారు. ఇడి, ఐటి, సిబిఐ వంటి సంస్థలు ఆయన చేతుల్లో ఉన్నాయి. నియోజకవర్గాల పునర్విభజన అధికారాన్ని కూడా ఆయన తన చేతుల్లోకి తీసుకోవాలని చూస్తున్నారు. అందుకే, ఆ సందర్భంలో, ఆయన ప్రజలను, రాజకీయ పార్టీలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని నేను అన్నాను. ఆయన ఒక ఉగ్రవాది అని నేను ఎప్పుడూ చెప్పలేదు, అని ఆయన పేర్కొన్నారు.

**గట్టిగా తిప్పికొట్టిన బీజేపీ**

బీజేపీ తీవ్రంగా స్పందించింది. పార్టీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి కాంగ్రెస్‌ను ఒక అర్బన్ నక్సల్ పార్టీగా అభివర్ణించారు.

**పహల్గామ్ ఉగ్రదాడికి ఏడాది**

## ఉగ్రవాదంపై పోరాటానికి ప్రపంచ దేశాల మద్దతు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 (వుదయం) :**

పహల్గామ్ ఉగ్రదాడి జరిగి ఏడాది అయిన సందర్భంగా, ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు ఉగ్రవాదంపై భారత దేశం సాగిస్తున్న పోరాటానికి మద్దతు తెలిపాయి.

అమెరికా, యూరోపియన్ యూనియన్, బ్రిటన్, ఫ్రాన్స్, ఇజ్రాయెల్, ఆస్ట్రేలియా బాధితులకు నివాళులర్పించడమే కాక ఈ ఉగ్రవాద చర్యను తీవ్రంగా ఖండించాయి.

గత ఏడాది ఏప్రిల్ 22న, జమ్మూ కాశ్మీర్‌లో లష్కర్‌ఎతయ్యిబా అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్‌ఎఫ్)కు చెందిన ఉగ్రవాదులు కాల్పులకు తెగబడటంతో, ఇరవై ఆరుగురు పౌరులు మరణించారు. వీరిలో అత్యధికులు పర్యాటకులే .

ఇటీవలి సంవత్సరాలలో పౌరులపై జరిగిన అత్యంత ఘోరమైన దాడులలో ఒకటిగా ఈ దాడిని పరిగణిస్తున్నారు. దాడి చేసినవారు బాధితులను వారి మతం ఆధారంగా గుర్తించి లక్ష్యంగా చేసుకున్నారు.

ఆ తర్వాత భారతదేశం, పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై దాడి చేస్తూ ఆపరేషన్ సింధూర్ ను ప్రారంభించింది.

ఆపరేషన్ మహాదేవ్ కింద చేపట్టిన ఒక ఉగ్రవాద నిరోధక చర్యలో, ఈ దాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు హతమార్చాయి.

అమెరికా రాయబారి సెర్జియో గోర్ భారతదేశానికి వాషింగ్టన్ మద్దతును పునరుద్ఘాటించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో అమెరికా భారత ప్రజలతో నిలుస్తుంది, అని ఆయన అన్నారు.

యూరోపియన్ యూనియన్, దాని 27 సభ్య దేశాలు భారతదేశానికి తిరుగులేని మద్దతును పునరుద్ఘాటించాయి. ఏడాది క్రితం జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక బాధితుల స్మరణార్థం తాము భారత ప్రజలతో నిలబడతామని పేర్కొన్నాయి. ఉగ్రవాదాన్ని ఎన్నడూ సమర్థించలేమని కూడా ఈయూ స్పష్టం చేసింది.

భారతదేశంలోని ఆస్ట్రేలియా హై కమిషనర్ ఫిలిప్ గ్రీన్ మాట్లాడుతూ, ఒక సంవత్సరం గడిచిన సందర్భంగా, ప్రాణాలు కోల్పోయిన అమాయకులను స్మరించుకోవడానికి మేము మా భారతీయ మిత్రులు, సహోద్యోగులతో కలుస్తున్నాం, ఆస్ట్రేలియా అన్ని రూపాల్లోని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలుస్తుంది అని అన్నారు.

యూకే, ఫ్రాన్స్ కూడా ఇదే విధమైన వైఖరిని పునరుద్ఘాటించాయి.

పహల్గామ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రవాద దాడికి ఒక సంవత్సరం పూర్తయింది. యూకే అన్ని రూపాల్లోని ఉగ్రవాదాన్ని ఖండిస్తుంది అని బ్రిటిష్ హై కమిషన్ పేర్కొంది. భారతదేశం ఈయూ భాగస్వాములతో కలిసి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేసే ఉమ్మడి పోరాటానికి ఫ్రాన్స్ తన దృఢమైన నిబద్ధతను పునరుద్ఘాటించింది.

ఇజ్రాయెల్ కూడా, భారతదేశంతో తన భద్రతా సహకారాన్ని నొక్కి చెప్పింది. విదేశాంగ మంత్రి గిడియన్ సార్ మాట్లాడుతూ, ప్రాణాలు కోల్పోయిన అమాయకుల స్మృతిని మేం గౌరవిస్తాం. ఈ దుఃఖంలో వారి కుటుంబాలకు అండగా నిలుస్తాం, అని అన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి భారతదేశంతో సహకారాన్ని ఇజ్రాయెల్ మరింత బలోపేతం చేసుకుంటుందని ఆయన తెలిపారు.




# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ ఉమ్మడి జిల్లాల వార్తలు

## నాణ్యమైన రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**వర్షా కాలానికి ముందే పనులు పూర్తి చేయాలని ఆదేశం**
**ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చర్యలు**
**చింతపల్లి నుంచి ముత్తగూడెం వరకు 6 కోట్ల 50 లక్షల వ్యయంతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన**



**ఖమ్మం/ఏదులాపురం, ఏప్రిల్22( వుదయం బ్యూరో):** కట్టుదిట్టమైన పర్యవేక్షణతో నాణ్యమైన రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీలో బుధవారం చింతపల్లి నుంచి ముత్తగూడెం వరకు 6 కోట్ల 50 లక్షల వ్యయంతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేడు శంకుస్థాపన చేసిన బీటీ రోడ్డు నిర్మాణ పనులను రాబోయే వర్షాకాలానికి ముందే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పనులు నాణ్యతతో, నిర్దిష్ట కాల పట్టికలో పూర్తి చేయాలని, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు కూడా పర్యవేక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు.
ముత్తగూడెంకు గత కాలంలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్లు, లింకు రోడ్ల అభివృద్ధికి కలిపి రూ.16 కోట్ల 70 లక్షలు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధితో పాటు పేదల సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా నిర్లక్ష్యం ఉండదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఈ బీటీ రోడ్డు నిర్మాణం ప్రజలకు అత్యంత అవసరమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ చైర్పర్సన్ అనిత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్&బి ఎస్ఈ యాకోబు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ అభివృద్ధి పథంలో అగ్రగామి

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ, ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ప్రజా ప్రభుత్వ అండతో నియోజకవర్గ అభివృద్ధిని వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 58వ డివిజన్ పరిధిలో రూ.72 లక్షల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత రోడ్లు, డ్రైనేజీ మరియు రోడ్డు విస్తరణ పనులకు నగర మేయర్ గుండు సుధా రాణితో కలిసి శంకుస్థాపన చేశారు. పనులు నిర్ణీత గడువులో పూర్తి అయ్యేలా కాంట్రాక్టర్లు, అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.
ఇప్పటికే సుమారు 70-80 శాతం రోడ్డు పనులు పూర్తి అయ్యాయని, త్వరలో 100 శాతం అంతర్గత రోడ్లు మరియు సీసీ డ్రైనేజీ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఏ బి సి కేటగిరీల ప్రకారం అభివృద్ధి పనులు చేపడుతున్నామని వెల్లడించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల సహకారం కీలకమని, కొన్ని ప్రాంతాల్లో ప్రజల భాగస్వామ్యంతోనే పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని అన్నారు. అంబేద్కర్ విగ్రహం నుంచి వడ్డేపల్లి చర్చి వరకు రూ.18 కోట్లతో రోడ్డు విస్తరణ, జంక్షన్ల సుందరీకరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు ఈ పనులు దోహదం చేస్తాయని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇమ్మడి లోహిత, మాజీ కార్పొరేటర్ నాగరాజు, డివిజన్ అధ్యక్షులు సుధాకర్ నాయకులు సమ్మయ్య, నేహాల్, విజయ్, మేరీ, రవీందర్, భాస్కర్, లలితమ్మ, కవిత అధికారులు EE రవి కుమార్, DE లు రాజ్ కుమార్, సారంగం పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ డా. సత్య శారద




**వరంగల్ ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి):** వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం నిర్వహించిన ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా హాజరైన వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. భూమి మనకు ప్రసాదించిన సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం మన అందరి లక్ష్యమని, భవిష్యత్ తరాల మనుగడ సురక్షితంగా ఉండాలంటే పర్యావరణ సంరక్షణ అత్యవసరమని తెలిపారు. భూమిని పరిరక్షించడంలో పర్యావరణ సమతుల్యత కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. వనరుల సమర్థ వినియోగం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచవచ్చని చెప్పారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై పిపిటి ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా పక్షోత్సవాల పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) వైవి గణేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కనీసం 50 మొక్కలు నాటాలని సూచించారు. పుట్టినప్పటి నుండి ప్రతి సంవత్సరం ఒక మొక్క నాటుతూ వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందని చెప్పారు. తాను ఇప్పటివరకు నాటిన 25 మొక్కలు సురక్షితంగా పెరుగుతున్నాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ వైవి గణేష్, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా విద్యాధికారి రంగయ్య నాయుడు, అటవీ శాఖ అధికారులు, ఇతర జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో టోకెన్ విధానాన్ని అమలు చేయాలి

*** బడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**
**ఆర్టీసీ బస్ స్టాండ్ సందర్శన, ప్రయాణికులకు ఇబ్బంది కలగద్దు**
*** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ, ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) :** జనగామ మండలంలోని చౌడారం గ్రామ పంచాయతీ పరిధిలో గల (టీజీఎంఎస్, జూనియర్ కళాశాల) పీఎం శ్రీ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని కెమిస్ట్రీ, బయాలజీ ల్యాబ్, ఐటీ ల్యాబ్, టూరిజం అండ్ హాస్పిటాలిటీ ల్యాబ్, లైబ్రరీలను పరిశీలించి, ఏ ఏ పుస్తకాలు ఉన్నాయి అని లైబ్రేరియన్ ని అడిగి తెలుసుకున్నారు. అలాగే పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు ఖచ్చితంగా ఉండేలా చూడాలన్నారు. ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు.
బడి బాట కార్యక్రమాన్ని సమగ్రంగా, సమర్థవంతంగా నిర్వహించాలని, బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించే దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రతి మూడు నెలలకోసారి తాగునీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించాలని, విద్యార్థులకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించడం అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు. శుభ్రమైన నీరు.. ఆరోగ్యానికి ఆధారం అని తెలిపారు. అనంతరం జనగామ మండలంలోని చౌడారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో టోకెన్ల వారీగా జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించి, కేంద్ర నిర్వాహకులను, ఏఈఓను జిల్లా కలెక్టర్ అభినందించారు. తదనంతరం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టాండ్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించి, పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే బస్ స్టాండ్‌లో తాగునీటి సదుపాయాలను పరిశీలించి, అక్కడ అందిస్తున్న తాగునీటి నాణ్యతను స్వయంగా పరీక్షించేందుకు నీటిని తాగి, పరిశుభ్రత, నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. అదే విధంగా ప్రయాణికులు వేచి ఉండే సమయం తగ్గించేలా టికెట్లు వేగంగా జారీ చేయాలని,
ఆలస్యం లేకుండా బస్సులు నడిపి ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చాలని డ్రైవర్లు, కండక్టర్లకు సూచనలు ఇచ్చారు.
ప్రయాణికుల సౌకర్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## మత్తు దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి



**ములుగు, ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) :** మత్తుపదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు, యువతకు, విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి సంబంధిత అధికారులను ఆదేశించారు.
బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమాజానికి శాపంగా మారిన మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. యువత, విద్యార్థులు వ్యసనాల బారిన పడకుండా పోలీస్, ఎక్సైజ్ మరియు విద్యాశాఖలు ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. జిల్లాలో గంజాయి సాగు, విక్రయాలు, అక్రమ రవాణాకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యాసంస్థల పరిసరాల్లో డ్రగ్స్ విక్రయాలు జరగకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, గ్రామ, మండలస్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. సామాజిక ఆసుపత్రి లో ప్రత్యేకంగా డి అడిక్షన్ కేంద్రం అందుబాటులో ఉందని మత్తు పదార్థాలకు బానిసైన వారికి ప్రత్యేక వైద్య నిపుణులతో సైకాలజిస్ట్ లతో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీ కిషోర్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి సిద్ధార్థ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, డీఏఓ, డీసీఓ, కలెక్టరేట్ పర్యవేక్షకుడు మహేష్‌బాబు, ఎక్సైజ్ శాఖ అధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## అక్రిడిటేయేషన్ కార్డులు పారదర్శకతతో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హనుమకొండ, ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) :** హన్మకొండ జిల్లాలో మీడియా అక్రిడిటేయేషన్ కార్డుల జారీ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్‌పర్సన్ చాహత్ బాజ్ పాయి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ, దరఖాస్తుల సంఖ్య, పరిశీలన విధానం గురించి డీపీఆర్ఓను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన నిజమైన జర్నలిస్టులకే అక్రిడియేషన్ కార్డులు జారీ చేయాలని సూచించారు. వృత్తి ప్రమాణాలు, అనుభవం, సంస్థ గుర్తింపు వంటి అంశాలను ప్రామాణికంగా పరిగణించాలన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, బాధ్యతాయుతంగా నిజమైన సమాచారాన్ని ప్రజలకు అందించాలన్నారు. అక్రిడియేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, ప్రతి దశలో పారదర్శకత పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో డీపీఆర్ఓ ఆయూబ్ అలీ, డిపూటి ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ అరుణ, డీఏంఎస్సి సభ్యులు గడ్డం కేశవమూర్తి, బీఆర్ లెనిన్, వల్లాల జగన్, సంతోష్, నయిమ్, బుచ్చిరెడ్డి, మధు, సుధాకర్, గోకారపు శ్యామ్, బొల్లా ఆమర్ పాల్గొన్నారు

## సత్తుపల్లి ట్రంక్ కాలువ పనులు వేగవంతం చేసి వర్షా కాలానికే గోదావరి జలాలు అందించాలి

**సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ సమీక్షా సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి)** సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో భాగమైన సత్తుపల్లి ట్రంక్ కాలువ పనులను వేగవంతం చేసి రాబోయే వర్షాకాలానికి సత్తుపల్లి ఆయకట్టుకు గోదావరి జలాలు అందించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. బుధవారం సత్తుపల్లి నియోజకవర్గంలోని యతలకుంటలో ఉమ్మడి జిల్లా అధికారులతో కలిసి, అశ్వరావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి సమక్షంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సత్తుపల్లి ట్రంక్ కాలువ ద్వారా సుమారు 43 కిలోమీటర్ల పొడవున 1.46 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనులు చేపట్టిందన్నారు. మొత్తం రూ.700 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన పనుల్లో ఇప్పటివరకు సుమారు రూ.600 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు. భూ సేకరణలో కొన్ని సమస్యలు, అవసరమైన అనుమతులు ఇంకా పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ వాటిని త్వరితగతిన పరిష్కరించి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కోర్టు కేసుల కారణంగా మరో ఒక కిలోమీటర్ కాలువ పనులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.
ఆయకట్టు ఖమ్మం జిల్లా పరిధిలో ఉండగా, నిర్మాణ పనులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో కొనసాగుతున్నందున ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, అటవీ, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఒక్క కిలోమీటర్ పనుల కోసం వేల కోట్ల వ్యయం జరుగుతున్న ఈ ప్రాజెక్టులో చిన్న కారణాల వల్ల పనులు నిలిచిపోవడం సరికాదని మంత్రి స్పష్టం చేశారు. ఏ సమస్య వచ్చినా వెంటనే జిల్లా కలెక్టర్లు లేదా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, ఉభయ జిల్లాల ఇంజనీరింగ్ ఇరిగేషన్ పోలీస్ ఫారెస్ట్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం నిర్వీర్యం తగదు

### దర్శనం నర్సింహ, జి. నర్సింహ




**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ (వుదయం జిల్లా ప్రతినిధి) :** ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం నిర్వీర్యం తగదని సీనియర్ న్యాయవాది దర్శనం నర్సింహ, డి బి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు జి. నర్సింహ లు అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో జిల్లా సమన్వయ కర్త సురుపంగ శివలింగం అధ్యక్షతన డి బి ఎస్ యు, పార సంస్థల సంయుక్త నిర్వహణలో సిటిజన్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భాదితులకు చట్టంలో ఉన్న విధంగా అన్ని హక్కులను అమలు చేయాలని అన్నారు. కానీ ఎఫ్ ఐ ఆర్ చేయడం నుండి మొదలుకుంటే ఛార్జ్ షీట్ వరకు జాప్యం చేస్తున్నారని, సంబంధిత సెక్షన్స్ పెట్టడంలో కూడా నిర్లక్ష్యం కనబడుతుందని అన్నారు. బాధితులకు అండగా నిలవాల్సిన వ్యవస్థలు నిందితులకు సహాయపడేలా వ్యవహరిస్తున్నాయని తద్వారా బాధితులకు అన్యాయం జరుగుతుందని అన్నారు.
చట్ట ప్రకారం బాధితులకు అందవలసిన పెండింగ్ పరిహారాన్ని విడుదల చేయడంలోనూ జాప్యమే జరుగుతున్నదని వీటన్నింటిని అధిగమించి చట్టాని సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. చట్టం సంగ్రవంతంగా అమలు కోసం, బాధితులకు అండగా ఉండటం కోసం సిటిజన్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలను బలోపేతం చేద్దామని అన్నారు. అనంతరం జిల్లా కమిటీలో చేర్పు మార్పులు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా సమన్వయ కర్త సురుపంగ శివలింగం అధ్యక్షత వహించగా దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, రిటైర్డ్ మండల విద్యాధికారి బండారు రవివర్ధన్, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, న్యాయవాదులు దర్శనం స్వర్ణలత, శంకర్, సీనియర్ దళిత నాయకులు దొనకొండ రాములు, నాగారం శంకర్, కుతాడి సురేష్, ఇటుకల దేవేందర్, రేపాక స్వామి, భానోతు భాస్కర్ నాయక్, దాసరి లక్ష్మయ్య, కె. స్వరూప, కే.రమేష్‌కోటి, అందే సాయి, జగన్, తదితరులు పాల్గొన్నారు.


## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సీపీఎం మద్దతు



**నల్గొండ, ఏప్రిల్22(వుదయం):** ఆర్టీసీ కార్మికులకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వారి సమ్మెకు సీపీఎం పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ పార్టీ నల్గొండ పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య తెలిపారు. బుధవారం సుందరయ్య భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు తమ డిమాండ్లపై యాజమాన్యానికి పలుమార్లు వినతిపత్రాలు సమర్పించి నిరసనలు వ్యక్తం చేసినప్పటికీ స్పందన లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. కార్మికులు చేస్తున్న డిమాండ్లు సమంజసమైనవేనని పేర్కొన్నారు.
మహాలక్ష్మి పథకం వల్ల పెరిగిన రద్దీ నేపథ్యంలో కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, ఎలక్ట్రిక్ బస్సులను ప్రైవేటు సంస్థలకు కాకుండా ప్రభుత్వం స్వయంగా కొనుగోలు చేయాలని కోరారు. 2017 నుంచి పెండింగ్‌లో ఉన్న ఏరియర్స్ చెల్లించాలని, పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.
అలాగే ఆర్టీసీలో పనిచేస్తూ మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు ఇవ్వాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. కార్మికులు కోరుతున్నవి అధిక డిమాండ్లు కాదని, కనీస సౌకర్యాలే అని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ఆర్టీసీలో యూనియన్లను అనుమతించి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు
ఈ సమావేశంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అవుట రవీందర్, దండెంపల్లి సరోజ, అద్దంకి నర్సింహ, ఊట్కూర్ మధుసూదన్ రెడ్డి, గంజి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తిరు కళ్యాణోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట, ఏప్రిల్ 22(వుదయం)** మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నిర్వహించనున్న తిరు కళ్యాణ మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ 29 నుంచి మే 4, 2026 వరకు జరగనున్న మహోత్సవాల నేపథ్యంలో బుధవారం సమీకృత కలెక్టరేట్ వి.సి హాల్ నుండి కలెక్టర్ వెబెక్స్ సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా భక్తులకు నిరంతర తాగునీటి సరఫరా కల్పించేందుకు మిషన్ భగీరథ శాఖ చర్యలు తీసుకోవాలని, పోలీస్ శాఖ పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి అంబులెన్స్ సిద్ధంగా ఉంచాలని, ఆర్టీసీ అదనపు బస్సులు నడపాలని, విద్యుత్ శాఖ అంతరాయం లేకుండా సరఫరా కొనసాగించాలని ఆదేశించారు. మట్టపల్లి గ్రామపంచాయతీ దేవాలయ పరిసరాల్లో పారిశుధ్యం నిర్వహించడంతో పాటు ఫైర్ సర్వీసులు ఫైర్ ఇంజన్ స్టాండ్‌బైలో ఉంచాలని చెప్పారు.
సాగర్, నాగార్జున సిమెంట్ సంస్థల సహకారంతో భక్తులకు స్నాక్స్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని, దేవస్థానం క్యూలైన్లు, పార్కింగ్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం ఉచిత ఆటో సదుపాయం కల్పించాలని పేర్కొన్నారు. దేవస్థానం అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లి రావు మాట్లాడుతూ అన్ని శాఖలు సేవా దృక్పథంతో సహకరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, జడ్పీ సీఈఓ డి. శిరీష, ఆర్డీవో వి. శ్రీనివాసులు, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కే. భాస్కర్, దేవస్థాన ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు, విజయకుమార్, ఈవో బి. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## హీట్ వేవ్ ముప్పు కు ముందస్తు చర్యలకు దిశానిర్దేశం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**



**వరంగల్ ,ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి ):** జిల్లాలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని హీట్ వేవ్ ప్రభావాన్ని తగ్గించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అధికారులకు సూచించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ చాంబర్లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె పాల్గొని వివిధ శాఖల పనితీరును సమీక్షించారు. వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చూడాలని సంబంధిత మున్సిపల్, ఇరిగేషన్ మరియు రూరల్ వాటర్ సప్లై అధికారులను ఆదేశించారు. అవసరమైతే వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పబ్లిక్ ప్రదేశాల్లో షెడ్‌లు, తాగునీటి సదుపాయాలు కల్పించడంతో పాటు, వడ దెబ్బ కేసులకు తక్షణ వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, ఐవీ ఫ్లూయిడ్స్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వేడి తీవ్రత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చైతన్యం కల్పించాలని, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, జాగ్రత్తగా ఉండేలా సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వై వి గణేష్, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్వో విజయ లక్ష్మీ, అధికారులు పాల్గొన్నారు.

## పుల్లెంలలో ధాన్యం కొనుగోళ్లపై సర్పంచ్ సమీక్ష

**చండూరు, ఏప్రిల్ 22 (వుదయం):** చండూరు మండలం పుల్లెంల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ ముక్కముల వెంకన్న పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమీక్షించి అధికారులతో మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం రాకపోకలు, తేమ శాతం వివరాలను ఐకేపీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించి కొనుగోళ్లను వేగవంతం చేయాలని సూచించారు. రైతులకు సకాలంలో చెల్లింపులు అందేలా చూడాలని, ఇందుకోసం ట్యాప్ ఎంట్రీను వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోళ్లు పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏఈఓ పవన్, ఐకేపీ సీసీ అంజయ్య, రైతులు గోపిడి శేఖర్ రెడ్డి, పాక యాదయ్య, ఈరటి క్రిష్ణయ్య, చెరుకు వెంకటేశం, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, మహిళా సంఘం అధ్యక్షురాలు చెడుబుద్ధి లక్ష్మమ్మ, గందు తిరుమలమ్మ, జాజుల రజిత తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ | అదిలాబాద్ | నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వార్తలు

### ఆదివాసీ అభివృద్ధికి..

## టూరిజం ఎక్స్‌పోజర్

### పర్యాటక శాఖ- మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి:** ఆదివాసీల సమగ్ర అభివృద్ధి, బయటి ప్రపంచంపై అవగాహన పెంపు లక్ష్యంగా ప్రభుత్వం ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తోందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం గోండు గూడలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ అడవుల్లో నివసిస్తున్న ఆదివాసీలకు విద్య, పర్యాటకం, ఆధునిక జీవన విధానాలపై అవగాహన కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఆదివాసీ యువతకు కొత్త అవకాశాలు పరిచయం చేయడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెంపొందించి అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ మంత్రి జూపల్లి కృష్ణారావును శాలువాతో సత్కరించారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాతలతో కలిసి కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాజిద్ ఖాన్ మాట్లాడుతూ అడవుల్లో నివసిస్తున్న అనేక మంది ఆదివాసీలకు



బయటి ప్రపంచంపై సరైన అవగాహన లేకపోవడం గమనించాల్సిన విషయమన్నారు. కొంతమందికి జిల్లా కేంద్రం ఎక్కడుందో కూడా తెలియని పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. అలాంటి ఆదివాసీలను హైదరాబాద్‌కు తీసుకువెళ్లి పర్యాటక, విద్యా ప్రదేశాలను చూపించడం ద్వారా కొత్త అనుభవాలు కల్పించడం సంతోషకరమని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు ఆలోచనతో చేపట్టిన ఈ కార్యక్రమం ఆదివాసీలలో అవగాహనతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు.

### వచ్చే విద్యా సంవత్సరానికి ముందే..

## గురుకులాల్లో మరమ్మతులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి(సుల్తానాబాద్), (వుదయం ప్రతినిధి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వెల్ఫేర్ వీక్ సందర్భంగా హాస్టళ్లు, గురుకులాల్లో చేపట్టిన చిన్నపాటి మరమ్మత్తు పనులను వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఫీల్డ్ సందర్శనలో భాగంగా సుల్తానాబాద్ ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి అక్కడ సదుపాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, డోర్లు, కిటికీల మరమ్మత్తులకు సంబంధించిన అంచనాలను ఈరోజు సాయంత్రం వరకు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన బడ్జెట్ విడుదలకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్, డైనింగ్ హాల్‌ను పరిశీలించి, విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని మరమ్మత్తు పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అలాగే విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, కిచెన్ పరిసరాలను



క్రమం తప్పకుండా పరిశీలించాలని, ఆహారం నిల్వ విధానాన్ని తనిఖీ చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమాచార్య, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.





## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల (వుదయం ప్రతినిధి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ వారం వెల్ఫేర్ వీక్ సందర్భంగా వెల్గటూర్ మండలంలోని స్తంభంపెల్లి గ్రామంలోని మహాత్మ జ్యోతి పూలే బీసీ వెల్ఫేర్ పాఠశాలను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వయోవృద్ధులు వికలాంగులు ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా మహాత్మ జ్యోతి బాపూలే పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజన నాణ్యత పరిశుభ్రత వంటశాల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న ఆహారం నాణ్యత రుచిపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు భోజనం సక్రమంగా సమయానికి అందుతున్నదా అనే అంశాన్ని కూడా పరిశీలించారు డైట్ మెను వంటగది పరిశుభ్రత నీటి వినియోగం నిల్వ కిచెన్ షెడ్ విధానాలపై ప్రత్యేకంగా పరిశీలించారు అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ వారం వెల్ఫేర్ వీక్ సందర్భంగా మహాత్మ జ్యోతి పూలే బీసీ వెల్ఫేర్ పాఠశాలను పరిశీలించడం జరిగిందని ప్రజా ప్రభుత్వం పాలన ను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని అందులో భాగంగానే ఈరోజు వారం వెల్ఫేర్ వీక్ సందర్భంగా బుధవారం పాఠశాలను సందర్శించడం జరిగిందని తెలిపారు సంక్షేమ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని తెలిపారు పిల్లల ఆరోగ్యం భవిష్యత్తు దృష్ట్యా పోషకాహారం సమృద్ధిగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రభుత్వం నిర్దేశించిన మెనూను ఖచ్చితంగా అమలు చేసి ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు ప్రతి విద్యార్థికి సమానంగా సమయానికి సురక్షితమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా వారికి అందించే భోజనం నాణ్యంగా పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని తెలిపారు వంటశాలల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని నాణ్యమైన పదార్థాలతో ఆహారం సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు సంక్షేమ పాఠశాలల్లో మెనూ సమర్థవంతంగా అమలు కావాలని విద్యార్థులకు సురక్షితమైన శుభ్రమైన వాతావరణంలో భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు సంక్షేమ అధికారి కె రాజ్ కుమార్ జిల్లా విద్యాధికారి కె రాము బీసీ సంక్షేమాధికారి సునీత తహసీల్దార్ ఎంపిడివో మండల విద్యాధికారి ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ మేళా



**కరీంనగర్ (వుదయం ప్రతినిధి)** పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ దుర్షెడ్ సెక్టార్ లెవెల్ లో పిల్లలకుప్రీస్కూల్ మేళా,గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహిచారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ సబిత హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలు చాలా చురుకుగా ఉంటారని, 3 నుండి 6 సంవత్సరాల పిల్లలలో బ్రెయిన్ డెవలప్మెంట్ ఎక్కువగా ఉంటుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించే ప్రీ స్కూల్ కార్యక్రమాల వల్ల పిల్లలు శారీరక ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగం పడుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆట పాటలతో విద్యను బోధించడం జరుగుతుందన్నారు. నగర పాలక సంస్థ 3 వ డివిజన్ కార్పొరేటర్ కార్పొరేటర్ సాధినేని లావణ్య మునిందర్ మాట్లాడుతూ అంగన్వాడీ సేవలు గర్భిణీలు,బాలింతలు ఉపయోగించుకోవాలన్నారు. అంగన్వాడీలో పిల్లల నమోదు పెరగడానికి తన వంతుసహకారం ఉంటుంన్నారు.ఈ కార్యక్రమంలో పి అండ్ జి ప్రతం మాస్టర్ ట్రయినర్ రాజేందర్ పిల్లలకు ఐదు అభివృద్ధిల గురించి తల్లితండ్రుల సమక్షంలో ఆట పాటల ద్వారా పిల్లల నేర్చుకున్న అభివృద్ధిపై అంచనా వేసి రిపోర్ట్ కార్డ్స్ అందించడం జరిగింది. అంగన్వాడీ టీచర్స్ పిల్లలతో పాటలు నృత్య ప్రదర్శన చేపించారు. సూపర్ వైజర్ రాజమణి, రాజేశ్వరి, పి అండ్ జి ప్రతం మాస్టర్ ట్రయినర్ రాజేందర్, బిసి సతీష్, అంగన్వాడీ టీచర్స్, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.




### విద్యార్థినులతో మమేకమై..

## ఆశయాలు తెలుసుకున్న కలెక్టర్

**కామారెడ్డి, (వుదయం ప్రతినిధి):** కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం దోమకొండ మండలంలోని బాలికల రెసిడెన్షియల్ వసతి గృహాన్ని సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థినులతో మమేకమై, ఒక్కొక్కరితో మాట్లాడి వారి ఆశయాలు, లక్ష్యాలను తెలుసుకున్నారు. "మీరంతా భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయికి ఎదగాలి. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి" అని విద్యార్థినులకు సూచించారు. వసతి గృహంలో మెనూ ప్రకారం భోజనం సక్రమంగా అందిస్తున్నారా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులన్నీ విద్యార్థినులకు సక్రమంగా అందుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు, పారిశుధ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ప్రిన్సిపాల్ ని ఆదేశించారు. హాస్టల్‌కు రావడానికి సి.సి. రోడ్డు మంజూరైనప్పటికీ వీధి దీపాలు లేవని ఎంపీడీవో కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన కలెక్టర్ సంబంధిత జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్, ట్రాన్స్‌కో అధికారులతో మాట్లాడి విద్యుత్ శాఖ సహకారంతో వైరు గుంజి వీధిదీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ పనులను గ్రామ పంచాయతీ నిధులు, జిల్లా కలెక్టర్ నిధులతో వెంటనే పూర్తి చేయాలని సర్పంచ్ కి సూచించారు. అదేవిధంగా కాంపౌండ్ వాల్ పడిపోయిన విషయాన్ని గమనించి, దాని మరమ్మత్తు పనులపై జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారితో మాట్లాడి, కాంపౌండ్ వాల్ పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఐరేని నర్సయ్య, మాజీ జెడ్పీటీసీ తీగల తిర్మల్ గౌడ్, జిల్లా కోఆర్డినేటర్ శివరాములు, ప్రత్యేక అధికారిణి జ్యోతి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ సుధాకర్, ఎంఈఓ విజయ్ కుమార్, ఎంపీఓ రవికుమార్, ప్రిన్సిపాల్ చైతన్య సుధ, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## వన మహోత్సవ లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

### - నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి)** మన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు గాను ఇప్పటి నుంచే సంబంధిత శాఖల అధికారులందరూ తగు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రాబోవు రోజుల్లో వనమహోత్సవం కార్యక్రమం కింద మొక్కలు నాటేందుకు ముందస్తు ప్రణాళికలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీ, పంచాయతీ, గ్రామీణ అభివృద్ధి, ఎక్సైజ్, మున్సిపల్, తదితర శాఖల ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో నాటే మొక్కలకు సంబంధించి ప్రణాళికలు ఇప్పటినుంచి సిద్ధం చేసుకోవాలన్నారు. గతంలో ఆయా శాఖల ఆధ్వర్యంలో నాటిన మొక్కల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి శాఖ ఆధ్వర్యంలో వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటాలన్నారు. మొక్కల పెంపకానికి సంబంధించి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారి ఎం.ఎ. రజాక్, డిఈఓ భోజన్న, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి రజతోత్సవం

### ఏప్రిల్ 25 నుండి ఐదు రోజుల పాటు వేడుకలు




**మంథని, ఏప్రిల్ 22 వుదయం** ఆధ్యాత్మికతకు నిలయమైన మంథని పట్టణంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి 25వ వసంతాల రజితోత్సవాలకు రంగం సిద్ధమైంది. గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఐదు ఏళ్లకోసారి నిర్వహించే ఈ మహా వేడుకలు ఈ నెల 25వ తేదీ నుంచి 29వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఇందుకోసం ఆలయ కమిటీ ప్రతినిధులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ ఉత్సవాల్లో ప్రతి రోజూ ప్రత్యేక పూజలు, సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా ఒగ్గుకథ ప్రదర్శన**

ఉత్సవాల సందర్భంగా ప్రతి రోజు సాయంత్రం 7 గంటలకు ప్రముఖ కళాకారులు గుంట పర్శరాములు బృందం చేత 'శ్రీ రేణుక ఎల్లమ్మ' పుణ్య చరిత్రపై ఒగ్గుకథ ప్రదర్శన నిర్వహించనున్నారు. ఇది భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని పంచనుంది. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని గీత పారిశ్రామిక సహకార సంఘం ప్రతినిధులు కోరారు. ఉత్సవాల నిర్వహణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వారు వెల్లడించారు.

## రాయపట్నంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ధర్మపురి, (వుదయం ప్రతినిధి):** మండలంలోని రాయపట్నం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ ముఖ్య అతిథిగా హాజరై, ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య, గ్రామ సర్పంచ్ రాందేని మొగిలిలతో కలిసి ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. నాగారం గ్రామ సర్పంచ్ చిలుముల లక్ష్మణ్, రాయపట్నం ఉప సర్పంచ్ చిలుక రామన్న,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గటికే కమలాకర్, కాంగ్రెస్ నాయకులు తిరుపతి, ముక్కర. అంజి, ప్రశాంత్, పాల్గొన్నారు.

### వైభవంగా శ్రీ నృసింహాస్వామి..

## నవరాత్రోత్సవాలు ప్రారంభం



**ధర్మపురి, (వుదయం ప్రతినిధి):** ధర్మపురి క్షేత్రంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవ స్థానంలో బుధవారం నుండి శ్రీ నృసింహ నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమ య్యాయి. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు తెల్లవారుజామున అర్చక బృందం మంగళవాయి ద్యాల నడుమ గోదావరి నదికి వెళ్లి నదీ తీర్థాన్ని తీసుకువచ్చారు.అనంతరం స్వామివారికి పుణ్యాహవాచనం,ఋత్విగ్వ రణం,కలశ స్థాపన కార్యక్రమా లను శాస్త్రోక్తంగా నిర్వహించి, స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించగా, సాయంత్రం 5 గంటల నుండి సేవోత్సవం, సహస్ర కలశాభిషేకం, నవకలశ,ఆరాధన,నిత్య హోమం, నిత్య కళ్యాణ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్,ముఖ్య అర్చకులు నంబి.శ్రీనివాసచార్యులు దేవస్థాన ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచా ర్యులు,రమణయ్య,నంబి నర్సిం హమూర్తి, కిరణ్ కుమార్, సాయి కిరణ్, విజయ్, అజయ్ కుమార్, కమలాకర్,కిరణ్,భక్తులు పాల్గొ న్నారు.

### కొత్తపల్లి మనోహరాబాద్

## రైల్వే లైన్ పనులు పూర్తి చేయాలి

### వీసీకి హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల, వుదయం ప్రతినిధి:** కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ ఆదేశించారు. కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు, భూ సేకరణ, రైల్వే లైన్ పనులు, ఇతర అంశాలపై క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా సమీకృత



కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అటవీ శాఖ, పరిశ్రమల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి బుధవారం హాజరయ్యారు.వీడియో కాన్ఫరెన్స్ లో ఇండస్ట్రీస్ జీఎం హనుమంతు, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, అధికారులు పాల్గొన్నారు.

## స్వాములకు అన్నప్రసాద వితరణ

**మంచిర్యాల/రామకృష్ణాపూర్ (వుదయం ప్రతినిధి)** రామకృష్ణపూర్ పట్టణంలో హనుమాన్ మాల ధరించిన దీక్షా పరులకు విజయగణపతి ఆలయంలో జిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భిక్షా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా సభ్యులు మాట్లాడుతూ జిఎస్ఆర్ ఫౌండషన్ అధ్యక్షులు, చెన్నూరు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు డా.రాజారమేష్ పుట్టినరోజు సందర్బంగా హనుమాన్ స్వాములకు అన్నప్రసాద వితరణ చేసినట్లు తెలిపారు. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు



రామిడి లక్ష్మీకాంత్, సురేష్,కొండా కుమార్, తిరుపతి, పొన్నం హరీష్, మని, శ్రీకాంత్ ,రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ | మెదక్ ఉమ్మడి జిల్లాల వార్తలు



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

**మహబూబ్ నగర్, ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి) :** జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా బుధవారం నవాబ్‌పేట్ మండలంలో పర్యటించి తహసీల్దార్ కార్యాలయం, కస్తూరిబా గాంధీ బాలికల (కె.జి.బి.వి) పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి) లను తనిఖీ చేశారు.మొదటగా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భూ భారతి, భూమి సర్వే, పెండింగ్ ఫైళ్లను పరిశీలించారు. తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బంది ఆలస్యంగా రావడం గమనించిన కలెక్టర్, ఇక నుండి అధికారులందరూ సమయపాలన పాటించాలని, ఆలస్యంగా వస్తె సహించేది లేదని హెచ్చరించారు.అనంతరం నవాబ్‌పేట్‌లోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కె. జి.బి.వి)ను సందర్శించి, పాఠశాలలోని 9దోవ తరగతి విద్యార్థినులతో మాట్లాడారు. అందరూ బాగా చదువుకుంటున్నారా? ఉపాధ్యాయులు పాఠాలు బాగా చెబుతున్నారా? మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా? అనే విషయాలను కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం గురించి ఆరా తీస్తూ హిమోగ్లోబిన్ స్థాయిలు ఎలా ఉన్నాయి? క్రమం తప్పకుండా హీమోగ్లోబిన్ పరీక్షలు జరుగుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో సరిపడా మరుగుదొడ్లు, స్నానాల గదులు, తాగునీటి సదుపాయం ఎలా ఉంది? అని కూడా పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)ను సందర్శించిన కలెక్టర్, రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఆసుపత్రిలో తగిన ఫ్యాన్లు లేవని గమనించి, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. అవుట్‌పేషంట్, ఇన్‌పేషంట్ వివరాలను రిజిస్టర్లలో పరిశీలించి, అవసరమైన ఔషధ నిల్వలపై ఆరా తీశారు. తగినంత మందులు ఉన్నాయని వైద్యాధికారి తెలిపారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే దిశగా పనిచేయాలని ఆరోగ్య సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## అదనపు తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే,కలెక్టర్

- ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి,
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి)**

సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం,విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య అందించడం ద్వారా వారి భవిష్యత్తును బలోపేతం చేయడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని కేజీబీవీలు, ప్రభుత్వ వసతి గృహాలు, గురుకులాల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థుల సమగ్ర అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో సంక్షేమ వారోత్సవాల సందర్భంగా బుధవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తెలకపల్లి మండలం రాకొండ కేజీబీవీ పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం రూ. 1 కోటి 54 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ అదనపు తరగతి గదులు ఆధునిక సౌకర్యాలతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ...., గ్రామీణ మరియు పేద వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తోందన్నారు. కేజీబీవీలు, గురుకులాలు వంటి సంస్థలను బలోపేతం చేయడం ద్వారా సమాన విద్యా అవకాశాలు కల్పించడమే లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నెలకొల్పి, అన్ని కులాల, అందరూ విద్యార్థులకు సమాన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు నిర్వహించేలా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ తరగతి గదుల ద్వారా విద్యార్థులకు మరింత అనుకూలమైన విద్యా వాతావరణం కలుగుతుందని, విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.....,** విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎలాంటి రాజీ పడబోమని, ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడంతో పాటు సదుపాయాల అభివృద్ధిపై కూడా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని విద్యార్థులకు అవసరమైన అవకాశాలను కల్పించి విద్యార్థుల విద్యా అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల భాగంగా విద్యార్థులకు అవసరమైన మూలిక వసతులపై దృష్టి పెట్టినట్లు, జిల్లా యంత్రాంగం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అవసరమైన అందుకు అవసరమైన సదుపాయాలను సమకూర్చనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థానంలోకి రావాలని విద్యార్థులు మరిన్ని ఉన్నత చదువులు అధిరోహించి ఉన్నత స్థానంలోకి రాణించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు.

ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో 1000 మార్కులకు గాను 990 మార్కులు సాధించిన విద్యార్థిని అనిషాను కలెక్టర్ ,ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు.అనంతరం..... గ్రామ పరిధిలోని ఇందిరమ్మ లబ్ధిదారుల కోసం నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మరియు కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల ద్వారా సొంత ఇల్లు కల సాధనలో ప్రభుత్వం సహకారం అందిస్తోందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, మండల విద్యాధికారి వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రత్యేక అధికారి హసీనా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**విద్యార్థుల వసతులు, విద్యా ప్రమాణాల బలోపేతంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**



## దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబ్ నగర్, ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి) :** మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన అర్హులైన గిరిజన బాల బాలికల నుండి 2026 27 విద్యా సం. నకు బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం క్రింద 3వ, 5వ, 8వ తరగతులలో ప్రవేశముల కొరకు గిరిజన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. జిల్లాలో ఈ పథకము క్రింద మొత్తము (15) సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆసక్తి గల విద్యార్థులు తేది. 7.05.2026లోగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం, రూము నంబర్.123, మొదటి అంతస్తు, జిల్లా కలెక్టర్ కార్యాలయముల సముదాయము, పాలకొండ, మహబూబ్ నగర్ నందు పూర్తిచేసిన దరఖాస్తులను సమర్పించాలని తేది 22.04.2026 నుండి దరఖాస్తు లను ఉచితముగా పొందవచ్చునని యం. ఛత్రు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో కోరారు. జిల్లా స్థాయిలో వచ్చిన దరఖాస్తులను తేది.14.05.2026 నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం, మహబూబ్ నగర్ లో లాటరీ పద్ధతి ద్వారా (15) గురుని ఎంపిక చేయబడునని దరఖాస్తు చేసుకొను బాలబాలికల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 1,50,000 గ్రామీణ ప్రాంతం, 2,00,000 పట్టణ ప్రాంతం వారికి ఉండాలని ఆయన సూచించారు. కుల, నివాస, ఆదాయ, ధృవీకరణ పత్రములు తహసీల్దార్ , మీ సేవ ద్వారా పొందిన వాటిని జిరాక్సు ప్రతులను (2 )పాస్ పోర్ట్ ఫోటోస్, ఆధార్ కార్డులను దరఖాస్తునకు జతపరచి సమర్పించి వలయునని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ ను పరామర్శించిన ఎంపీ ఈటెల రాజేందర్



**పటాన్చెరు, (వుదయం):** హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారిని మాజీ మంత్రి, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ గారు బుధవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసున్నారు. భగవంతుని కృపతో త్వరగా కోలుకొని ప్రజాసేవలోకి రావాలని ఆయన అభిలాషించారు.

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్

**వనపర్తి, ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి):** ప్రజా ప్రభుత్వంలో రైతులకు, మహిళలకు సమున్నత స్థానం : పార్లమెంట్ సభ్యులు మల్లు రవిసన్న రకం వరి ధాన్యానికి బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రైతులు ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బుధవారం పార్లమెంటు సభ్యులు మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి పెద్దమందడి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా వీరు ఐకెపి ఆధ్వర్యంలో పెద్దమందడి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, వెల్టూరు గ్రామంలో ఏర్పాటుచేసిన రెండు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వడ్ల సంచిని తూకంపై పెట్టి కాంటా చేసి కొనుగోళ్లను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతులకు, మహిళలకు సమున్నత స్థానం కల్పిస్తోందని, సన్నారకం వరి ధాన్యానికి బోనస్ కల్పించి రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. వరి ధాన్యం అమ్మకానికి వచ్చిన రైతులకు తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి టాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. రైతులకు వారం రోజుల్లో నగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సన్న రకం వరి ధాన్యానికి బోనస్ ఇచ్చి రైతులకు అండగా ప్రభుత్వం నిలుస్తోందని తెలిపారు. రైతులు ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీవెల్టూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన పలువురు లబ్ధిదారులకు ఎంపీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా మంజూరు పత్రాలు అందజేశారు. ఇల్లు లేని నిరుపేదలను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని, అందుకే రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తూ లబ్ధిదారులకు ఇల్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, మాజీ డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, డి ఆర్ డి ఓ ఉమాదేవి, డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## పోతేపల్లి గ్రామాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

**వెల్దండ, ఏప్రిల్ 22 (వు దయం ):** మండల పరిధిలోని పోతేపల్లి గ్రామంలో బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ జీవి శ్యాం ప్రసాద్ లాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. కూలీలకు పని ప్రదేశంలో త్రాగునీరు, మెడికల్ కిట్టులు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్ అదనపు కలెక్టర్ మరియు ఎంపీడీవోలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి, పాఠశాల భవనంలో ఒక గది ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో ఉండటంపై అదనపు కలెక్టర్ ఆరా తీశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి త్వరలో గృహప్రవేశాలు నిర్వహించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈసం కృష్ణయ్య, ఎంపీఓ లక్ష్మణ్, ఏపీవో ఈశ్వర్ జీ, పంచాయతీ కార్యదర్శి రూప్సింగ్, టెక్నికల్ అసిస్టెంట్స్, క్షేత్ర సహాయకులు, ఉపాధి హామీ కూలీలు మరియు గ్రామస్తులు * పాల్గొన్నారు.



## ఇది మాటలు ప్రభుత్వం.. చేతల ప్రభుత్వం కాదు

- బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ

**నారాయణపేట, ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి):** రాష్ట్రంలో ఉన్నది చేతల ప్రభుత్వం కాదు కేవలం మాటల ప్రభుత్వం అని బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ అన్నా రు.బుధవారం నారాయణ పేట డిపో ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఉద్యమిస్తే తప్పా ఏది అమలుకు నోచు కొదని అన్నారు.ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికుల కు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రెండున్నర ఏళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నదని అన్నారు. ఆర్టీసీ కార్మికులవి గొంతెమ్మ కోరికలు కావని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నారని అన్నారు. గత ప్రభుత్వంలోనే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని చట్టం చేయడం జరిగిందన్నారు.చట్టాన్ని అమలు చేయడంలో ఈ ప్రభుత్వానికి వచ్చిన నష్టమే మని ప్రశ్నించారు.అలాగే కార్మికుల సంఘాలను పునరుద్ధరిస్తే వచ్చే నష్టం ఏమిటని అన్నారు.ఉద్యమిస్తేనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని, ఉద్య మిస్తేనే నారాయణపేట జిల్లా ఏర్పడిందని,ఉద్యమిస్తేనే 69 జి ఓ అమలు అవుతున్నదని అన్నారు.కార్మికులు సంఘటి తంగా ఉద్యమిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.మీ పోరాటానికి బిజెపి వెంట ఉంటుందని సంపూర్ణ మద్దతు ప్రకటించా రు.కాగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశా రు.మద్దతు తెలిపిన వారిలో బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్,బిజెపి నాయ కులు జి.ఆర్ రెడ్డి,కౌన్సిలర్ సత్య రఘుపాల్ తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులలో పని వద్ద సౌకర్యాలు కల్పించాలి



**మెదక్ , (వుదయం ప్రతినిధి):** మెదక్ జిల్లా నిజాంపేట మండలం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల దగ్గర కూలీలకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దివ్య దేవరాజన్ రాష్ట్రవ్యాప్తంగా సర్క్యులర్ ఇస్ చేస్తూ గ్రామాలలో సర్పంచులు కార్యదర్శులు ఉపాధి హామీ పనుల దగ్గర ఈ కనీస వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా నిజాంపేట మండలం నస్కల్, నందగోకులం, గ్రామంలో ఉపాధి హామీ పనుల దగ్గర దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్ ఆధ్వర్యంలో పని ప్రదేశంలో కూలీలతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులపై అవలంబిస్తున్న అంశాలపైన కూలీలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ గ్రామాలలో గత ఏడు వారాలుగా ఉపాధి హామీ పనులు చేస్తున్నప్పటికీ నేటికీ ఒక్క వారం కూలీ డబ్బులు కూడా అందలేదని కూలీలు అసహనం వ్యక్తం చేశారు. మండుటెండలో పనులు చేస్తున్న ప్రభుత్వాలకు కనికరం లేదని పొట్ట తిప్పలు కోసం కూలి పని చేస్తుంటే 15 రోజులలో అందియవలసిన డబ్బులు రెండు నెలలు గడుస్తున్నా కూలీ డబ్బులు రాకపోవడం పై ఉపాధి హామీ పనులలో నిర్లక్ష్యాన్ని కనుల కట్టినట్టుగా ఉందని వారన్నారు. ఒకపక్క మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరును తొలగిస్తూ విబిజి గ్రామ్ జి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తూ ఉపాధి కూలీల హక్కులను కాలరాసే విధంగా ఉందని ఉపాధి కూలీల పొట్ట కొట్టే విధంగా ఈ చట్టాన్ని తీసుకురావడం జరుగుతుందని ఆయన తీయబెట్టారు. ఉపాధి హామీ కూలీల హక్కులను కాలరాస్తే గ్రామ మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో కూలీల పోరాటం చేయవలసి వస్తుందని ఆయన పిలుపునిచ్చారు. ఏది ఏమైనాప్పటికీ ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు కూలి వేతనాలు అందించాలని లేనిపక్షంలో ధర్నాలకు రాస్తరోకోలకు దారితీసే అవకాశం ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ మేటు కరుణాకర్ ఉపాధి కూలీలు మహిళలు పాల్గొన్నారు.

## సంగారెడ్డికి నూతన అదనపు ఎస్పీగా చైతన్య రెడ్డి బాధ్యతలు



**సంగారెడ్డి, వుదయం:** సంగారెడ్డి జిల్లా నూతన అదనపు ఎస్పీ (అడ్మిన్)గా చైతన్య రెడ్డి, ఐపిఎస్., బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్.,ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు.చైతన్య రెడ్డి, ఐపిఎస్., 2022 బ్యాచ్‌కు చెందిన అధికారి. గతంలో కామారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం బదిలీపై సంగారెడ్డి జిల్లాకు వచ్చి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లా ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభం

- ఏపి ఎం మైపాల్



**దౌల్తాబాద్, ఏప్రిల్ 22 (వుదయం):** ఐకేపీ ఆధ్వర్యంలో మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను గురువారం నుంచి ప్రారంభించనున్నట్లు ఏపీఎం మహిపాల్ తెలిపారు. ఉదయం 8 గంటలకు సూరంపల్లి, 8.30 గంటలకు ముత్యంపేట, 9 గంటలకు లింగరాజుపల్లి, 9.30 గంటలకు దౌల్తాబాద్, 10 గంటలకు కొనాయిపల్లి, 10.30 గంటలకు గోవిందపూర్, 11 గంటలకు గువ్వలేగి, 11.30 గంటలకు ఉప్పరపల్లి గ్రామాల్లో కేంద్రాలు ప్రారంభం కానున్నాయి. రైతులు ఈ షెడ్యూల్ ప్రకారం సంబంధిత కేంద్రాలకు హాజరై కొనుగోలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

## ఆయుధ వినియోగంలో ఖచ్చితత్వం, వేగం, సమన్వయం ముఖ్యం

**వికారాబాద్,ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి):**

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా




ఆయుధాల వినియోగం లో పోలీస్ సిబ్బందికి ఖచ్చితత్వం, వేగం, మరియు సమన్వయం ఎంతో ముఖ్యమని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా సిబ్బందికి సూచించారు.వార్షిక మొబిలైజేషన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో కొత్రేపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ఫైరింగ్ ప్రాక్టీస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ క్షేత్రస్థాయిలో ఆయుధాల పనితీరును పరిశీలిస్తూ, వివిధ రకాల తుపాకులతో స్వయంగా ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసు సిబ్బందికి ఆయుధ వినియోగంలో ఖచ్చితత్వం, వేగం, సమన్వయం ఎంత ముఖ్యమో ఎస్పీ వివరించారు.ఫైరింగ్ సమయంలో అనుసరించాల్సిన భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో, ఒత్తిడిలో కూడా సమర్థవంతంగా స్పందించేందుకు ఇటువంటి శిక్షణలు ఎంతో ఉపయోగపడతాయని ఎస్పీ తెలిపారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు అధికారులు మరియు సిబ్బంది తమ వృత్తిపరమైన నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆయుధాల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండటం ప్రతి పోలీసు సిబ్బందికి అవసరమని పేర్కొన్నారు. ప్రజల భద్రతే పోలీసుల ముఖ్య లక్ష్యం కావడంతో, ఎప్పటికప్పుడు తమ సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.వార్షిక మొబిలైజేషన్ శిక్షణల ద్వారా సిబ్బంది శారీరక ధారుడ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు మానసిక ధైర్యం, క్రమశిక్షణ, సమయపాలన వంటి లక్షణాలు అభివృద్ధి చెందుతాయని ఎస్పీ తెలిపారు. పోలీసు విభాగం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ ఫైరింగ్ ప్రాక్టీస్ కార్యక్రమంలో జిల్లా ఏఆర్ డిఎస్పీ వీరేష్, ఆర్ఐ నాగరాజు, శ్రీశైలం, ఆర్ఎస్ఐలు, వివిధ యూనిట్లకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ప్యాడి క్లినింగ్ మిషన్ వెంటనే ఏర్పాటు చేయాలి

- ఉపసర్పంచ్ రుద్రారం యాదగిరి

**సిద్దిపేట, ఏప్రిల్ 22( వుదయం ):** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ కొంగరి రవి, వైస్ చైర్మన్ కడదూరి నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు, సర్పంచ్‌లు మరియు పాలకవర్గ సభ్యుల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పద్మనాభునిపల్లి ఉపసర్పంచ్ రుద్రారం యాదగిరి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న ప్యాడి క్లినింగ్ మిషన్ గత కొన్ని సంవత్సరాలుగా తరచూ పాడవుతూ రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందన్నారు. ముఖ్యంగా కొనుగోలు సీజన్‌లో మిషన్ సరిగా పని చేయకపోవడంతో రైతులు రోజులు తరబడి వేచి చూడాల్సి వస్తోందని తెలిపారు.మిషన్ పనిచేయకపోవడంతో రైతులు తప్పనిసరిగా ప్రయివేట్ మిషన్లను ఆశ్రయించాల్సి వస్తోంది. దీంతో అదనపు ఖర్చులు భరించాల్సి రావడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యను గమనించిన ఏఎంసీ చైర్మన్ కొంగరి రవి వెంటనే స్పందిస్తూ, రైతుల సమస్యను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటామని తెలిపారు. త్వరితగతిన కొత్త ప్యాడి క్లినింగ్ మిషన్‌ను ఏర్పాటు చేసి రైతులకు ఉపశమనం కలిగించేందుకు కృషి చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు త్వరగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## అప్రమత్తతను కోల్పోతే చిన్న నిర్లక్ష్యం పెద్ద నష్టాలకు దారితీస్తుంది

- జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు

**గద్వాల ,ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి):** వేసవి సెలవులు మొదలయ్యాయి అంటే కుటుంబాలందరికీ ప్రయాణాల సందడి మొదలవుతుంది. ఊరికి వెళ్లడం, విహారయాత్రలు చేయడం, బంధువులతో కలసి సమయం గడపడం, ఇవి అన్నీ ఆనందాన్నిస్తాయి. అయితే ఈ సంతోష సమయంలోనే అప్రమత్తతను కోల్పోతే చిన్న నిర్లక్ష్యం పెద్ద నష్టాలకు దారితీయొచ్చని జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు హెచ్చరించారు. పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో చాలా ఇళ్లు రోజులు పాటు మూసివేసి ఉంటాయి. ఇదే సమయాన్ని దొంగలు లక్ష్యంగా చేసుకునే అవకాశముందని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. కాబట్టి ఇంటికి తాళం వేసి వెళ్లే ముందు నగదు, బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవడం మంచిదని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని మొబైల్ ఫోన్లతో అనుసంధానం చేసుకుంటే ఎక్కడ ఉన్నా ఇంటి పరిస్థితిని గమనించవచ్చు. అలాగే, నమ్మకమైన పొరుగువారు లేదా బంధువులకు తమ ప్రయాణ వివరాలు తెలియజేయడం ద్వారా ఇంటిపై కొంతమేర పర్యవేక్షణ కొనసాగుతుంది. ఇంటి వద్ద పోస్టులు లేదా పార్శిల్స్ పేరుకుపోవడం కూడా అనుమానాలకు దారితీస్తుంది కాబట్టి ముందుగానే వాటి కోసం ఏర్పాట్లు చేసుకోవాలి. రాత్రి సమయంలో ఇంటి బయట లైట్లు వెలిగేలా ఆటోమేటిక్ టైమర్లు అమర్చడం వల్ల ఇంట్లో ఎవరైనా ఉన్నట్టుగా భావించేందుకు సహాయపడుతుంది. ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించినా, అపరిచిత వాహనాలు ఇంటి చుట్టూ తిరిగినా వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రజల సహకారం ఉంటేనే చోరీలను సమర్థవంతంగా అరికట్టగలమని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇక వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో పాటు పిల్లల భద్రత కూడా కీలక అంశంగా మారింది. సరదాగా చెరువులు, కుంటలు, కాలువల్లో ఈతకు వెళ్లే పిల్లలు తెలియని లోతులు, మట్టి జారుడు ప్రాంతాలు, నీటి ప్రవాహం వంటి కారణాల వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. ప్రతి సంవత్సరం ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. మొత్తంగా చూస్తే, వేసవి సెలవులు కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన సమయం కూడా. పోలీసులు తమ వంతు బాధ్యతగా అప్రమత్తంగా ఉన్నప్పటికీ, ప్రజలు కూడా చైతన్యంతో వ్యవహరిస్తేనే చోరీలు, ప్రమాదాలు పూర్తిగా నివారించవచ్చు. చిన్న జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పెద్ద నష్టాలను తప్పించుకోవచ్చు—అదే నిజమైన భద్రత అని తెలియజేశారు.





## వడ్డేపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

**దౌల్తాబాద్, ఏప్రిల్ 22 (వుదయం):** గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.మేడ్చల్ విజన్ తెలంగాణ ఫౌండేషన్ సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ వడ్డేపల్లి రేణుక రాజా గౌడ్ తెలిపారు. గ్రామ ప్రజలు ఆరోగ్యవంతంగా జీవించాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా వైద్యులు గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కంటి సమస్యలపై అవగాహన కల్పిస్తూ జాగ్రత్తలు సూచించారు.ఇలాంటి వైద్య శిబిరాలు గ్రామ ప్రజల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో కూడా మరిన్ని శిబిరాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు.ఈ శిబిరంలో ఉప సర్పంచ్ మర్యాల స్వామి, వార్డు సభ్యుడు కరుణాకర్, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై శిబిరాన్ని విజయవంతం చేశారు.



## వాహనాలను ఎప్పటికప్పుడు కండిషన్ లో ఉంచుకోవాలి

- అదనపు ఎస్పి ఎండి రియాజ్ హుల్ హక్

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి) :** జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా పరిధిలో వినియోగంలో ఉన్న పెట్రోల్ కార్లు, ఎస్ హెచ్ ఓ వాహనాలను అదనపు ఎస్పీ ఎండి రియాజ్ ఉల్ హక్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనాల మెయింటెనెన్స్, వినియోగ పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ వాహనాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి రోజూ వాహనాలను శుభ్రపరచడం, వాటర్ సర్వీసింగ్ చేయించడం, సమయానుకూలంగా ఆయిల్ మార్చడం వంటి నిర్వహణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.రాత్రి సమయంలో నిర్వహించే పెట్రోలింగ్ మరింత సమర్థవంతంగా ఉండేలా అన్ని పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం తిరిగేలా చూడాలని, వాటికి జిపిఎస్ వ్యవస్థను అనుసంధానం చేసి ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని సూచించారు. పెట్రోలింగ్ సమయపాలన, కవరేజ్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.
అదేవిధంగా పోలీస్ వాహన డ్రైవర్లకు నిరంతర శిక్షణ కార్యక్రమాలు (వర్క్‌షాపులు) నిర్వహిస్తూ డ్రైవింగ్ నైపుణ్యాలు, ట్రాఫిక్ సైన్‌బోర్డులు, వాహన యాంత్రిక అంశాలపై అవగాహన పెంచాలని సూచించారు. డ్యూటీ సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండి రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని, విధుల్లో ఉన్నప్పుడు యూనిఫాం నిట్‌టర్న్ అవుట్ పాటించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎం టి ఓ, ఆర్ఐ విజయ్ భాస్కర్, పోలీస్ వాహన డ్రైవర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు



- రైతులకు మేలు చేయాలనేదే ప్రభుత్వం లక్ష్యం
- తొగుట మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**దుబ్బాక/ తొగుట, ఏప్రిల్ 22 ( వుదయం ):** దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, రైతులకు మేలు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని లింగాపూర్, ఎల్ బంజరపల్లి, జప్తి లింగారెడ్డి పల్లి, చందపూర్, ఎల్లారెడ్డి పేట, పెద్ద మాసంపల్లి, బండారుపల్లి, ఘణపురం తుక్కాపూర్, వెంకట్రావుపేట, గుడికందుల, వరదరాజుపల్లి, గోవర్ధనగిరి గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను తొగుట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి లతా నరేందర్ రెడ్డి ఆయా గ్రామ సర్పంచులు, ఏపీఎం ఏపీఎం బాబురావు, ఏవో మోహన్ లతో కలిసి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన వడ్లకు సరైన ధర అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అలాగే కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, కోఆపరేటివ్ సెక్రటరీ గంగరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా

## ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి



**సమ్మె ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తం**

- సుదూర ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోండి

**నాగర్ కర్నూల్, 22 (వుదయం ప్రతినిధి):** జిల్లాలో ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, సమ్మె కారణంగా సాధారణ రవాణా సేవలు దెబ్బతినే అవకాశమున్నందున, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ డిపో మేనేజర్ అధికారులకు స్పష్టం చేశారు. బుధవారం నాగర్ కర్నూల్ డిపోను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఆర్టీసీ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి చేపట్టిన సమ్మె వల్ల జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు...
ఈ సందర్భంగా డిపోలో అందుబాటులో ఉన్న బస్సుల సంఖ్య, నడుస్తున్న రూట్లు, ప్రయాణికుల రద్దీ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గ్రామీణ మరియు సుదూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.
**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.......,**
ప్రజల ప్రయాణ సౌకర్యాలు నిరంతరంగా కొనసాగడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. సమ్మె పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రజల అవసరాలు దెబ్బతినకుండా ఉండేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్యను అంచనా వేసి, ఆ మేరకు బస్సుల రాకపోకలను పెంచాలని ఆదేశించారు.
అలాగే, ఆర్టీసీ సిబ్బంది సమ్మెలో పాల్గొంటున్న పరిస్థితుల్లో సేవలు నిలిచిపోకుండా ఉండేందుకు ప్రైవేటు డ్రైవర్లు, కండక్టర్లను తాత్కాలికంగా నియమించాలని సూచించారు. వీరిని నియమించే సమయంలో సరైన ప్రమాణాలను పాటించడంతో పాటు, వారికి తగిన శిక్షణ ఇవ్వాలని కూడా అధికారులకు సూచించారు.ప్రైవేటు సిబ్బంది విధుల్లో పాల్గొనే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ భద్రత కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రయాణికుల్లో భయం లేకుండా, నమ్మకంతో ప్రయాణించే వాతావరణం కల్పించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. అనంతరం...........అవసరమైతే ప్రైవేటు బస్సుల యజమానులతో సమన్వయం చేసుకుని అదనపు సర్వీసులను అందుబాటులోకి తేవడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన సూచించారు. డ్రైవర్ నియామక ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు లేని, పూర్తి ఆరోగ్యవంతులైన డ్రైవర్లను మాత్రమే తాత్కాలిక పద్ధతిలో నియమించాలని స్పష్టం చేశారు. ప్రయాణికుల భద్రతకు ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ....... తాత్కాలికంగా నియమితులయ్యే డ్రైవర్లు మరియు కండక్టర్లకు జిల్లా పోలీస్ శాఖ పూర్తి భద్రత కల్పిస్తుందని హామీ ఇచ్చారు. వారు విధులు నిర్వర్తించేందుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా పోలీస్ శాఖ సహకరిస్తుందని, అదే సమయంలో తాత్కాలిక సిబ్బందిపై ఎవరైనా దుర్వ్యవహారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజా రవాణా సేవలు సజావుగా సాగేందుకు శాంతి భద్రతలను కట్టుదిట్టం చేస్తామని ఆయన పేర్కొన్నారు.




## ప్రయివేట్ వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

**వికారాబాద్ ,ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి):** బొంరాస్ పేట:ప్రయివేట్ వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అంటూ మండల కేంద్రం లోని ZPHS పీఎం శ్రీ పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఆ పాఠశాల HM హరిలాల్ ఆధ్వర్యం లో 202627 సంవత్సరానికి గాను విద్యార్థులు బడిలో చేరుటకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల కేంద్రం లోని పీఎం శ్రీ ZPHS పాఠశాల నందు ఒక్క సబ్జెక్టు బోధించుటకు నలుగురు ఉపాధ్యాయుల చొప్పున 30 మంది నిష్ణాతులైన ఉపాధ్యాయులున్నారని, డిజిటల్ తరగతులు నిర్వ హిస్తారని, అల్పాహారం, మధ్యాహ్న భోజనం, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, స్కూల్ డ్రెస్సులు విద్యార్థులకు అందజేస్తారని విశాలమైన తరగతి గదులలో పాటు ఆట మైదానం కూడా పాఠశాలలో ఉన్నందున మండల పరిధిలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని HM హరిలాల్ మరియు భాకారం మల్లయ్య ఉపాధ్యాయ బృందం కోరారు. అదేవిధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, యువజన సంఘ , మహిళా సంఘం సభ్యులు అందరూ కూడా విధిగా ఆయా గ్రామాల్లో ఉన్న విద్యార్థుల తలిదండ్రులకు అవగాహన కల్పించి విద్యార్థులను పీఎం శ్రీ ZPHS పాఠశాల నందు చేర్పించుటకు సహాయ సహకారాలు అందించాలని ఉపాధ్యాయ బృందం సభ్యులు విజ్ఞప్తి చేశారు.భురహన్ పూర్ గ్రామం లో 7గురు విద్యార్థులు నాందార్ పూర్ గ్రామం లో 13 మంది విద్యార్థులు బడి బాట కార్యక్రమంలో పాఠశాలలో చేరుటకు అంగీకరించినట్లు HM తెలిపారు. ఈ బడి బాట కార్యక్రమం లో నాందార్ పూర్ లో HM హరి లాల్ తో పాటు నామ్య నాయక్, శివరాజ్, సాహెబ, వందన, మాధవ రెడ్డి, పాల్గొనగా, భురహన్ పూర్ లో బాకారం మల్లయ్య తో పాటు బాకారం చంద్రశేఖర్, అనిల్ కుమార్, లక్ష్మి కాంత్, గోపాల్, ఇజాజ్ హైమద్, భవాని, స్రవంతి తదితర ఉపాధ్యాయ బృందం సభ్యులు పాల్గొన్నారు



## మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి
- కొండాపూర్ మండలం తేర్పోల్, ఎదురుగుడెం గ్రామాల్లో మహిళా సమాఖ్య భవనాలకు భూమి పూజ చేసిన నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి ,వుదయం :** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తుందని టీజీ ఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలరెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిదిలోని తేర్పోల్, ఎదురుగూడెం గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ రూ 10 లక్షల తో నిర్మంచే మహిళా సమాఖ్య భవనాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్మల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల పక్షపాతి అని, మహిళల కోసం ప్రత్యేకంగా సఃఓఏమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రతి మహళను కోటీశ్వరురాలిని చేసేందుకు డ్వాక్రా సంఘాల ద్వారా పావల వడ్డీకే రుణాలను అందించడం జరిగిందన్నారు. రాష్ట్రవలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ఇవే కాకుండా మహిళా సంఘాల సభ్యలకు ఇందరిమ్మ చీరలు, మహిళల పేరుపైన నూతన రేషన్ కార్డులు, ప్రస్తుతం ఇళ్ళు లేని వారికి మహిళల పేరుమీదనే ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకునేందుకు ప్రభుత్వం విడతల వారీగా రూ 5 లక్షల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. గత పాలకుల మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదన్నారు. గత 10 సంవత్సరాల గ్రామంలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సర్పంచ్ సతీష్, కాంగ్రెస్ నాయకులు నర్సింహారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వెంకటేశం గౌడ్. నర్సింలు, ప్రభుదాసు, అశోక్, గోపాల్ తో పాటు పంచాయతీ సభ్యులు, ఐకెపి వీఓలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ జరగాలి

- నిజాన్ని వెలికి తీయాలి అబద్ధాన్ని స్వాగతించవద్దు
- జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్‌పర్సన్, కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్, ఏప్రిల్ 22 (వుదయం ):** జిల్లాలో మీడియా ప్రతినిధులకు అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్‌పర్సన్, కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆమె అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, డిపిఆర్ఓ మరియు ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో భాగంగా అక్రిడిటేషన్ కార్డుల కోసం అందిన దరఖాస్తుల సంఖ్య, దరఖాస్తు విధానం వంటి అంశాలపై డిపిఆర్ఓ నుండి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రభుత్వ పథకాలు మరియు కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా ఒక ప్రధాన వేదికగా ఉంటుందని తెలిపారు. అందువల్ల అక్రిడిటేషన్ ప్రక్రియలో ఎలాంటి వివక్ష లేకుండా నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలని సూచించారు.అక్రిడిటేషన్ కార్డుల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తును కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హత ప్రమాణాలు పూర్తి చేసిన నిజమైన జర్నలిస్టులకు మాత్రమే కార్డులు జారీ చేయాలని స్పష్టం చేశారు. అవసరమైన పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో తనిఖీ చేయాలని, అనర్హులకు కార్డులు జారీ కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.నకిలీ ధృవపత్రాలు సమర్పించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే అభ్యంతరాల స్వీకరణకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి, వచ్చిన ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు.మీడియా ప్రతినిధులు తమ వృత్తి నైతిక విలువలను పాటిస్తూ సమాజానికి బాధ్యతాయుతంగా సేవలందించాలని, నిజమైన సమాచారం ప్రజలకు చేరవేయడంలో తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు.జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని, ప్రతి దశలో పారదర్శకతను పాటిస్తూ ఎటువంటి వివాదాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.డెస్క్ జర్నలిస్టుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డిపిఆర్ఓ రామచంద్ర రాజు, డిప్యూటీ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ భూపాల్, కమిటీ సభ్యులు అశోక్, గోపాల్ గౌడ్, దేవరాజ్, శ్రీధర్, ఫరూక్ హుస్సేన్, శంకర్ దయాల్ చారి, సురేందర్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస చారి, ఏపీఆర్ఓ బాబురావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- దుబ్బాక ఏఎంసీ చైర్మన్ కొంగరి రవి

**దుబ్బాక, ఏప్రిల్ 22 (వుదయం):** ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక ఏఎంసీ చైర్మన్ కొంగరి రవి, ఏపీఎం టేక్మాల్ రామకృష్ణ అన్నారు.బుధవారం దుబ్బాక మండల పరిధిలోని పద్మనాభుని పల్లి, తిమ్మాపూర్, అప్పనపల్లి గ్రామాల్లో ఏఎంసీవైస్ చైర్మన్ కడదూరి నరేందర్ రెడ్డి డైరెక్టర్లు మట్ట కిషన్ రెడ్డి రామవరం మహేందర్ రెడ్డి లతో పాటు సర్పంచులు వేముల అరుణ రాజేశం, గుర్రాల శ్రీనివాస్, కొండి రాజి రెడ్డి, ఉప సర్పంచులు యాదగిరి,విజయ్ కుమార్ గౌడ్ లతో కలిసి ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం మిగతా 11 గ్రామాల్లో కొబ్బరికాయలు కొట్టి వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ కొంగరి రవి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలగకుండా గ్రామీణ ప్రాంతాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించడం జరుగుతుందన్నారు.రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వం క్వింటాల్ వరి ధాన్యానికి 2389/ మద్దతు ధర కేటాయించడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే నేరుగా రైతుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులు దళారుల



మాటలను నమ్మి మోస పోకుండా ప్రభుత్వం కేటాయించిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా వడ్ల కొనుగోలు చేపట్టాలని ఏఎంసీ చైర్మన్ కి తిమ్మాపూర్ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లు గారి రామచంద్రారెడ్డి, దుబ్బాక రైతు ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ తీపిరెడ్డి రంగా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీసీ పర్శరాములు,సీఏలు గౌతమి, రవి, కనకరాజు, సత్యపాల్, బుక్ కిపర్లు,ఆయా గ్రామాల రైతులు, హమాలీ కార్మికులు తదితరులు ఉన్నారు.



## లంచగొండి వ్యవస్థ పై ఏసీబీ కొరడా

**ఆర్డిఓ, మహిళా సి ఐ, ఎస్ ఐ లను ఒకేరోజు అరెస్ట్ చేసిన ఏసీబీ**

**నారాయణపేట, ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) :** అవినీతి అధికారులపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఉక్కుపాదం మోపుతోంది. ప్రజల సేవ కోసం నియమితులైన కొందరు అధికారులు లంచాల కోసం చేతులు చాచడం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా మంగళవారం ఒక్కరోజే ముగ్గురు అధికారులు నారాయణపేటలో ఆర్డీవో రాంచందర్ నాయక్ , వికారాబాద్ జిల్లాలో ఇద్దరు మహిళా పోలీస్ అధికారులు లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

**బర్త్ సర్టిఫికెట్ల కోసం ఆర్డీవో లంచం....**

నారాయణపేట జిల్లాలో ఒక ఉన్నత స్థాయి అధికారి అయిన ఆర్డీవో రామచంద్రనాయక్ 25వేల రూపాయల నగదును లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఉట్కూరు మండలానికి చెందిన ఓ వ్యక్తి ఐదు జనన ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నాడు. కాగా వీటిని మంజూరు చేసేందుకు ఆర్డిఓ 8 నెలల నుండి ఇబ్బంది పెడుతున్నాడని తీవ్ర మనస్థాపం చెందిన ఆ వ్యక్తి ఏసీబీ అధికారులను సంప్రదించారు. దీనితో వారు రంగంలోకి దిగి ఆర్డిఓ రామచందర్ నాయక్ 25 వేల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఎసిబి డీఎస్పీ బాలకృష్ణ తోటి సిబ్బంది రెడ్ హ్యాండెడ్ గా ఆర్డీవోను పట్టుకున్నారు.

**బెయిల్ కోసం లంచం ....**

వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్‌కు చెందిన సీఐ సరోజ, ఎస్సై రాణి ఒక వరకట్న వేధింపుల కేసులో నిందితులకు స్టేషన్ బెయిల్ ఇవ్వడానికి రూ.60 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. తాండూరుకు చెందిన ఓ వ్యక్తి నుంచి ముందుగా రూ.20 వేల తీసుకున్న వారు, మిగిలిన డబ్బు కోసం పదేపదే ఒత్తిడి చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం బాధితుడి నుంచి మిగిలిన రూ.20 వేల తీసుకుంటుండగా, ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా వారిని పట్టుకున్నారు. ఈ ఘటనతో పోలీస్ శాఖలో అవినీతి నిర్మూలనపై మరోసారి చర్చ మొదలైంది. అవినీతి చేసిన వారు ఎవరైనా తప్పించుకోలేరని ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే చట్టం వారి పక్షాన నిలుస్తుందని ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా సరే లంచం అడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1064 సంప్రదించాలని ఆయన ప్రజలను కోరారు.

## విద్యార్థుల ప్రతిభకు వేదికగా చదువుల పండుగ

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి) :** విద్యార్థుల ప్రతిభకు చదువుల పండగ కార్యక్రమం ఒక వేదికగా నిలిచిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. నారాయణపేట జిల్లాలో ఎఫ్ ఎల్ ఎన్ , ఎల్ ఐ పీ అమలులో మంచి పురోగతి సాధిస్తున్నాయని, ఈ నవకల్పనలు రాష్ట్ర విద్యాశాఖకు దిక్సూచిగా మారాలని ఆయన ఆకాంక్షించారు.నారాయణపేట జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం. జిల్లా కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన చదువుల పండుగ 2.0 కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథిగా హాజరై సరస్వతీ మాత చిత్రపటానికి పూజలు నిర్వహించి, జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు మూడేళ్ల కృషికి ఫలితం ఈ చదువుల పండగ 2.0. కార్యక్రమం అన్నారు. తాను రంగారెడ్డి జిల్లాలో ఉన్నప్పుడు నారాయణ పేట జిల్లాలో కొనసాగే విద్యా అభివృద్ధికి చేసున్న వినూత్న కార్యక్రమాల గురించి విన్నానని, తర్వాత




కలెక్టర్లు కోయ శ్రీహర్ష, సిక్తా పట్నాయక్ లు జిల్లాలో విద్యాభివృద్ధికి చేసిన కృషిని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులు తలచుకుంటే ఏదైనా సాధించగలరని ఆయన తెలిపారు. భవిషత్తు విద్యార్థులది అన్నారు. ఇప్పటి వరకు తాను కలెక్టర్ గా చేసిన మూడు జిల్లాల లో ఇలాంటి విద్యా కార్యక్రమాలను చూడలేదని చెప్పారు. సమయం లేక మిగతా అన్ని ప్రదర్శనలు చూడలేక పోతున్నానని, కానీ అన్నింటిని రికార్డు చేసి తనకు పంపిస్తే తప్పకుండా చూస్తానని కలెక్టర్ విద్యా శాఖ అధికారులకు సూచించారు. అంతకు ముందు కలెక్టర్ ప్రతీక్ జైన్ స్టాళ్లను సందర్శించి విద్యార్థులను అభినందించారు. ప్రతి స్టాల్‌ను పరిశీలించి, రీడింగ్, స్పెల్‌బీ, క్విజ్, గణితం వంటి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు విద్యా అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. కాగా ఈ కార్యక్రమం విద్యార్థులలో అభ్యాసంపై ఆసక్తి పెంపొందించడంతో పాటు వారి ప్రతిభను వెలికితీయడానికి ఒక సమర్థ వేదికగా నిలిచింది.
మండల స్థాయి పోటీల్లో విజేతలైన 3, 4, 5, 6, 7 తరగతుల విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించిన తెలుగు, ఆంగ్లం, గణితం పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అదనంగా 6 మరియు 7 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీల్లో కూడా విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పాల్గొన్నారు.

**రాష్ట్రంలోనే మొదటిసారి వినూత్న పోటీలు**

విద్యార్థులు ఎఫ్‌ఎల్‌ఎన్ సామర్థ్యాలకు అదనంగా ఎల్బీ రీడింగ్, కాంప్రహెన్షన్, రైటింగ్, మెమరీ టెక్నిక్స్, వేదిక్ మ్యాథమెటిక్స్ వంటి అంశాలపై పోటీలను నిర్వహించడం రాష్ట్రంలోనే ఇదే మొదటిసారి కావడం విశేషం.ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థలు తమ విద్యా కార్యక్రమాలను ప్రదర్శిస్తూ ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశాయి. బోష్ సంస్థ సి ఎస్ ఆర్ సహకారంతో అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రదర్శించబడ్డాయి.
ఉన్నత పాఠశాల స్థాయిలో అమలు చేస్తున్న కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని, వీటిని మరింత పద్ధతిగా, పకడ్బందీగా అమలు చేసి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కట్టుబడి ఉన్నామని డీఈఓ తెలిపారు. జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ విద్యాసాగర్, సెక్టోరియల్ అధికారులు నాగార్జున, శ్రీనివాస్, సైన్స్ అధికారి భాను ప్రకాష్, తదితరులు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సెక్టోరల్ అధికారులు, మరియు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్, ఏప్రిల్ 22 (వుదయం):** ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పని చేస్తూ, సమ్మె ప్రభావాన్ని తగ్గించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన రవాణా సౌకర్యం అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాలోని మెదక్, నర్సాపూర్ బస్ డిపోల నుంచి బస్సులు నడిపేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మెదక్ డిపో నుంచి 100 బస్సులు, నర్సాపూర్ డిపో నుంచి 34 బస్సులు నడుస్తున్నాయని వివరించారు. .ఎమర్జెన్సీ అవసరాల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 9391942254 నంబర్ అందుబాటులో ఉంచామని, అవసరమైతే ప్రజలు సంప్రదించాలని కోరారు.ప్రజల అవసరాలను దుర్వినియోగం చేస్తూ ఎవరైనా ప్రైవేట్ వాహనదారులు అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీపీఆర్ఓ రామచంద్ర రాజు పాల్గొన్నారు.

### 100% ఇథనాల్ మిశ్రమ లక్ష్య సాధనపై దృష్టి పెట్టాలి: మంత్రి నితిన్ గడ్కరీ



దిల్లీ: పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో, ముడిచమురు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నందున.. ఇంధన రంగంలో స్వయంసమృద్ధిని సాధించే దిశగా మనదేశం అడుగులు వేయాలని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. సమీప భవిష్యత్తులో పెట్రోల్‌లో 100% ఇథనాల్ మిశ్రమ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. పెట్రోలులో 20% ఇథనాల్ కలిపే ప్రక్రియను (ఇ20) 2023లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. తుప్పు పట్టకుండా, ఇతర సమస్యల నివారణకు ఇంజిన్‌లో చిన్నపాటి మార్పులు చేయడం ద్వారా ఇ20 పెట్రోలుతో వాహనాలను నడపొచ్చు. 2027 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్న కార్పొరేట్ యావరేజ్ ఫ్యుయల్ ఎఫిషియెన్సీ-3 ప్రమాణాల వల్ల విద్యుత్, మిశ్రమ ఇంధన వాహనాలపై స్వల్ప ప్రభావమే ఉంటుందని మంత్రి తెలిపారు.




# భారతీయ ఎగుమతిదార్లు అమెరికా కొనుగోలుదార్లను సంప్రదించాలి



వివిధ దేశాల ఉత్పత్తులపై విధించిన ప్రతీకార సుంకా (టారిఫ్)లను తిరిగి ఇచ్చేసే (రిఫండ్) ప్రక్రియను అమెరికా ప్రారంభించింది. భారతీయ ఎగుమతిదారులు కూడా తమకు రావాల్సిన మొత్తాన్ని కోరేందుకు అమెరికా కొనుగోలుదార్లతో చురుగ్గా సంప్రదింపులు జరపాలని మేధో సంస్థ గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనీషియేటివ్ (జీటీఆర్ఐ) సూచించింది. 'అమెరికా ప్రభుత్వం వాపసు చేసే మొత్తం, అక్కడి దిగుమతిదారులకు చేరుతుంది. వాటిని నేరుగా క్లెయిమ్ చేయడానికి వివిధ దేశాల ఎగుమతిదారులకు చట్టపరమైన హక్కు లేదు. అందుకే సంప్రదింపులు జరపడం ద్వారా వాటా కోరాల'ని జీటీఆర్ఐ సూచించింది. 2025 ఏప్రిల్ 2 నుంచి అమెరికా విధించిన సుంకాలు అనేక భారతీయ ఉత్పత్తుల ఎగుమతిని ప్రభావితం చేశాయని జీటీఆర్ఐ తెలిపింది. ఇప్పుడు మొత్తం రిఫండ్ సుమారు 166 బిలియన్ డాలర్లు (రూ.15 లక్షల కోట్లు) కాగా, అందులో 12 బి.డాలర్లు (సుమారు రూ.1.12 లక్షల కోట్లు) మన దేశం నుంచి వెళ్లిన వస్తువులకు సంబంధించినవని పేర్కొంది. రిఫండ్‌లు పొందడానికి యూఎస్ దిగుమతిదారులు షిప్‌మెంట్ డేటా, టారిఫ్ లైన్‌లు, చెల్లింపు రుజువుతో కూడిన వివరణాత్మక క్లెయిమ్‌లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయాలి. అమెరికా విధించిన ప్రతీకార సుంకాలు 2025 ఏప్రిల్ 2న 10 శాతంతో ప్రారంభమై, ఆగస్టు 7 నాటికి 25 శాతానికి, ఆగస్టు 28 నాటికి 50 శాతానికి పెరిగాయి. 2026 ఫిబ్రవరి ప్రారంభం వరకు అదే స్థాయిలో కొనసాగాయి. ఫిబ్రవరి 20న అమెరికా సుప్రీంకోర్టు తీర్పు 'ట్రంప్ టారిఫ్‌ల మొత్తం ఫ్రేమ్‌వర్క్'ను రద్దు చేసింది. తద్వారా ఆ టారిఫ్‌లు చట్టబద్ధంగా చెల్లనివిగా మారి, వాపసు చేయాల్సిన పరిస్థితికి దారి తీసింది. అమెరికాకు మన దేశం చేసే ఎగుమతుల్లో సుమారు 53 శాతంగా ఉన్న జౌళి ఉత్పత్తులు, దుస్తులు ఈ అధిక సుంకాలను ఎదుర్కొన్నాయి. మన దేశానికి సంబంధించి అంచనా వేసిన 12 బి.డాలర్లలో ఈ రంగం వాటా సుమారు 4 బి.డాలర్లు, ఇంజినీరింగ్ వస్తువుల వాటా మరో 4 బి.డాలర్లు, రసాయనాల వాటా 2 బి.డాలర్లు కాగా, ఇతర రంగాల వాటా తక్కువగా ఉంటుందని జీటీఆర్ఐ వ్యవస్థాపకులు అజయ్ శ్రీవాస్తవ వెల్లడించారు.

# నష్టాల్లో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం ఉదయం నష్టాల్లో ట్రేడింగ్‌ను మొదలుపెట్టాయి. ఉదయం 9.40 సమయంలో సెన్సెక్స్ 563 పాయింట్లు కోల్పోయి 78,709 వద్ద, నిఫ్టీ 137 పాయింట్ల నష్టంతో 24,439 వద్ద కొనసాగుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 31 పైసలు తగ్గి రూ. 93.75 వద్ద ఉంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కాల్పుల విరమణను ఏకపక్షంగా పొడిగించినా.. హర్మూజ్ దిగ్బంధనం కొనసాగించడంతో చమురు కష్టాలు ఇప్పట్లో గట్టెక్కని పరిస్థితి నెలకొంది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పాక్ పర్యటన కూడా వాయిదా పడటం ప్రతికూల సంకేతాలను పంపింది. అంతర్జాతీయ మార్కెట్లు కూడా నష్టాల్లోనే ఉన్నాయి. హాంకాంగ్ సూచీ 1.11 శాతం, దక్షిణ కొరియాకు చెందిన కోస్పీ సూచీ 0.54 శాతం, జపాన్ నిక్కీ 0.83 శాతం పతనం అయ్యాయి. ఇక అమెరికా మార్కెట్లు కూడా నష్టాల్లోనే ట్రేడింగ్‌ను ముగించాయి.

# 3 ఏళ్ల ఓఎస్ అప్‌డేట్స్‌తో మోటో ఎడ్జ్ 70 ప్రో..




ప్రముఖ మొబైల్ తయారీ కంపెనీ మోటోరొలా తన ఎడ్జ్ సిరీస్‌లో కొత్త స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేసింది. ఎడ్జ్ 70 ప్రో పేరిట మిడ్ రేంజ్ సెగ్మెంట్‌లో కొత్త ఫోన్‌ను విడుదల చేసింది. 6500 mAh బ్యాటరీ, 50 ఎంపీ కెమెరా వంటి ఫీచర్లతో తీసుకొచ్చింది. ధర, ఫీచర్ల వివరాల్లోకి వస్తే.. మోటోరొలా ఎడ్జ్70 ప్రో ఆండ్రాయిడ్ 16తో కూడిన హెలో యూఐతో పనిచేస్తుంది. మూడేళ్ల పాటు ఓఎస్, మూడేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్‌తో తీసుకొచ్చింది. ఇందులో 6.8 అంగుళాల సూపర్ హెచ్‌డీ ఎక్స్‌ట్రీమ్ అమోలెడ్ 10 బిట్ డిస్‌ప్లే ఇచ్చారు. 144 Hz రిఫ్రెష్ రేటు, 5200 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తోంది. ఐపీ68, ఐపీ 69 రేటింగ్‌తో పనిచేస్తుంది. మిలటరీ గ్రేడ్ MIL-STD 810H డ్యూరబిలిటీ సర్టిఫికేషన్ ఉంది. మీడియాటెక్ డైమెన్సిటీ 8500 ఎక్స్‌ట్రీమ్ ప్రాసెసర్, ఇన్-డిస్‌ప్లే ఫింగర్‌ప్రింట్ సెన్సర్‌తో వస్తోంది. సోనీ ఎల్‌వైటీ-710తో కూడిన 50 ఎంపీ ప్రధాన కెమెరా ఇచ్చారు. 50 ఎంపీ అల్ట్రావైడ్ యాంగిల్ కెమెరా, మూడో సెన్సర్ ఉంది. 50 ఎంపీ ఫ్రంట్ కెమెరా ఇచ్చారు. 6500 ఎంఏహెచ్ బ్యాటరీ, 90W వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయం ఉంది. 5W వైర్డ్ రివర్స్ ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయం ఉంది. వైఫై 6ఈ, బ్లూటూత్ 5.4, ఎన్ఎఫ్‌సీ, యూఎస్‌బీ టైప్-సి సదుపాయాలు ఉన్నాయి. దీని బరువు 190 గ్రాములు ఉంటుంది.

# హెచ్‌సీఎల్ టెక్ లాభం రూ.4,488 కోట్లు




ఐటీ దిగ్గజం హెచ్‌సీఎల్ టెక్, 2025-26 జనవరి-మార్చి త్రైమాసికంలో రూ.4,488 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. 2024-25 ఇదే కాల లాభం రూ.4307 కోట్లతో పోలిస్తే ఇది 4.2% అధికం. ఏఐ (కృత్రిమమేధ) ఆధారిత సేవలకు గిరాకీ భారీగా పెరగడం ఇందుకు దోహదం చేసింది. కార్యకలాపాల ఆదాయం రూ.30,246 కోట్ల నుంచి 12.34% పెరిగి రూ.33,981 కోట్లకు చేరింది. త్రైమాసికం వారీగా చూస్తే లాభం 10.10%, ఆదాయం 0.32% పెరిగాయి. 2025-26 పూర్తి ఆర్థిక సంవత్సరానికి కంపెనీ రూ.16,642 కోట్ల లాభాన్ని ఆర్జించింది. 2024-25 లాభం రూ.17,390 కోట్ల కంటే ఇది 4.35% తక్కువ. 2025-26 మొత్తానికి ఆదాయం 11.18% వృద్ధితో రూ.1,30,144 కోట్లుగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరమంతా అనిశ్చిత గిరాకీ వాతావరణం కనిపించిందని హెచ్‌సీఎల్ టెక్ సీఈఓ, ఎండీ సి విజయ్‌కుమార్ పేర్కొన్నారు. 'సమీక్షా త్రైమాసికంలో మా పనితీరు అంచనాల కంటే తక్కువగా నమోదైంది. మా వ్యాపారంలో కొన్ని విభాగాలు కాస్త వెనకడుగు వేశాయి. క్లయింట్ల వ్యయాలు తగ్గడం, నిర్ణయాలు ఆలస్యంగా తీసుకోవడం ఇందుకు కారణం. ఏఐ ఆధారిత సేవలు మాత్రం పుంజుకున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏఐ అవకాశాల నుంచి ప్రయోజనాలు పొంది, కంపెనీ మంచి స్థానంలో నిలబడగలద'ని ఆయన ధీమా వ్యక్తం చేశారు. విభాగాల వారీగా చూస్తే.. సమీక్షా త్రైమాసికంలో ఐటీ, బిజినెస్ సర్వీసెస్ విభాగం 4.3%, ఇంజినీరింగ్-ఆర్ అండ్ డీ సర్వీసెస్ (ఈఆర్ అండ్ డీ) 3.8% వృద్ధిని సాధించాయి. సాఫ్ట్‌వేర్ విభాగంలో ఆదాయం 14.1% తగ్గింది. ప్రాంతాల వారీగా చూస్తే భారత్ 5.3%, అమెరికా 4.9% వృద్ధి కనబరచగా, ఐరోపా మార్కెట్ 2.9% తగ్గింది. కొత్త ఒప్పందాల విలువ(టీసీవీ) 1936 మి. డాలర్లుగా నిలిచింది. 2025-26 మొత్తంమీద 9323 మి. డాలర్ల విలువైన ఆర్డర్లు లభించాయి. 2026-27కు అంచనాలివీ: టారిఫ్ సంక్లిష్టతలు, క్లయింట్ల వ్యయాలు తగ్గిన కారణంగా గిరాకీ వాతావరణంలో ఊగిసలాటలు కనిపించినా 2026-27 ఆదాయ వృద్ధి అంచనాను (స్థిర కరెన్సీ వద్ద) 1-4 శాతంగా కంపెనీ పేర్కొంది. ఏఐ వల్ల, సంప్రదాయ విభాగాల్లో ఒప్పంద విలువ 2-3% తగ్గుతుందన్నది అంచనా. 11,744 మంది ఫ్రెషర్ల నియామకం: సమీక్షా త్రైమాసికంలో నికరంగా 802 మంది ఉద్యోగులను కంపెనీ జత చేసుకోవడంతో, మొత్తం సిబ్బంది సంఖ్య 2,27,181కి చేరింది. సమీక్షా త్రైమాసికంలో 1712 మందిని, పూర్తి ఆర్థిక సంవత్సరంలో 11,744 మంది ఫ్రెషర్లను కంపెనీ తీసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి నియామక లక్ష్యాలను సంస్థ వెల్లడించలేదు. 2026-27 ఏడాదికి కంపెనీ బోర్డు ఒక్కో షేరుకు రూ.24 మధ్యంతర డివిడెండును ప్రకటించింది. ఏప్రిల్ 25ను రికార్డు తేదీగా నిర్ణయించింది. చెల్లింపు మే 5న జరుగుతుంది.




### తమ్ముడు హార్దిక్‌తో విభేదాలు.. స్పందించిన కృనాల్ పాండ్య



ముంబయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ సమయంలో హార్దిక్ ఔటైన తర్వాత కృనాల్ పాండ్య పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నాడు. అతడిని చూస్తూ హార్దిక్ డగౌట్‌కు వెళ్లడం సోషల్ మీడియాలో వీడియోలు వైరల్‌గా మారాయి. దీంతో వీరిద్దరి మధ్య విభేదాలు వచ్చాయని కొత్త చర్చకు తెర లేపింది. అయితే, వాటిపై వస్తోన్న వార్తలను కృనాల్ కొట్టిపడేశాడు. ఈ వీడియోను ఆర్సీబీ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. డానిష్ @ మిస్టర్ నాగ్స్ అడుగుతూ.. "మీ ఇద్దరి బంధం బాగుంది కదా? లేకపోతే ఏదైనా గొడవా?" అని ప్రశ్నించారు. అంతా బాగుందని కృనాల్ సమాధానం ఇచ్చాడు. ఇక లఖ్‌నవూ యువ ఆటగాడు ముకుల్ చౌదరిని స్లెడ్జ్ చేశాడంటూ వస్తోన్న ఆరోపణల పైనా కృనాల్ స్పందించాడు.

# ధోని కఠిన శిక్షణ..

## నా ఆలోచనను మార్చింది: వినోద్ భాటియా


క్రీడాకారులకు ఆర్మీ, వాయు, నేవీలో గౌరవ హోదాలను కేటాయిస్తూ ఉండటం సహజం. అర్హత పరీక్షలు రాసి వచ్చిన వారి మాదిరిగా వీరికి కఠిన శిక్షణ తప్పనిసరి ఏమీ కాదు. అలాగే, ఏదైనా విపత్కర పరిస్థితుల్లో తమ సేవలను అందించాలనుకుంటే ఆయా విభాగాలకు వెళ్లవచ్చు. ఇందులోనూ తప్పనిసరిగా పాల్గొనాలనే నిబంధన ఉండదు. అయితే, టీమ్ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని మాత్రం తన లెఫ్టినెంట్ కర్నల్ పదవికి న్యాయం చేశారు. కఠినమైన శిక్షణనూ తీసుకోవడం గమనార్హం. నియంత్రణ రేఖ వద్ద పహారాకూ వెళ్లారు. దీంతో ధోనికి హోదా ఇవ్వడంపై మొదట్లో ఉన్న తన ఆలోచనాతీరులో మార్పు వచ్చినట్టు విశ్రాంత లెఫ్టినెంట్ జనరల్ వినోద్ భాటియా వెల్లడించారు. ఎలాంటి శిక్షణ లేకుండానే ఇలా మెరూన్ బెరెట్‌ను ఇవ్వడం తప్పుడు సంకేతాలు పంపుతుందని భావించా" అని వినోద్ భాటియా తెలిపారు. అయితే కఠినమైన పారాజంపింగ్ శిక్షణను ధోని విజయవంతంగా పూర్తిచేయడాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. "దేశం కోసం ఎంఎస్ ధోని చాలా సేవలు అందించారు. టీమ్ఇండియా గర్వపడేలా చేశారు. అతడిపట్ల నేనూ గర్వపడ్డా. 'కెప్టెన్ కూల్' అని అభిమానులు పిలుచుకుంటారు. ఓ సందర్భం లో ఎత్తు నుంచి దూకడం తనకు చాలా భయమని నాతో చెప్పినట్లు గుర్తు. ఇలాంటి కఠినమైన శిక్షణ ఎలా పూర్తి చేస్తాడో అని అనుకున్నా. కానీ, వాటన్నింటినీ పక్కన పెట్టేసి పారా ట్రూపర్ జంప్స్‌ను పూర్తి చేసేశాడు. యూనిఫామ్ గౌరవాన్ని నిలబెట్టాడు. సిసలైన



తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'వీకే సింగ్ మా చీఫ్‌గా ఉన్నారనుకుంటా. భారత జట్టుకు సారథిగా వ్యవహరించిన ఎంఎస్ ధోనికి గౌరవ లెఫ్టినెంట్ కర్నల్ పదవి ఇవ్వాలని నిర్ణయించారు. నేను కాస్త సంకోచంలో పడ్డా. పారాచూట్ అర్హత కలిగిన సిబ్బందికి ఇచ్చే మెరూన్ బెరెట్ అత్యంత ప్రతిష్ఠాత్మకమైనది. పారాట్రూపర్ కావాలంటే తప్పకుండా ఆరు నెలల ప్రొబేషన్ పీరియడ్‌లో కఠిన శిక్షణ తీసుకోవాలి. ఇది చాలా కష్టమైంది కూడానూ. ఇక్కడ సెలక్షన్ రేట్ కేవలం 20 శాతం మాత్రమే. కానీ, సైనికుడిగా వ్యవహరించాడు. జమ్ముకశ్మీర్‌లో మా యూనిట్‌తో కలిసి సేవలు అందించాడు. మిగతావారిలోనూ చాలా స్ఫూర్తి నింపాడు. నా ఆలోచనా తీరును పూర్తిగా మార్చేశాడు" అని ధోనిపై వినోద్ భాటియా ప్రశంసల వర్షం కురిపించారు. ఎంఎస్ ధోనికి 2011లో లెఫ్టినెంట్ కర్నల్ గౌరవ హూదా వరించింది. 2015లో పారాచూట్ శిక్షణను పూర్తి చేసి పారాట్రూపర్‌గా అర్హత సాధించారు. దీంతో 'మెరూన్ బెరెట్', 'పారా వింగ్' చిహ్నాలను ధరించేందుకు అనుమతి సాధించినట్లైంది.

### భారత లీగ్‌లో ఆడినందుకు..

# ఆసీస్ మాజీ ప్లేయర్‌పై నిషేధం



ఆస్ట్రేలియా వెటరన్ పేసర్ పీటర్ సిడిల్‌పై ఓ లీగ్ నిషేధం విధించింది. దానికి కారణం భారత్‌కు చెందిన ఓ లీగ్‌లో ఆడినందుకు పీటర్ సిడిల్‌పై వేటు పడటం గమనార్హం. ఆ లీగ్‌కు బీసీసీఐ అనుమతి లేదు. టీ20 బ్లాస్ట్‌కు వ్యక్తిగత కారణాలతో అందుబాటులో ఉండటం లేదని ఇటీవలే పీటర్ సిడిల్ తెలిపాడు. అసలు విషయం మాత్రం అతడిపై వేటు పడటం వల్లేనని క్రికెట్ వర్గాలు తెలిపాయి. ఇటీవల గోవా వేదికగా ది వరల్డ్ లెజెండ్స్ ప్రో లీగ్ జరిగింది. ఇందులో పీటర్ సిడిల్ ఆడాడు. అయితే, అతడికి ఆ లీగ్‌కు బీసీసీఐ అనుమతి ఇవ్వలేదు. ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు నిబంధనల ప్రకారం.. అనుమతి లేని టోర్నీల్లో పాల్గొనే ప్లేయర్లకు తమ దేశంలోని లీగుల్లో ఆరు నెలలు ఆడే అవకాశం ఉండదు. ఇప్పుడు ఆసీస్ వెటరన్ కూడా ఇంగ్లాండ్‌కు చెందిన దీంతో ఇంగ్లాండ్‌లో జరిగే టీ20 బ్లాస్ట్‌లో ఆడేందుకు వీలులేకుండా పోయింది. ఆసీస్ తరఫున 67 టెస్టులు ఆడిన పీటర్ సిడిల్ జాతీయ జట్టుకు దూరమై చాన్నాళ్లైంది. ఇప్పుడు కేవలం పొట్టి లీగుల్లోనే ఆడుతున్నాడు. టీ20బ్లాస్ట్‌లో ఆడకుండా నిషేధం ఎదుర్కొన్నాడు. ఈమేరకు నాటిగ్‌హామ్‌షైర్ కూడా ఓ ప్రకటనను విడుదల చేసింది. ఈ సీజన్‌లో పీటర్ సిడిల్ సేవలను కోల్పోతున్నట్లు అందులో పేర్కొంది. ప్రస్తుతం సిడిల్ పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ఆడుతున్నాడు. ఆసీస్ తరఫున 67 టెస్టులు, 20 వన్డేలు, 2 టీ20లను ఆడాడు. చివరిసారిగా 2019లో ఆస్ట్రేలియాకు ఆడాడు. ఆ ఏడాదే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు.

# అలా చేయడం వల్లే సెంచరీ కొట్టా



పరిస్థితులకు తగినట్లు ఆడడం వల్లే తాను గుజరాత్‌పై సెంచరీ చేయగలిగానని ముంబయి ఇండియన్స్ బ్యాటర్ తిలక్ వర్మ అన్నాడు. అతడు అజేయ శతకం (101 నాటౌట్)తో ముంబయి విజయంలో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. నాలుగు వరుస ఓటముల తర్వాత ముంబయికి దక్కిన విజయమది. తన ఇన్నింగ్స్ తనకు, జట్టుకు చాలా ముఖ్యమైందని తిలక్ చెప్పాడు. "నేను ఎక్కువ సమయం క్రీజులో గడపలేదన్న విషయం గత నాలుగైదు మ్యాచ్‌లుగా నా బుర్రలో మెదులుతూనే ఉంది. దాంతో క్రీజులో కాస్త సమయం గడిపి, జట్టు అవసరాలకు తగినట్లు ఆడాలనే లక్ష్యంతో బరిలోకి దిగా. ఎప్పుడు మేం అహ్మదాబాద్‌కు వచ్చినా మాకు నల్లమట్టి పిచ్ ఎదురవుతుంది. అది కాస్త మందకొడిగా ఉంటుంది. బంతి తక్కువ ఎత్తులో వస్తుండడంతో సర్దుబాటు చేసుకొని, నేరుగా ఆడాల్సివచ్చింది. బౌన్స్ ఎక్కువగా లేదు కాబట్టి స్టంప్స్ లైన్లో పడ్డ బంతులను అడ్డంగా ఆడడం రిస్క్‌తో కూడుకున్నది. అందుకే నేరుగా ఆడాలని నిర్ణయించుకున్నా. పిచ్‌ను బాగా అర్థం చేసుకున్నా. పరుగులు చేయగలిగినందుకు సంతోషంగా ఉంది" అని తిలక్ అన్నాడు. మూడో స్థానంలో బ్యాటింగ్ చేయడాన్ని ఆస్వాదిస్తానని, కానీ ఏ స్థానంలో ఆడేందుకైనా సిద్ధమని అతడు చెప్పాడు.

# ఐసీసీ కీలక పదవి నుంచి వైదొలిగిన పీసీబీ మాజీ సీఈవో

పాకిస్థాన్ మాజీ సీఈవో వాసిమ్ ఖాన్ అంతర్జాతీయ క్రికెట్ కమిటీ నుంచి వైదొలిగారు. ఐసీసీ జనరల్ మేనేజర్ పదవికి గుడ్‌బై చెప్పేశారు. నాలుగేళ్లపాటు ఆ బాధ్యతలు నిర్వర్తించిన ఆయన పదవిని వీడారు. జెఫ్ అల్లార్డెస్ నుంచి 2022లో వాసిమ్ ఖాన్ బాధ్యతలను స్వీకరించారు. అంతకుముందు ఆయన పీసీబీ సీఈవోగా మూడేళ్లు పనిచేశారు. ఇప్పుడు వైదొలిగినా.. మరో పదవీ బాధ్యతలను తీసుకొనే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు తెలిపాయి. గత రెండేళ్లుగా ఐసీసీలో భారీ మార్పులే చోటుచేసుకున్నాయి. అత్యున్నత స్థాయిలో ఉండే వ్యక్తులు తమ పదవులను వదిలేశారు. అల్లార్డెస్‌తోపాటు యాంటీ కరప్షన్ యూనిట్‌కు చెందిన క్రిస్ టెట్లీ, అలెక్స్ మార్షల్ వైదొలిగారు. వారి స్థానంలో గౌరవ్ సక్సేనా, ఆండ్రూ వచ్చి చేరారు. ఇప్పుడు వాసిమ్ ఖాన్ తన పదవికి రాజీనామా చేశాడు. పాక్ క్రికెట్ బోర్డులో కీలక బాధ్యతలు చేపట్టిన వాసిమ్ ఇంగ్లాండ్‌లో జన్మించడం గమనార్హం. అక్కడే తన క్రికెట్ కెరీర్‌ను మొదలుపెట్టాడు. పాక్ మూలాలు ఉన్నప్పటికీ.. ఈ జట్టు తరఫున ఒక్క మ్యాచూ ఆడలేదు. కానీ, పీసీబీకి సీఈవోగా పనిచేశారు.



# వుదయం సినిమా

MOVIE TIME!

## MRP టీజర్ విడుదల



**వుదయం సినిమా:** ఎంఆర్పీ సినిమా టీజర్ విడుదలై ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రముఖ నిర్మాత సాహు గారపాటి చేతుల మీదుగా ఈ టీజర్ విడుదల కావడం చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా మారింది. టీజర్ విడుదల చేసిన అనంతరం టీం అందరికి విషెస్ చెప్తూ మూవీ సక్సెస్ కావాలన్నారు. పాంచజన్య ఫీచర్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం టీజర్ చూస్తే వినోదంతో నిండిన వినూత్న కథను చూపించబోతుందనే భావన కలుగుతోంది. ముగ్గురు యువకుల చుట్టూ తిరిగే కథ, వారి మధ్య ఉండే సరదా సంఘటనలు, స్టైలిష్ మేకింగ్ టీజర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి.

## చిరంజీవికి ఆహ్వానం

### వివాహానికి ఆహ్వానించిన హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్



**వుదయం సినిమా :** హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మెగాస్టార్ చిరంజీవి గారిని కలసి తన వివాహానికి ఆహ్వానించారు. తన కుటుంబ సభ్యులతో కలిసి వివాహ పత్రికను అందించారు. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి, బెల్లంకొండ సాయి శ్రీనివాస్, కావ్య రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవలే బెల్లంకొండ సాయి శ్రీనివాస్, కావ్య రెడ్డి నిశ్చితార్థం ఘనంగా జరిగింది. వీరి వివాహ వేడుక ఏప్రిల్ 29న దివ్యమైన తిరుమలలో జరగనుంది. అత్యంత పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన ఈ ప్రదేశం, వారి జీవితంలోని ఈ ప్రత్యేకమైన కలయికకు అపూర్వ వేదికగా నిలుస్తుంది.

## గోదారి గట్టుపైన

### పాటలకు వస్తున్న రెస్పాన్స్ ఆనందాన్ని ఇచ్చింది : నాగ వంశీ



**వుదయం సినిమా:** యంగ్ హీరో సుమంత్ ప్రభాస్ రూరల్ లవ్, ఫ్యామిలీ డ్రామా 'గోదారి గట్టుపైన'తో అలరించబోతున్నారు. సుభాష్ చంద్ర దర్శకత్వంలో రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ నిర్మించింది. నిధి ప్రదీప్ ఈ చిత్రంలో కథానాయికగా నటించగా, జగపతి బాబు కీలక పాత్రలో కనిపించనున్నారు. టీజర్, పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ చిత్రం మే 8న వరల్డ్‌వైడ్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ నాగ వంశీ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**మీ మ్యూజిక్ జర్నీ గురించి?**

మాది హనుమకొండ, వరంగల్. మా నాన్నగారు సంగీతకారుడు. ఆయన ఫ్లూట్, కీబోర్డ్ ప్లే చేస్తారు. అక్కడ మాకు స్టూడియో ఉంది. మా నాన్నగారి దగ్గర నేను కీబోర్డ్ నేర్చుకున్నాను. షార్ట్ ఫిలిమ్స్‌కు పనిచేస్తున్నప్పుడు సుభాష్ గారితో పరిచయం అయ్యింది. ఆయన మొదటిగా 'క్లౌడ్ నైన్' అనే షార్ట్ ఫిలిమ్‌కు అవకాశం ఇచ్చారు. తర్వాత 'పెళ్లి పుస్తకం', 'ప్రయాణం' లాంటి షార్ట్ ఫిలిమ్స్‌కు పని చేశాను. భవిష్యత్తులో సినిమా చేస్తే తప్పకుండా కలిసి పనిచేద్దామని సుభాష్ గారు అప్పుడే చెప్పారు. ఆ మాట నిలబెట్టుకున్నారు. అలా నాకు "గోదారి గట్టుపైన' సినిమా వచ్చింది. నేను సాయి కార్తీక్, అనుప్ రూబెన్స్, జి.వి. ప్రకాష్, జస్టిన్ ప్రభాకర్ దగ్గర కీబోర్డ్ ప్లేయర్‌గా, అలాగే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌లో పని చేశాను. వారందరి దగ్గర పని చేయడం వల్ల మంచి అనుభవం వచ్చింది.

**'గోదారి గట్టుపైన' మ్యూజిక్ ఎలా ఉండబోతుంది?**

సుభాష్ గారి సినిమాలన్నీ చాలా క్లీన్‌గా ఉంటాయి. ఫ్యామిలీ అందరూ కలిసి చూసేలా ఉంటాయి. ఈ సినిమా కూడా అలాగే వుంటనే మంచి కమర్షియల్ టచ్ కూడా ఉంది. ఆయన కథ చెప్పినప్పుడు నేను చాలా ఎక్సైట్ అయ్యాను. ఆయన అద్భుతమైన సిచువేషన్స్ చెప్పారు. పాటలకు మంచి రెస్పాన్స్ రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

## గేదెల రాజు ప్రీ రిలీజ్ ఈవెంట్

**వుదయం సినిమా:** రఘుకుంచే టైటిల్ పాత్ర పోషిస్తున్న చిత్రం 'గేదెలరాజు'. కాకినాడ తాలుకా సినిమా ట్యాగ్‌లైన్. రఘుకుంచే తో పాటు రామచంద్రం పుణ్యమూర్తుల, వికాస్, టీనా శ్రావ్య, మౌనిక, రవి చిన్నిబిల్లి తదితరులు నటించిన ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలు విడుదలై మంచి విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని మోటూరి టాకీస్ పతాకంపై రఘు కుంచె సమర్పిస్తున్న ఈ చిత్రానికి చైతన్య మోటూరి దర్శకత్వం వహించారు. వాణి రవి కుమార్ మోటూరి నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 24న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు హైదరాబాద్ లో ఈ సినిమా ప్రీ రిలీజ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ దర్శకులు వీ వీ వినాయక్, వీఎన్ ఆదిత్య, నిర్మాత, రైటర్ కోన వెంకట్ పాల్గొన్నారు.



## గోదారి గట్టుపైన

### నేను నా పల్లెటూరు సాంగ్



**వుదయం సినిమా:** యంగ్ హీరో సుమంత్ ప్రభాస్ రూరల్ లవ్, ఫ్యామిలీ డ్రామా 'గోదారి గట్టుపైన' తో అలరించబోతున్నారు. సుభాష్ చంద్ర దర్శకత్వంలో రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ నిర్మించింది. నిధి ప్రదీప్ ఈ చిత్రంలో కథానాయికగా నటించగా, జగపతి బాబు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే టీజర్, సాంగ్స్ అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ రోజు మేకర్స్ 'గోదారి గట్టుపైన' నుంచి 'నేను నా పల్లెటూరు' పాటను విడుదల చేశారు. పాట వినగానే అందమైన పల్లె జ్ఞాపకాల్లోకి తీసుకెళ్తుంది. నాగ వంశీ కృష్ణ స్వరపరిచిన ఈ మెలోడీ పల్లెటూరి మట్టి వాసన, గోదావరి తీరాల అందంని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. రామ జోగయ్య శాస్త్రి రాసిన పదాలు పల్లెటూరి ఆత్మని హత్తుకునేలా చూపిస్తున్నాయి. ఎంఎల్ఆర్ కార్తికేయ వోకల్స్ ఈ పాటకు మరింత ప్రాణం పోసింది. ఈ సాంగ్‌లో సుమంత్ ప్రభాస్ తన ఫ్రెండ్స్‌తో గడిపే సరదా క్షణాలని, పల్లెటూరి సింపుల్ లైఫ్‌ను ఎంతో సహజంగా చూపించారు. ఆ సన్నివేశాలు అందరికీ కనెక్ట్ అవుతున్నాయి. ఈ పాట విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో ఇన్‌స్టంట్ హిట్ అవుతూ అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ చిత్రాని సినిమాటోగ్రఫీని సాయి సంతోష్, ప్రొడక్షన్ డిజైన్‌ను ప్రవాల్య, ఎడిటింగ్‌ను అనిల్ కుమార్ పి, సౌండ్ డిజైన్‌ను నాగార్జున తల్లపల్లి నిర్వహిస్తున్నారు.


## అదిరిపోయే రోల్!



**వుదయం సినిమా:** టాలీవుడ్ వెండితెరపై తనకంటూ ఒక ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న నటి శివాత్మిక రాజశేఖర్. 'దొరసాని' సినిమాతో పద్ధతైన తెలుగు అమ్మాయిగా పరిచయమై, తన సహజసిద్ధమైన నటనతో అనతి కాలంలోనే విమర్శకుల ప్రశంసలు అందుకుంది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, నటనకు ఆస్కారం ఉన్న వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ తండ్రికి తగ్గ తనయగా పేరు తెచ్చుకుంటోంది. ప్రస్తుతం యంగ్ హీరో అశోక్ గల్లా సరసన 'వింటారా సరదాగా' చిత్రంలో ఆమె ఒక కీలక పాత్ర పోషిస్తోంది. గత కొద్ది రోజులుగా ఆమె ఈ సినిమాలో నటిస్తుందన్న వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నా, మేకర్స్ మాత్రం చాలా సస్పెన్స్ మెయింటైన్ చేస్తూ వచ్చారు. తాజాగా శివాత్మిక పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం ఆమెకు వెల్కమ్ చెబుతూ అధికారికంగా కన్ఫర్మ్ చేయడంతో అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఇక హీరో అశోక్ గల్లా కూడా ఆమెకు విషెస్ చెప్పడం విశేషం.

## గాయపడ్డ సింహం

### ఫన్, కామెడీ చాలా ఫ్రెష్ గా ఉంటాయి



**వుదయం సినిమా:** డిఫరెంట్ ఎంటర్టైనర్స్ చేస్తున్న తరుణ్ భాస్కర్, రైటర్ డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్‌తో కలిసి 'గాయపడ్డ సింహం' తో అలరించబోతున్నారు. ఈ చిత్రాన్ని పవన్ సాదినేని సమర్పణలో, కళ్యాణ చక్రవర్తి మంథిన, భాను కిరణ్ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేష్ బన్సల్ సప్తస్వ మీడియా వర్క్స్, పిఓవి స్టోరీస్, జీ స్టూడియోస్ బ్యానర్ల పై నిర్మించారు. ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి కథానాయికలుగా నటించారు. జేడి చక్రవర్తి కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ క్రియేట్ చేసింది. గాయపడ్డ సింహం మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**మీ జర్నీ గురించి?**

2010లో కాలేజీలో ఉన్నప్పుడు షార్ట్ ఫిలిమ్స్ ట్రెండ్ మొదలైయింది. నాకు మొదట్లో యాక్టర్ అవ్వాలని ఉండేది. ఆడిషన్స్‌కు వెళ్లేవాడిని. కానీ రిజెక్ట్ అవ్వడం కామన్. (నవ్వుతూ) నన్ను డైరెక్షన్ డిపార్ట్‌మెంట్ కోసమా అని అడిగేవారు. తర్వాత షార్ట్ ఫిలిమ్స్ చేసి మనల్ని మనం ప్రూవ్ చేసుకోవాలని అనుకున్నాను.

షార్ట్ ఫిలిమ్స్ చేసే ప్రాసెస్‌లో రైటింగ్, డైరెక్షన్, ఎడిటింగ్ అన్నిటిపై ఆసక్తి ఏర్పడింది. షార్ట్ ఫిలిమ్స్, వెబ్ సిరీస్ చేశాను. ఆ తర్వాత కొన్ని సినిమాలకు పని చేసే అవకాశం వచ్చింది. దర్శకుడిగా 'గాయపడ్డ సింహం'తో వస్తున్నాను.

**తరుణ్ భాస్కర్ గారిని తీసుకోవడానికి కారణం?**

ఈ కథకి టిపికల్ హీరో అవసరం లేదు. ఇందులో హీరో క్యారెక్టర్.. హీరోగా ఫీల్ అయితే ఆడియన్స్‌కు నవ్వు రావాలి. అలాంటి కథ, క్యారెక్టర్ ఇది. ఈ క్యారెక్టర్‌కు తరుణ్ భాస్కర్ గారు యాప్ట్.

ఇందులో క్యారెక్టర్లు అన్నీ కూడా వాళ్ల లైఫ్‌లో చాలా సీరియస్‌గా ఉంటాయి. వారిని చూస్తున్నపుడు ఆడియన్స్ పాయింట్ ఆఫ్ వ్యూలో నవ్వొస్తుంది.

**బాలయ్య గారి రిఫరెన్స్ వాడటానికి కారణం?**

బాలయ్య గారు వాడిన 'నవ్వకు... ఇది సీరియస్ మ్యాటర్' అనే మాటను వాడడం జరిగింది. అలాగే ఈ సినిమా టైటిల్‌లో కూడా 'సింహం' ఉంది. 'సింహం' అంటే ముందుగా గుర్తొచ్చేది బాలయ్య గారు. ఈ సినిమాలో హీరో క్యారెక్టర్‌కు ఇది యాప్ట్‌గా ఉంటుంది. బాలయ్య బాబు లాంటి పవర్‌ఫుల్ వ్యక్తులకు ఉండే టైటిల్‌ను తరుణ్ భాస్కర్ లాంటి క్యారెక్టర్‌కు పెడితే ఖచ్చితంగా కాంట్రాస్ట్‌గా ఉంటుంది. బాలయ్య బాబు గారు అంటే మనందరి జీవితంలో ఒక భాగం. వాళ్లు వాడే మాటలు వాడితే ఒక రిలేటబిలిటీ వస్తుంది. ఆ ఆలోచనతో ఈ టైటిల్ పెట్టాం.

**కథ ఎలా ఉండబోతుంది?**

ఇందులో తరుణ్ భాస్కర్ తన ప్రేమ కోసం అమెరికా వెళ్లి, అక్కడ డిపోర్టేషన్‌కు గురై మళ్లీ ఇండియాకు వస్తాడు. ఏ కారణం చేత తిరిగి వచ్చాడో, ఆ ఫ్రస్ట్రేషన్‌తో తీసుకునే నిర్ణయాలు ఎంత ఫన్ క్రియేట్ చేశాయో అనేది చాలా ఆసక్తికరంగా ఉంటుంది.

## అన్ని ఓ గురుతులు

### చిత్రానికి మంచి గుర్తింపు !



**వుదయం సినిమా:** టిఎఎఫ్ టవర్ వన్ ఫిలిమ్స్ బ్యానర్ పై సంతోష్ రావ్ ప్రెజెంట్స్ లో వంకాయల దివాకర్, కసం తేజ, మాస్టర్ శ్రీ నిక్షిత్, బేబీ మిక్కీ, నాగరాణి రెడ్డి ప్రధాన పాత్రలుగా వెంకట్ చల్లగుండ్ల దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'అన్ని ఓ గురుతులు' పుట్టుకతోనే మన జీవితంతో ఎన్నో బంధాలు పెనవేసుకుపోతాయి. ప్రతి బంధం ఒక గొప్ప అనుభూతిని ఇస్తుంది. నేనున్నాను అనే ధైర్యాన్ని ఇస్తుంది. ఒక నిజమైన తోడుగా ఉంటానని నమ్మకాన్ని కలిగిస్తుంది కానీ నీ అసలైన తోడు ఎవరు అనేది తెలిసే సరికి జీవితం మొత్తం ఖర్చు అయ్యుంటుంది. ప్రతి మనిషికి కడదాకా ఉండే అసలైన తోడు ఎవరో చెప్పే ప్రయత్నమే ఈ 'అన్నీ ఓ గురుతులు' సినిమా. ఈ సినిమా పలు ఫిలిం ఫెస్టివల్స్ లో పది అవార్డ్స్ ను సొంతం చేసుకుంది, మంచి కథ బలం ఉన్న ఈ సినిమా ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షస్తుంది, చిత్ర యూనిట్ కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. పారాడైస్ ఫిలిం ఫెస్టివల్, అమెరికా జనవరి 2026కు అధికారికంగా ఎంపిక అయ్యింది, వరల్డ్ ఇండై ఫిలిం అవార్డ్స్, యుకె జనవరి బెస్ట్ ఫిలిం విన్నర్, వరల్డ్ ఫిలిం ఫెస్టివల్, కెన్స్ విన్నర్ బెస్ట్ ఇండియన్ ఫిలిం, పూంబుకర్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ లో బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ మ్యూజిక్, బెస్ట్ ఫిలిం గా అవార్డ్స్ గెలుచుకుంది, జైపూర్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ లో బెస్ట్ డెబ్యూ డైరెక్టర్ గా అవార్డు లభించింది, స్వీడెన్ ఫిలిం అవార్డ్స్ లో ఫైనలిస్ట్ గా చేరుకుంది, టి. హెచ్. ఈ ఫిలిం ఫెస్టివల్, అమెరికా లో అధికారికంగా సెలెక్ట్ అయ్యింది, ఫ్లైట్ డెస్క్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ లో అధికారకంగా సెలెక్ట్ అయ్యింది... అన్ని ప్రతిష్టాత్మక ఐఎండిబీ సర్టిఫైడ్ అర్హత పొందినవి.

## వాలా II బ్లాక్ బస్టర్ కావాలి

### ప్రీరిలీజ్ ఈవెంట్ లో సూపర్ హీరో తేజ సజ్జా

**వుదయం సినిమా:** కేరళ బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని నమోదు చేసిన మలయాళ సంచలనం 'వాలా II' ఇప్పుడు తెలుగు ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. సావిన్ ఎఎస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో హషీర్ హెచ్, అలన్ బిన్ సిరాజ్, అజిన్ జాయ్, వినాయక్ వి వంటి యువ నటీనటులు ఆకట్టుకున్నారు. సాహు గారపాటి తన 'షైన్ స్క్రీన్స్' బ్యానర్‌పై, విపిన్ దాస్, హారిస్ దేశం, పి.బి అనిష్, ఆదర్శ్ నారాయణ్, ఐకాన్ స్టూడియోస్‌తో కలిసి నిర్మించిన ఈ చిత్రం మలయాళంలో ఇప్పటికే 200 కోట్ల గ్రాస్ వసూళ్లతో భారీ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. తెలుగు వెర్షన్ ట్రైలర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. 'వాలా 2' తెలుగులో నెల 24న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. సూపర్ హీరో తేజసజ్జా, డైరెక్టర్ గోపీచంద్ మలినేని ముఖ్య అతిధులుగా హాజరైన ఈ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్ లో సూపర్ హీరో తేజసజ్జా మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా ట్రైలర్, టీజర్‌లో ఎంత జోష్ ఉందో, ఇక్కడున్న ఈ బాయ్స్ అందరిలో కూడా అంతే జోష్ కనిపిస్తోంది. మలయాళ నటీనటులకు మనం ఇస్తున్న వెల్కమ్ ఇదే. కొన్ని మలయాళ సినిమాలు చూసినప్పుడు చాలా క్రేజీగా తీశారని అనిపిస్తుంది.



## చూపులతో మత్తెక్కిస్తుంది



**వుదయం సినిమా:** అందాల ముద్దుగుమ్మ రజిషా విజయన్ 2016లో అనురాగ కరిక్కిన్ వెల్లం అనే మలయాళ చిత్రంతో వెండితెరకు పరిచయం అయింది. ఈమె మాస్ మహారాజా రవితేజ హీరోగా రూపొందిన రామారావు ఆన్ డ్యూటీ చిత్రంతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా ఫ్లాప్ కావడంతో ఈమెకు తెలుగులో పెద్దగా గుర్తింపు రాలేదు. కొంతకాలం క్రితం ఈ బ్యూటీ కార్తీ హీరోగా రూపొందిన సర్దార్ చిత్రంలో హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమా మంచి విజయం సాధించడంతో తమిళ సినీ పరిశ్రమలో ఈ నటికి మంచి గుర్తింపు వచ్చింది. సినిమాల్లో అప్పుడప్పుడు తన అందాలతో ఆకట్టుకుంటున్న ఈ బ్యూటీ సోషల్ మీడియాలో మాత్రం కాస్త ఎక్కువగానే తన అందాలను ప్రదర్శిస్తోంది. తాజాగా ఈ బ్యూటీకి సంబంధించిన కొన్ని ఫోటోలు వైరల్‌గా మారాయి. అందులో ఈమె సూపర్ సాలిడ్ హాట్ లుక్‌లో స్లీవ్‌లెస్ డ్రెస్ ధరించి, తన ఎద మరియు బ్యాక్ అందాలు ప్రదర్శితమయ్యేలా స్టైలిష్ మరియు కిల్లింగ్ లుక్‌లో ఫోటోలకు ఫోజులు ఇచ్చింది.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda,RTC X Roads, Hyderabad - 500020, Telangana.
Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.